# అయ్యో, ఇదేనా అంతమునకు సూచన?

నెవిల్ సోదరుడా, నీకు చాలా వందనములు.

నా ప్రశస్త స్నేహితులారా, శుభ సాయంకాలము. ప్రభువు యొక్క సేవలో, మన దేవుని సేవలో, తిరిగి ఈ రాత్రికి వచ్చుట ఎంతో సంతోషముగా యున్నది.

2 ["ఇక్కడ, ఇది లైవ్," అని బ్రెన్‌హాం సోదరునికి నెవిల్ సోదరుడు చెప్పుచున్నాడు.—సంపా.] ఇదా...ఇది అంతే. ఓ, అవును. అది చక్కగా యున్నది.

3 ఈ ఉదయమున నేను మిమ్మును చాలాసేపు నిలిపియుంచాను, చివరకు నేను భావించేది ఏమనగా, తప్పక ఈ రాత్రి చాలా త్వరపడతాను. అయ్యో, అది ఎంత భయంకరముగా యున్నదో, ఆలాగున నిలబడియుండుట, ఈ రాత్రికి కూడా అది అంతే చెడ్డగా యున్నది. కాబట్టి, మేము మీకు కొంచెము స్థలమును కలిగియుండు వరకు మేము ఎక్కువ సమయాన్ని తీసుకోము, చూడండి, సంఘ నిర్మాణము పూర్తియైన వెంటనే. లేదు, అయితే ఈ రాత్రి ఎక్కువసేపు యుండుటకు మేము ఇష్టపడుటలేదు.

4 కానీ, రేపు రాత్రి, మేము కొంచెము ఎక్కువసేపు యుండాలని తలంచుచున్నాము. రేపు రాత్రికి, మీలో కొందరు రావచ్చు. రేపు రాత్రికి, ఎందుకంటే, ప్రభువులో గొప్ప సమయము కలిగియుండుట కొరకు మేము ఎదురుచూస్తాము. రేపురాత్రికి ఇక్కడ కొందరు చక్కని మనుషులు ఉంటారు. మనమంతా, ఒక సమయమును కలిగియుంటాము...

5 [సోదరుడు బ్రెన్‌హాం యొక్క సోదరుడు, ఎడ్గర్ బ్రెన్‌హాం, చెప్పుచున్నాడు, "ఓ, హనీ, ఆగుము! నిన్ను అడుగుటకు నేను ఒక మనవిని కలిగియున్నాను. నేను దానిని నీకు చెప్పుట మర్చిపోయాను. నీవు కూడిక నుండి బయటకు వెళ్ళేటప్పుడు, నీవు రద్దీగా యుంటావని ప్రజలు నాతో చెప్పారు. కానీ రేపు రాత్రి మీరు కోరియున్నట్లైతే, ఏడు గంటల నుండి పన్నెండు గంటల వరకు మీరు సమయమునంతా తీసుకొనవచ్చును. అదే ఇక్కడ శ్రోతలు మిమ్మును అడగమని నన్ను అడిగారు. కాబట్టి, మీరు ఆ విధముగా తలంచని యెడల, మీరు దానిని వారికి వివరించవచ్చును."—సంపా.]

6 రేపు అర్ధరాత్రికి మనము ప్రభురాత్రి భోజనమును ఇవ్వబోవుచున్నాము, రేపు అర్ధరాత్రి. దానితో యుండాలని...మీరందరూ దానిని కలిగియుండుటకు ఇష్టపడతారని, నా నిశ్చయత. మిగిలిన వారందరూ రెచ్చగొట్టుకొంటూ, గట్టిగా అరుస్తూ, త్రాగుచూ మరియు తుపాకీలు పేల్చుచుండగా, మనము దేవుని ముందు గౌరవముగా నమస్కరించి, [టేపు మీద ఖాళీ యున్నది—సంపా.] ప్రభురాత్రి భోజనమును తీసుకొని, మన హృదయములను దేవునికి ప్రతిష్ఠించుచూ, మరియు ఆయనకు ప్రతిజ్ఞ చేయుచూ నూతన సంవత్సరమును ప్రారంభిద్దాము.

7 రేపు రాత్రికి కొంతమంది చక్కని బోధకులు నిశ్చయముగా ఇక్కడ యుంటారు. అక్కడ జార్జియా నుండి వచ్చిన ఒక చక్కని ప్రసంగీకుడు, సోదరుడు

పామర్ యున్నాడు, ఒక అద్భుతమైన ప్రసంగీకుడు. సోదరుడు జూనియర్ జాక్సన్ రేపు రాత్రికి ఇక్కడ యుంటాడు; సోదరుడు బీలర్, సోదరుడు నెవిల్. ఓ, అయ్యో, అయ్యో! సరిగ్గా ఇంకా ముందుకు, ముందుకు వెళదాము. చక్కని దేవుని మనుషులు ఇక్కడ యుంటారు, సోదరుడు విల్లార్డ్ కాలిన్స్ మరియు ఆ సోదరులందరూ మనకు గొప్ప వర్తమానములను ఇస్తున్నారు. ఇంకా ఇతరులు కూడా వస్తున్నారు, కాబట్టి రేపు రాత్రికి గొప్ప సమయము కొరకు మనము ఎదురు చూస్తాము.

8 ఇప్పుడు, నా భార్య అన్నది, "నీవు దీనిని చెప్పవా," కాని ఎలాగైనా నేను దానిని తప్పక చెప్పాలి. ఈ ఉదయమున *అంపైర్*కు బదులుగా నేను *ఎంపైర్* అన్నాను. [సహోదరుడు బ్రెన్‌హాం మరియు సంఘము నవ్వారు——సంపా.]

బిల్లీ వెనుక కూర్చొనియున్నాడు, అతడన్నాడు, "అతడు అటు వెళ్ళుచున్నాడు."

9 నేనన్నాను, "ఎంపైర్; ఒక ఎంపైర్ కలిగియుండాలని అతడు కోరాడు." నా భావము, అంపైర్.

10 మీకు, తెలుసా, ఆ డచ్ మనిషిని గూర్చి వాళ్ళు చెప్పినట్లు నేనున్నాను. "నేను చెప్పేదానిని తీసుకోవద్దు, కాని నా భావమును తీసుకోండి."

11 నేనన్నాను, "ఈ సంవత్సరములన్నిటి తరువాత, వాళ్ళు నన్ను అర్థం చేసుకొంటారు." మీకు తెలుసా, ఇది దానిని గూర్చే- - -

12 నేను వేదిక వెనుకయుండి, ఇది ముప్పయి సంవత్సరములైనది. ముప్పయి సంవత్సరములు ఈ ఆలయములో యున్నాను! ఈ సమయమునకు మీరు తప్పక ఎరిగియుండవలసి యున్నది, తప్పక మీరు ఎరిగియుండవద్దా? ఓ, అయ్యో! నిశ్చయముగా నా విద్య పరిమితితో కూడియున్నది. నేను మాట్లాడలేనని నాకు తెలుసు, కాని నేను ప్రభువుకు సత్యమైన శబ్దమును చేస్తాను.

13 సోదరుడా, అది డాక్టర్. లంసాయై యున్నాడు, లంసా బైబిలు, అది అనువాదములో వున్నది.

14 ఒకసారి నేను మాట్లాడుచుంటిని, మరియు అతడు అక్కడ యున్నాడని నాకు తెలియదు. అతడు తిరిగి వచ్చినపుడు, అతడు ఊరీము-తుమ్మీమమును గూర్చి మాట్లాడాడు, తరువాత అతడు ఆ వెలుగును గూర్చి మాట్లాడాడు. అతడన్నాడు, "ఈ రోజున ఈ ప్రజలతోయున్న ఇబ్బంది ఏమిటి?" అతడన్నాడు, "ఆ అనువాదకులు, బైబిలును సరిగ్గా అనువాదము చేసియుండలేదు, ఆ తర్జుమాదారులు ఉన్నతమైన పదజాలముతో అనువాదము చేయుటకు ప్రయత్నించారు. కాని యేసు సామాన్య తరగతికి చెందిన ప్రజల భాషను మాట్లాడాడు, సరిగ్గా వీధులలో మాట్లాడే ప్రజలు మాట్లాడునట్లుగా మాట్లాడాడు."

15 మీకు తెలుసా, అక్కడ ఒక లేఖనము లూకాలో యున్నది, అది, "సామాన్య జనులు ఆయన మాటలు సంతోషముగా వినుచుండిరి." వారి భాషలో ఆయన మాట్లాడాడు. మరలా అది ఆలాగునే యుంటుందని నా ఆశ.

16 ప్రభువును బట్టి మనము సంతోషిస్తాము. ఇప్పుడు, నాకు తెలుసు, స్త్రీలు చుట్టూర నిలబడియున్నారు. బాలలు, బాలికలు, స్త్రీలు, చిన్న పిల్లలు కూడా గోడలు

చుట్టూ నిలబడ్డారు, పురుషులు నిలబడి యుండుట చూడటం నాకు ఎంతో బాధగాయున్నది. మనకు సరిపోయినంత కూర్చొనే స్థలము లేదు. కాబట్టి మనము దాని కొరకు ప్రార్థిద్దాము, తరువాత మనము కూటములు కలిగియుండేటప్పుడు, ఈ వారము తరువాత, ఈ సమయము తరువాత...

17 మీకు తెలుసా, రాబోయే విషయము, మనము ఎరిగియున్నంత వరకు, ఆ ఏడు ముద్రలు. మరియు, ప్రభువు చిత్తమైన యెడల, సంఘ నిర్మాణము ముగించబడిన వెంటనే, మనము దానిలోనికి వెళ్ళి ప్రారంభిద్దాము. మరలా మనము పునఃప్రతిష్ఠకు వస్తాము. బహుశా, ఏడు ముద్రల కొరకు తిన్నగా పైకి, ఒకటి, రెండు, మూడు వారములు తీసుకొందాము. కాబట్టి, ఆ సమయములో, ప్రభువులో ఒక గొప్ప సమయము కొరకు మనము ఎదురుచూస్తున్నాము. ఈ పట్టణము వెలుపల యున్న ప్రజలందరికి ఒక వారము రోజులకు ముందే లేక రెండు వారములకు ముందే, ముందుగానే, కచ్చితముగా ఆ సమయమును గూర్చి మీకు తెలియజేస్తాము.

18 కాంట్రాక్టర్, ఏమన్నాడో బిల్లీ ఈ రాత్రికి చెపుతాడు, ఫిబ్రవరి 10వ తారీఖు వరకు జరుగుతుంది. బాగుంది, అలాగైతే, మనము పదిహేను ఆ ప్రాంతములో ప్రారంభిద్దాము. వారు పనిని ముగించగానే, మనము తిన్నగా దానిమీద ప్రారంభిద్దాము.

19 వృద్ధ సహోదరి కిడ్ కొద్ది సేపటి క్రితము పిలిచింది, ఆమె దరిదాపుగా కన్నీటితో యున్నది. ఆమె అన్నది, "బ్రెన్హాం సోదరుడా, ఆ పాత కారును స్టార్ట్ చేయటానికి మేము ఎంతో కఠినముగా ప్రయత్నించాము, కాని అది స్టార్ట్ అవలేదు. కాబట్టి," ఆమె అన్నది, "నీవు ప్రార్థన చెయ్యి, అది స్టార్ట్ అవుతుంది, మరియు రేపు నేను వస్తాను." ఆమె అన్నది, "నేను వేచియుండుటకు, ఒక స్థలము కనుగొనగలనా అని ఆశ్చర్యపోతాను?"

20 నేనన్నాను, "భయపడవద్దు, సహోదరి కిడ్, నీవు ఇక్కడకు రాగానే, నీకు ఒక గదిని మేము కలిగియున్నాము..."

21 నీవన్నావు, "నీ హృదయము ధన్యమగునుగాక." అన్నది, "నీవు పన్నెండు గంటల వరకు కూడికను కలిగియున్నట్లయితే," అన్నది, "నేను పన్నెండు గంటల ఆరాధన నుండి బయటకు వెళ్ళను."

22 మీకు తెలుసా, ఆమె మరియు సోదరుడు కిడ్కు ఒక్కొక్కరికి దరిదాపుగా ఎనభై అయిదు సంవత్సరములు, మరియు వారు ఇంకనూ సేవలోయున్నారు. వారు ఏమి చేస్తారో నీకు తెలుసా? వాళ్ళు ఒక టేప్ రికార్డరు మరియు నా వర్తమానములు తీసుకొని హాస్పిటల్ నుండి హాస్పిటల్ కు, ఇంటి నుండి ఇంటికి తిరుగుతూ టేపులను వినిపిస్తారు. ఇప్పుడు అది వదిలివేయటం కాదు! అది పదవీ విరమణ కాదు. అది అంతము వరకు విశ్వాసమును పట్టుకొని, చేతిలో ఖడ్గమును పట్టుకొని చనిపోవుటయై యున్నది. వెళ్ళవలసిన విధానము అదే. ఆ మార్గములోనే నేను చేయగోరుదును. హ-హ.

23 అప్పుడు, ఆమె అన్నది, "మీకు తెలుసా, ఆ పెద్ద రహదారుల గుండా పన్నెండు గంటలకు ప్రయాణిస్తున్నప్పుడు," ఆమె అన్నది, "రాత్రి పన్నెండు గంటల వరకు ఇంటికి వస్తున్నపుడు, దారిలో అన్నీ త్రాగుబోతు దయ్యములే," ఆమె అన్నది,

“కారు నడుపుచున్నవి,” “ప్రతి మార్గము గుండా త్రాగుబోతు దయ్యములే,” ఆమె అన్నది, “ఆ దయ్యములు చుట్టూ తిరుగుతున్నాయి,” “నాకు చనిపోవునంతగా భయమేస్తుందని,” అన్నది.

24 పాట్ సోదరుడా, నిశ్చయముగా ఆమె ఒక చక్కని వృద్ధురాలు. మీలో ఎంతమందికి సహోదరి కిడ్ తెలుసు? [సంఘము “ఆమేన్” చెప్పుచున్నది.—సంపా.] ఆమె ఇక్కడ కూర్చొంటుంది, ఒక చిన్నగా కనబడుచున్న పరిశుద్ధురాలు.

25 కొంచెము ఆలోచించినపుడు, నేను జన్మించుటకు ఎన్నో సంవత్సరముల ముందు నుండి, (ఇప్పుడు నేను ఒక వృద్ధుడను), ఆమె మరియు సోదరుడు కిడ్ కొండలో ఆ పైన యున్నారు. ఆమె దినమంతా పదిహేను లేక ఇరవై సెంట్లు కొరకు, బండ మీద బట్టలు ఉతికి, ఆ రాత్రి, సువార్తను బోధించుటకు, ఎక్కడకో తన భర్తను పంపేది. అక్కడయున్న కెంటక్కీ కొండలపైన, నిన్ను కాయుటకు ఒక తుపాకీతో ఒక గార్డును తీసుకొని, ఆయన బోధించుటకు అక్కడకు వెళ్ళేవాడు! అప్పుడు నేననుకొంటాను:

సుఖమైన పూల పాన్పు మీద నేను పరలోకపు గృహమునకు
  మోయబడాలా,
ఇతరులు బహుమానము గెలుచుట కొరకు రక్తపు
  సముద్రముల గుండా పోరాడియుండగా?
నేను తప్పక ఏలవలెనంటే, నేను తప్పక పోరాడాలి; ప్రభువా,
  నా ధైర్యమును పెంచుము!

26 అదే, ఆయన వాక్యము ద్వారా, నాకు ఆయన సహాయము కావాలి. ఈ రాత్రి అదే నాకు కావాలి. రికార్డర్లు తిరుగుచున్నవని నేను అనుకొంటాను.

27 [ఒక సోదరుడు చెప్పుచున్నాడు, “శిశువును ప్రతిష్ఠ చేయుటను గూర్చి మరచిపోవద్దు” అని.—సంపా.] ఓ, అవును. నాకున్నది- - -నన్ను మన్నించండి.

28 ఒక సహోదరి ఈ ఉదయమున, తన చిన్న బిడ్డను ప్రతిష్ఠించుటకు ఇక్కడయున్నది. తప్పక ఈ రాత్రి మేము దానిని చేస్తామని ఆమెకు చెప్పాను, ఇప్పుడు. మరియు రేపు రాత్రికి, చిన్న బిడ్డల ప్రతిష్ఠను, స్వస్థతా కూటములను, సాధ్యమైన వాటి గుండా మనము వెళదాము. మనకు ఎంతో సమయమున్నది. కాబట్టి ఆ చిన్న సహోదరి ఇక్కడ ఉండి, ఆమె చిన్న బిడ్డను కలిగియున్నట్లైతే.

29 ఈ ఉదయమున వ్యక్తిగత దర్శనము కొరకు, తప్పక ఈ ఉదయమున ఎంతో దూరము నుండి నేను కొందరిని కలిగియుండబోవుచున్నాను. మరియు వారు ఈ ఉదయమున నన్ను తప్పక కలుసుకోవాలి, మరియు బిల్లీ వారి కొరకు, రాత్రి వరకు కనిపెడతాడు. అతడు ఎక్కడనూ వారిని కనుగొనలేదు, రాత్రికి చూద్దాము. సహోదరీ, నీవు ఇక్కడ యున్నట్లైతే, ఆ స్త్రీని కూడా అతడు కనుగొంటాడేమోనని, నేను చాలా సేపు వెనుక కనిపేడుతున్నాను. అది వారిలో ఇద్దరై యున్నారని, నేననుకొంటాను, ఇక్కడ నుండి ఎంతో దూరము నుండి వారు వ్యక్తిగత దర్శనము కొరకు యున్నారు. కాబట్టి, నేను మిమ్మును తప్పిపోయినట్లైతే, బహుశా రేపు రాత్రికి, నేను లోనికి వచ్చుచుండగా, నేను మిమ్మును తీసుకొంటాను.

30 ఆ చిన్న అల్లిక దుస్తులతో, ఆ చిన్న బిడ్డను తీసుకొస్తున్నది, ఈమేనని, నేను నమ్ముతాను?

31 "అల్లిక దుస్తులు?" మెడా, అది ఏమిటో, మెడా, నా భావము అది కాదు. అది ఒక చిన్న డ్రస్ వలె కనబడుతుంది...మీలో ఎంతమందికి ఆ అల్లిక బట్ట అనగా తెలుసు? ఎందుచేత, నిశ్చయముగా. అది నాకు పైన వేసుకొనే పాత జాకెట్ వంటిది...

32 ఎందుచేత, అది డల్లాస్' చిన్న బిడ్డ. అయ్యో, అది చక్కగా యుంది. సోదరుడా, నీవు ఇక్కడకు నడిచి రాగలవా, నన్ను మన్నించండి. [సహోదరుడు బ్రెన్‌హాం మైక్రోఫోన్‌ను విడిచి, ప్రసంగ వేదికకు ఒక ప్రక్కగా వెళ్ళియున్నారు.—సంపా.]

33 బాగుంది, బాగుంది, అది నీవు ఉంచిన ఒక రిబ్బన్ వలె కనబడుతుంది. దాని పేరు ఏమిటి? [తండ్రి చెప్పుచున్నాడు, "రిబ్కా లిన్" అని.—సంపా.] రిబ్కా లిన్. L-y-n-n. ఇప్పుడు నీ చివరి పేరు ఏమిటి? స్టేటన్. రిబ్కా లిన్ స్టేటన్. అది సరియేనా? నేను ఆమెను తీసుకొనవచ్చునా? ["నిశ్చయముగా."] అలాటి ఒక బిడ్డను ఇచ్చివేయుట, చాలా కష్టముగా యుంటుందని నాకు తెలుసు. ఆ తియ్యని? రిబ్కా లిన్ స్టేటన్.

34 ఈ కుటుంబము చాలా వాటి గుండా వచ్చింది. ఈ చిన్న, యౌవ్వన స్త్రీ, ఆమె భర్త, ఈ మధ్యనే రక్షించబడి, ప్రభువు యొక్క జ్ఞానములోనికి వచ్చియున్నారు. ఇప్పుడు, వారి ఐక్యతలో, దేవుడు ఈ చక్కని, చిన్న రిబ్కాను ఇచ్చాడు, మరియు వారు దానిని ప్రభువు నొద్దకు తెస్తున్నారు.

35 ఇప్పుడు, అనేకమంది ప్రజలు, చిన్న బిడ్డల బాప్తిస్మము అని పిలుస్తారు. మెథడిస్టు సంఘములో, ఇంకా ఇతర సంఘములలో, వారు చిన్న బిడ్డలుగా యుండగానే వారిని చిలకరిస్తారు. ఇప్పుడు అది బాగానేయుంది, నాకు తెలిసినంత వరకు, మనము ఎల్లప్పుడు బైబిలు ఏమి చెపుతుందో దానితోనే నిలబడాలి. బైబిలులో చిన్న పిల్లలకు బాప్తిస్మము ఇచ్చుట అనునది ఎన్నడూ లేదు; చరిత్రలో ఎక్కడా లేదు, ప్రారంభ కాథలిక్ సంఘము వచ్చు వరకు, మనకు తెలిసినంత వరకు, నైసీన్ కౌన్సిల్ ఎంత దూరముగా యున్నదో, అదియు అంత దూరముగా యున్నది.

36 [శిశువు "బా!" అని ఏడుస్తున్నది.—సంపా.] కాబట్టి, అది "ఆమేన్," చెప్పు దారిలో యున్నది, అదే మీరు చూడండి, మీరు తప్పక దానికి అనువాదమును కలిగియుండవలెను.

37 కాని, బైబిలులో, ఆయన వారిని ఆశీర్వదించవలెనని, చిన్న పిల్లలను ఆయన యొద్దకు తెచ్చిరి, ఆయన తన చేతులను వారిపై యుంచి ఆశీర్వదించెను, మరియు, మనము ఇంకనూ దానిని చేస్తాము.

ఇప్పుడు మన తలలను వంచుదాము.

38 మా పరలోకపు తండ్రీ, దేవుని యొక్క ఉపదేశములో పెంచుటకు, మరియు వారి యొక్క ఆధీనములోనికి ఇవ్వబడిన, ఈ ప్రియమైన చిన్న రిబ్కాను, ఈ యౌవ్వన స్త్రీ మరియు ఈ యౌవ్వన పురుషుడు ఇక్కడకు తెచ్చియున్నారు. ఈ రాత్రి ప్రభువునకు బహుమానముగా వారు దానిని తెచ్చారు. ఈ చిన్న రిబ్కాను, తల్లి తన చేతుల నండి నాకు ఇచ్చింది, తరువాత నా చేతుల నుండి ఆమెను నీకిస్తాను. దేవా, ఆమెతో యుండండి, మరియు ఆమెను దీవించండి. ఆమె తల్లిని మరియు తండ్రిని దీవించుము. వారందరూ, నమ్మకమైన వారుగా దీర్ఘకాలము

జీవించుదురు గాక. మరియు అది సాధ్యమైతే, ప్రభువైన యేసు రాకడను చూచుదురుగాక. ఈ బిడ్డ ప్రభువు యొక్క జ్ఞానములో పెరుగునుగాక. మరియు అక్కడ రేపు అనునది యున్నట్లైతే, ఆమె నీకు ఒక గొప్ప సాక్షిగా యుండునుగాక. ప్రభువా, దానిని దయచేయుము. నీవు భూమి మీద యున్నప్పుడు, ఈ స్త్రీ పురుషులు వారి బిడ్డలను నీ యొద్దకు తెచ్చారు. కాని మేము, సువార్త సేవకులుగా, నీ ప్రతినిధులమైయున్నాము. కాబట్టి, ఈ బిడ్డను నీ రాజ్యములో, ఒక సేవా జీవితము కొరకు, నీ కుమారుడైన ప్రభువైన యేసు నామములో, మేము నీకు ఇస్తున్నాము. ఆమేన్.

39 చిన్న రిబ్కా, దీవించబడునుగాక! ఎలాటి చిన్నది, మీ ఇద్దరిని, బిడ్డను, దేవుడు దీవించునుగాక. మరియు ప్రభువు యొక్క సేవలో మీకు, దీర్ఘాయువును, సంతోషమైన జీవితములను ఇచ్చునుగాక.

40 నేను తగినంత బలముగా యున్నానో లేదో నాకు తెలియదు. ఈ కుర్రవాడేనా. అతని పేరు ఏమిటి? [తల్లి చెప్పుచున్నది, "స్టాన్‌లీ విక్టర్ క్లీవ్‌లాండ్" అని.—సంపా.] స్టాన్‌లీ...["స్టాన్‌లీ."] స్టాన్‌లీ విక్టర్...["క్లీవ్‌లాండ్."] క్లెలాండ్? క్లే... ["క్లీవ్‌లాండ్."] క్లీవ్‌లాండ్. చిన్న స్టాన్‌లీ, ఎలా చిన్న చక్కని పేరు, ఎలాటి చక్కని చిన్న బాలుడు! బాగుంది, నేననుకొంటాను, ఈ పైకి చూద్దాము, స్టాన్. ఒక చక్కని కుర్రవాడు? ఓ, నీకు తెలుసా. దీనిని మనము ఆచరణములో పెట్టము. మీకు తెలుసా, మనము కేవలము దీనిని చేస్తాము, అక్కడ పద్ధతి ప్రకారమైనది ఏదియు లేదు. అది నిజము. నిశ్చయముగా అతడు ఒక తియ్యని బిడ్డ. చివరి పేరును నేను మర్చిపోయాను. నేను దానిని సరిగ్గా ఉచ్చరణ చేయుచున్నానని నేను అనుకొనను. ["క్లీవ్‌లాండ్."] క్లీవ్‌లాండ్. మంచిది.

ఇప్పుడు మన తలలను వంచుదాము.

41 పరలోకపు తండ్రీ, ప్రభువైన యేసునకు ప్రతిష్ఠించుటకు, ఈ చిన్న బిడ్డను, ఈ చిన్న స్టాన్‌లీ క్లీవ్‌లాండ్‌ను, ఈ జంట తెస్తున్నారు. ఇక్కడయున్న, సంఘ కాపరిగా, సంఘము మరియు నేను, ఈ బిడ్డను ఒక సేవా జీవితము కొరకు నీకు ఇచ్చుటకు, ప్రభువు యొక్క కార్యములలో ఏకముగా ఐక్యతతో నిలబడ్డాము. నీవు అతనికి తల్లిని తండ్రిని ఇచ్చావు; మరియు ఇప్పుడు వారు, అతనిని నా చేతులలోనికి ఇస్తున్నారు; ఇప్పుడు అతనిని నా చేతులలో నుండి నీ చేతులలో యుంచుతున్నాను. దేవా, అతని తల్లిని మరియు తండ్రిని దీవించుము. చిన్న బిడ్డను దీవించుము, వారు దీర్ఘకాలము నీ సేవకొరకు సంతోషకరమైన జీవితములను జీవించుదురు గాక. ఆ బిడ్డ తన జీవిత దినములన్నియు, ఆయనను సేవించుటకు, ఆయనకు భయపడుటకు, ఆయనను ప్రేమించుటకు ఆ బిడ్డ ప్రభువు యొక్క హితబోధలో పెంచబడునుగాక. నీవు వారిని దీవించాలని, పిల్లలను వారు నీ యొద్దకు తెచ్చారు; మరియు మేము ఆ బిడ్డపై చేతులను ఉంచి; ప్రభువు నామములో దీవించుచున్నాము. మరియు నీ సేవ కొరకు, ఆ బిడ్డ దీర్ఘకాలము, సంతోషకరమైన, ఆరోగ్యము, బలముతో, యేసు' నామములో జీవించును గాక. ఆమేన్.

చిన్న స్టాన్‌లీ, ప్రభువు నిన్ను దీవించును గాక. అక్కడ ఒక చక్కని బాలుడు నీకున్నాడు.

42 యువకులను, చిన్నవారిని, నేను ఒక చిన్న ఉపకారము కొరకు అడుగుచున్నాను. అది కఠినముగా యుంటుందని నాకు తెలుసు. మీరు ఎక్కువసేపు ఊరకనే నిలబడలేరు, కారణమేమనగా, నీ కాళ్ళు తిమ్మిరి ఎక్కుతాయి. అయితే ఇదివరకు ఎన్నడూ నేను సమీపించని ఒక అంశమును, నేను ఈ రాత్రి సమీపించబోవుచున్నాను. నేను ఒక విషయము మీద మాట్లాడబోవుచున్నాను, అదేమనగా అలాటి విషయమును గూర్చి నేను మాట్లాడతానని, నేను ఎన్నడూ తలంచి యుండలేదు.

43 ఆ కారణమును బట్టియే ఈ ఉదయమున, ఆ వర్తమానమునకు ముందు ఆ సమయమును ఉంచుట నాకు ఇష్టము లేదు, మరియు నా పరిపూర్ణతను గూర్చి నేను ఎన్నడూ మాట్లాడుట ముగించలేదు, మరియు నేను ఎన్నడైనా దానిని ముగిస్తానని అనుకోను. నేను దానిని ఎన్నడూ చేయనని నా ఆశ. ఆయన ఎంతో అద్భుతమైనవాడు!

44 కాని, ఈ రాత్రి, నేను ఎరుగని ఒకదానిపై నేను మాట్లాడబోవుచున్నాను. ఇప్పుడు, తాను ఎరుగని ఒక దానిని గూర్చి, ఒక సేవకుడుగా నేను మాట్లాడబోవుచున్నానని చెప్పుట, అది ఒక పెద్ద విషయమైయున్నది. అయితే నా శ్రేష్ఠమైన జ్ఞానముతో నేను ఎరిగినంతవరకు, నేను సాహసము చేయుచున్నాను కూడా, దానినే ఈ సంఘము గ్రహించాలి. మరియు లాభకరమైనదేదియూ, మీ నుండి ఏ విధముగాను నేను దాయను.

45 తరువాత, ఈ టేపు, బాలురు ఈ టేపును తయారు చేస్తున్నారని నాకు తెలుసు. మరియు ఈ టేపును పొందుట సంభవించినట్లైతే, ఈ టేపును ఎవరు వినుచున్నప్పటికి, గుర్తుంచుకోండి, దానిలో ఏదైనా మీకు అయోమయముగా యున్నట్లైతే, అది టేపు మీద యుంటే 'తప్ప దానిని చెప్పవద్దు. టేపు మీద యున్నదానికి విరుద్ధముగా ఏదియు చెప్పవద్దు.

46 సర్ప సంతానము మీద అనేకమంది నాకు వ్రాసి, నేను పలానా——పలానా దానిని చెప్పానంటారు. అప్పుడు నేను టేపును తీసుకొని, తిరిగి ఆడించి వింటాను. నేను దానిని ఆ విధముగా చెప్పలేదు. చూడండి, ప్రజలు ఆ విషయములను తప్పుగా తీర్పు తీర్చుతారు.

47 మీకు తెలుసా, యేసు, ఒకసారి ఆయన పునరుత్థానము తరువాత, అపొస్తలులతో సముద్ర తీరమున నడుస్తున్నాడు, మరియు యోహాను ఆయన రొమ్ముపై ఆనుకొనియుండెను. వారన్నారు, "ఈ మనిషికి ఏమి సంభవిస్తుంది?"

యేసు అన్నాడు, "నేను వచ్చువరకు అతడు యున్నట్లైతే మీకు ఏమిటి?"

48 "అప్పుడు ఒక సామెత బయలువెళ్ళింది, అదేమనగా, 'యేసు వచ్చు వరకు యోహాను మరణము చూడడు.'"

49 లేఖనము చెపుతుంది, "అయినప్పటికి, ఆయన ఎన్నడూ ఆ విధముగా చెప్పలేదు." నీవు చూడు, ఆయన ఎన్నడూ దానిని చెప్పలేదు. ఆయన అన్నది, "నేను వచ్చువరకు అతడు నిలిచియుంటే నీకు ఏమిటి?" అతడు నిలిచియుంటాడని ఆయన ఎన్నడూ చెప్పలేదు. కాని, చూడండి, తప్పుగా అర్థము చేసుకోవటం. అది ఎంతో సులువుగా.

50 ఇప్పుడు, దానిని చేస్తున్నందుకు నేను ఎవరినో దోషిగా తీర్పు తీర్చుచున్నానని కాదు. కారణము, నాకై నేనుగా, దానిని చేస్తాను. అందరూ దానిని చేస్తారు; ఆయనతో నడిచిన అపొస్తలులు, ఆయనను తప్పుగా అర్థం చేసుకున్నారు. మరియు వారు ఎన్నడూ ఆయనను తేటగా గ్రహించలేదు.

51 చివరగా, వారన్నారు, "ఇది, ఇప్పుడు మేము గ్రహిస్తాము. ఇప్పుడు మేము నమ్ముతాము. ఏ మనిషి నీకు ఏమియు చెప్పవలసిన పనిలేదని మాకు నిశ్చయత యున్నది, ఏలయనగా నీకు అన్నియూ తెలుసు."

52 యేసు అన్నాడు, "ఇప్పుడు నీవు నమ్ముచున్నావా?" చూడండి? "అన్నివేళలా-‍--అది చివరగా, నీవు నమ్మావని నీ యొద్దకు వచ్చిందా?"

53 అది సరిగ్గా మానవపరమైనది. మరియు మనమంతా మానవమాత్రులమైయున్నాము, కాబట్టి మనము తప్పుగా అర్థం చేసుకొంటాము.

54 అది నీకు కొంచెము అయోమయముగా యున్నట్లైతే, తిరిగి టేపును వినండి. అప్పుడు జాగ్రత్తగా వినండి. అప్పుడు పరిశుద్ధాత్ముడు నీకు బయలుపర్చుతాడని నాకు నిశ్చయత యున్నది.

55 తరువాత, చిన్న పిల్లలు, మీరు మీ "ఆమేన్" లను కొంచెము నిలిపినట్లైతే, చిన్న పిల్లలు. కొంచెము సమయము, కారణము నిశ్చయముగా మీరు దీనిని పొందాలని నేను కోరుచున్నాను. 'ఏలయనగా చాలామంది టేపును కలిగియుండలేరు. కాబట్టి మీరు నిశ్చయముగా టేపును పొందాలని నా ఆశ. ముప్పయి అయిదు లేక నలభై నిముషములు దానిని ఎలా చేయాలో, మనము ఎరిగినంత గౌరవముగా చేద్దాము.

56 కారణమేమనగా, అది నాకు ఒక అమోఘమైన సమయము. అక్కడే ఏదో సంభవించియున్నది, ఏమి చేయాలో నాకు తెలియదు. చూడండి? నా పరిచర్య దినములలో, నేను ఎరిగియున్నంతవరకు, నేను ఎన్నడూ నిలబడిన, ఒక అత్యంత భీతిగొలుపు ఇరుకు మార్గములో నేను నిలబడియున్నాను.

కాబట్టి, మనము వాక్యమును సమీపించకముందు, మన తలలను వంచుదాము.

57 పరలోకపు తండ్రీ, కొద్దికాలము క్రితము *ఊహించుట*, అనే అంశమును గూర్చి నేను మాట్లాడియున్నాను. మరియు *ఊహించుట* అనగా, "అధికారము లేకుండా సాహసము చేయుట." బహుశా, ఈ రాత్రి ప్రభువా, ఈ రాత్రి దానిని గూర్చి దర్శనము లేకుండా, ప్రజలకు ఒకదానిని అనువాదము చేయుటకు, దానిని నాపై వేసుకొన్నాను. అందుచేత, ప్రభువా, ఎక్కడ ఆ విషయములు పరీక్షించబడాలో, అక్కడ నన్ను పరీక్షించండి; ప్రభువా, నా నోటిని ముయ్యండి. నీవు గుహలో దానియేలుతో యున్న సింహముల నోళ్ళను, అతనికి హాని చేయకుండా మూశావు. ప్రభువా నా ప్రార్థన యేమనగా, నేను ఏదైనా తప్పుగా అనువాదము చేయుటకు ప్రయత్నించినట్లైతే, నీవు ఇంకనూ తప్పక నా నోటిని మూయు శక్తిని కలిగియున్నావు. కాని అది సత్యమైయున్నట్లైతే, అప్పుడు, దానిని దీవించుము, ప్రభువా, దానిని ముందుకు పంపుము. ఏది సరిగ్గా సమీపమైయున్నదో, ఆ పరిస్థితులు నీకు తెలుసు. ఆ కారణమును బట్టియే, ఈ చివరి క్షణములో సహితము, ప్రసంగ వేదిక నొద్దకు, ఈ విషయములను అనువాదము చేయుటకు

ప్రయత్నము చేయుచు నేను వచ్చాను. మరియు మాకు సహాయము చేయుమని ప్రార్థిస్తాను.

58 ఈ చిన్న సంఘమును దీవించుము. ఎన్నో రాష్ట్రముల నుండి, ఈ పట్టణములో మాతో తాత్కాలికముగా నివాసము చేయుటకు ఈ చిన్న గుంపు, ఈ కప్పు క్రిందకు వచ్చియున్నది. ఓ, సాయంకాలపు నీడలు పడుచుండగా, వచ్చుటకు మేము ఒక స్థలమును కలిగియున్నందుకు, మేము ఎంతో సంతోషిస్తాము. ప్రపంచము ఎంతో గందరగోళములో యుండి, మరియు వారు ఎక్కడ నిలబడియున్నారో తెలియని స్థితిలోయుండగా, మేము సంతోషముగా యున్నాము, ఎందుకంటే, "యెహోవా నామము బలమైన దుర్గము, నీతిమంతుడు అందులోనికి పరుగెత్తి క్షేమముగా ఉంటాడు." ఎక్కువ మాటలు కాదు, కాని ఒక ప్రత్యక్షత!

59 కాబట్టి, తండ్రీ, మా ప్రార్థన యేమనగా, సూర్యుడు అస్తమించుచున్న సమయములో సాయంకాలపు వెలుగులు వస్తాయి. మరియు మేము నమ్ముచున్నదేమనగా, సూర్యుడు అస్తమించుచున్న సమయములో మేము జీవించుచున్నాము. మీరు మా పట్ల చేసిన కార్యములను బట్టి, మా హృదయములన్నిటి నుండి, ఎంతో భయభక్తులతో నీకు కృతజ్ఞతలు చెప్పుచున్నాము. ప్రభువా, ఈ యుగము క్రిందివరకు, నీవు ఇచ్చిన దర్శనములో, ప్రతి ఒక్కటి, మరియు ఆ కలల యొక్క అనువాదములు, పరిపూర్ణముగా నీవు చెప్పినట్లేయున్నవి. కాబట్టి, ప్రభువా, అది నీవు మాత్రమే యైయుండగలవని మాకు తెలుసు; ఏలయనగా మేము మర్త్యులము, అందరమూ పాపములో పుట్టినవారము, మరియు మాలో ఏ మంచియు లేదు. నీవు ఒక మనిషిని, అలాటి దానిని తీసుకొని, నీ వాక్య జలములతో మరియు నీ రక్తములో కడుగుట అనుదానిని ఆలోచించుట; మరియు అలాటి చేతిని చాపుట, చివరకు ఆ వ్యక్తి తన సొంత ఆలోచనను చేయక, అన్నియూ ఎరిగియున్న, క్రీస్తు యొక్క మనస్సులోనికి రానిచ్చుట ద్వారా అది వచ్చి ఒక గుడారమును వాడుకొని మాట్లాడునుగాక. తండ్రీ, నీకు కృతజ్ఞతలు.

60 ఇప్పుడు మేము నీ యొక్క పరిశుద్ధ నామాన్ని దీవిస్తున్నాము. మరియు ఈ యొక్క చిన్న గుంపును, ఈ రాత్రి, మీ యొక్క నామములో దీవిస్తున్నాము. దేవుని యొక్క బలమైన సేవకుడైన, సహోదరుడు నెవిల్ పాస్టర్‌ని దీవిస్తున్నాము. డీకన్లను మరియు ధర్మకర్తలను మరియు క్రీస్తు యొక్క శరీరములోనున్న ప్రతీ ఒక్కరినీ, ఇచ్చట మరియు సర్వ ప్రపంచ వ్యాప్తముగా ఉన్న వారందరినీ, ప్రభువైన యేసు నామములో దీవిస్తున్నాము.

61 ఓ, క్రైస్తవ్యము మీదుగా, చీకటి, మాసిపోయిన, నాశనకరమైన నీడను మేము చూస్తూయుండగా, కాలము సమీపించుచున్నదని మాకు తెలుసు. అక్కడ ఒక ఎత్తబడుట యుంటుంది, మరియు సంఘము పైకి కొనిపోబడుతుంది. విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసు వైపు చూచుచు, మనము ముందుకు అడుగులు వేయుదుముగాక. ప్రభువా, దానిని దయచేయుము. మా హృదయములపై యుంచబడిన ఈ కార్యములను మేము చేపట్టుటకు, ప్రభువైన యేసు నామములో మేము ముందుకు అడుగులు వేయుచుండగా, మీరు మాతో యుండుమని, మాకు సహాయము

చేయమని ప్రార్థిస్తున్నాము. ప్రభువా దాని నుండి మహిమను పొందండి, ఏలయనగా యేసుక్రీస్తు నామములో, నీ వాక్యముతో, మమ్ములను మేము నీకు అప్పగించుకొనుచున్నాము. ఆమేన్.

62 ఇప్పుడు, మీ యొద్ద పెన్సిల్, పేపరు యున్నట్లైతే, మీరు కోరినది ఏదైనను, కొన్ని విషయములను మీరు క్రింద వ్రాసుకోండి. మీరు వాటితో సిద్ధముగా యుండండి. అప్పుడు, టేపు మీద కూడా, మీరు లేఖనములను వ్రాసుకొనగోరినట్లైతే, ఏ సమయములోనైనా, కారణము లెక్కించబడేది లేఖనమేనని నేను నమ్ముతాను.

63 ఇప్పుడు, ఈ రాత్రి ఒక అంశము కొరకు, లేక లేఖనము చదువుట కొరకు, యేసుక్రీస్తు యొక్క ప్రకటన గ్రంథములో నుండి చదువుదాము. మరియు గ్రంథములో వ్రాయబడియున్నట్లుగా, ఇది యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షతయై యున్నదని నేను నమ్ముచున్నాను. ఈ ప్రత్యక్షతకు వ్యతిరేకముగాయున్న ఏ ప్రత్యక్షతయైనను, అది తప్పుయైయున్నది. మరలా నేను దానిని సూచించుటను, మీరు భరించాలని నేను నమ్ముతాను. ఏ ప్రత్యక్షతయైనను, ఈ ప్రత్యక్షతతో సరిపడని యెడల, మరియు ఈ ప్రత్యక్షతను వెలుగులోనికి తేనియెడల, అది తప్పు ప్రత్యక్షతయైయున్నది. అది తప్పక లేఖనానుసారముగా యుండాలి.

64 ఇప్పుడు, ప్రకటన గ్రంథములోని యేసుక్రీస్తు ప్రత్యక్షత, 10వ అధ్యాయము, మొదటి ఏడు వచనములను నేను చదువగోరుచున్నాను, 1 నుండి 7 వచనములు. ఇప్పుడు జాగ్రత్తగా వినండి, మరియు నా కొరకు ప్రార్థించండి.

> *బలిష్ఠుడైన వేరొక దూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సు మీద ఇంద్రధనస్సుండెను; ఆయన ముఖము సూర్యబింబము వలెను ఆయన పాదములు అగ్ని స్తంభములవలెను ఉండెను.*
>
> *ఆయన చేతిలో విప్పబడియున్న యొక చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడి పాదము సముద్రము మీదను ఎడమ పాదము భూమి మీదను మోపి,*
>
> *సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో ఆర్భటించెను. ఆయన ఆర్భటించినప్పుడు ఏడు ఉరుములు వాటివాటి శబ్దములు పలికెను.*
>
> *ఆ యేడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగా——ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్రవేయుము, వాటిని వ్రాయవద్దని పరలోకమునుండి యొక స్వరము పలుకుట వింటిని.*
>
> *మరియు సముద్రము మీదను భూమి మీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడి చెయ్యి ఆకాశము తట్టు ఎత్తి*
>
> *——పరలోకమును అందులో ఉన్న వాటిని, భూమిని అందులో ఉన్నవాటిని, సముద్రమును అందులో ఉన్న వాటిని సృష్టించి, యుగయుగములు జీవించుచున్న వానితోడు ఒట్టు పెట్టుకొని——ఇక ఆలస్యముండదు గాని*

*యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.*

65 ఈ రాత్రి నా అంశము, నేను తప్పక దానిని పిలిచినట్లైతే, అది, ఇదే: అయ్యా, *ఇదేనా అంతమునకు సూచన?*

66 మనందరికి తెలుసు, మనము సంఘము కొరకు ఒక మహిమకరమైన సమయములో జీవించుచున్నాము, కాని అవిశ్వాసికి ఇది ఒక భయంకరమైన సమయము. ప్రపంచము ప్రారంభమైనప్పటి నుండి, ఎన్నడైనాయున్న కాలములన్నిటిలో, మనము ఒక అత్యంత ప్రమాదకరమైన కాలములో జీవించుచున్నాము. ఇప్పుడు మనము జీవించుచున్న కాలము వంటి కాలములో, ఏ ప్రవక్త, ఏ అపొస్తలుడు, ఎన్నడూ, ఈలాటి కాలములో జీవించియుండలేదు. ఇది అంతమైయున్నది.

67 అది ఆకాశములలో వ్రాయబడియున్నది. అది భూమి యొక్క ముఖముపై వ్రాయబడియున్నది. అధి ప్రతి వార్తా పత్రికలో వ్రాయబడియున్నది. నీవు చేవ్రాతను చదివినట్లైతే, ఇది అంతమైయున్నది. ఒక దేశము యొక్క గోడ మీద చేవ్రాత వ్రాయబడిన్ కాలములో ప్రవక్తలు జీవించియున్నారు, కాని మనము జీవించుచున్న కాలములో, కాలమనే గోడపై చేవ్రాత యున్నది. అన్ని దేశములకు, భూమికి, సమస్తమునకు కాలము సమీపమైయున్నది. కాబట్టి మనము ఏ ఘడియలో జీవించుచున్నామో దానిని తెలుసుకొనుటకు మనము తప్పక లేఖనములను పరిశోధించాలి.

68 ఎల్లప్పుడు, ఒక నిజమైన ప్రవక్త లేఖనములలోనికి వెళతాడు. కాబట్టి అతని పరిపూర్ణత, ఆ మార్గములో ఉండబోవుచున్నది. పాత నిబంధనలో, ప్రవక్తలు ఏదైనా చెప్పినప్పుడు, అక్కడ ఎల్లప్పుడు, ఎక్కడో, ఒక ప్రవక్త వాక్యముతో ఉంటాడు, అతడు వాక్యముతో నిలబడి యుంటాడు. అతడు దర్శనముల కొరకు దేవుని కొరకు కనిపెడతాడు. అతని దర్శనము, వాక్యమునకు వ్యతిరేకముగా యున్నట్లైతే, అప్పుడు అతని దర్శనము తప్పు. అది ఆయన ప్రజలకు ఆయన వాక్యము ఇచ్చు విధానమై యున్నది.

69 ఆ వెనుక, నా మాటను వినగలుగుచున్నారా, మంచిది? [సహోదరుడు బ్రెన్‌హాం ఆగియున్నారు.—సంపా.] కనీసము ఎక్కడ ప్రారంభించాలో నాకు తెలియదు.

70 ఇప్పుడు, ఈ ఆలయము, నా మొదటి సంఘమైయున్నదని ఎరుగుట, నాకు ఒక గొప్ప భాగ్యమైయున్నది. ఇది ఒక మహిమకరమైన విషయము. నేను ఎన్నడూ మర్చిపోను, యేసు ఆలస్యము చేసినట్లైతే, మరియు నేను వందల సంవత్సరముల వయస్సుతో జీవించవలసి వస్తే. ఆ మూలలో, పునాది రాయిని వేసినప్పుడు, ఆ ఉదయమున, ఈ ఆలయమును గూర్చి ఆయన నాకు ఇచ్చిన దర్శనము గుర్తున్నది. మీ అందరికీ గుర్తున్నది. అది పుస్తకములపై వ్రాయబడియున్నది. అదంతయూ ఒక్క రవ్వ తప్పిపోకుండా, అది అక్షరాలా నెరవేరియున్నది.

71 ఇప్పుడు, నా జీవితములోని ఈ సంవత్సరములన్నిటిలో, ఆయన మాట్లాడినది ఏదైనా, నేను ప్రజలతో మాట్లాడిన సంగతులు, అన్నియూ నెరవేరియున్నవి.

అనేకమంది వారి కలలతో నా దగ్గరకు వచ్చినపుడు, ఆయన కృపను బట్టి, వారి కొరకు వాటిని నా ద్వారా అనువదించనిచ్చాడు. మరియు అనేకమంది వారి కలలతో, వారి సమస్యలతో నా యొద్దకు వచ్చినపుడు, నేను వాటిని అనువదించలేకపోయాను.

72 నేను అన్నిటికి జవాబులు కలిగియున్నానని, ప్రజలలో ప్రచారము చేయటానికి, నేను ఏ ఎత్తుగడను వారికి పరిచయము చేయలేదు. మరియు నేను యథార్థముగా యుండుటకు ప్రయత్నము చేశాను మరియు ఆయన నాకు చెప్పినట్లుగా, ఆయన మీకు చెప్పమన్నదానిని మాత్రమే, ఏది సత్యమైయున్నదో దానినే మీకు చెప్పాను. మరియు అప్పుడు అది ఏలాగు నా యొద్దకు వస్తుందో, దానినే మీకు చెప్తాను.

73 నేను మిమ్మును హెచ్చరించగోరుచున్నాను. మనము జీవించుచున్న ఈ సమయములో ఎందరో...ప్రజలకు వ్యతిరేకముగా నేను ఏమియు చెప్పుటలేదు. కాని సమస్తమునకు నేను జవాబు కలిగియున్నానన్న, ఒక వ్యక్తిని మీరు చూచినపుడు, అది వాక్యమునకు భిన్నమైనది.

74 యేసు అన్నాడు, "ఏలీయా కాలములో అనేకమంది కుష్ఠ రోగులున్నారు, కాని ఒక్కడే స్వస్థపడ్డాడు." ఏలీయా జీవించిన ఎనభై సంవత్సరములలో, ఒకే కుష్ఠ రోగి స్వస్థపడ్డాడు. ఎలీషా కాలములో అనేకమంది విధవరాళ్ళు ఉన్నారు, కాని అతడు ఒకరి యొద్దకే పంపబడ్డాడు. మరియు దేవుడు చేయు అనేక కార్యములను మనము కనుగొంటాము, అదేమనగా ఆయన అన్నియూ ఆయన సేవకులకు బయలుపరచడు. కాబట్టి ఏ సేవకుడు, అతని యజమాని కంటే గొప్పవాడు కాదు.

75 మరియు, దేవుడు, తన మహిమను ఎవరితోను పంచుకొనడు. ఆయన దేవుడైయున్నాడు. ఒక సేవకుడు ఒక స్థానముగా మారి, దేవుని యొక్క స్థానమును తీసుకొనుటకు ప్రయత్నించినపుడు, అప్పుడు దేవుడు అతని ప్రాణమును తీసుకొని, ఎక్కడికో త్రోసివేసి, ఏదో చేస్తాడు. మనము తప్పక దానిని గుర్తుంచుకోవాలి.

76 ఇప్పుడు, ఆ దర్శనములు వాటి అనువాదములు, ఆ కల ఏమైయున్నదో, ఆ కల యొక్క అనువాదమును, నేను కచ్చితముగా దర్శనము ద్వారా చూచువరకు నేను దానిని చెప్పలేను. మీలో అనేకమందికి తెలుసు, మీ కలను మీరు నాకు చెప్పియుండగా, నేను కనీసము దానిని మొత్తము చెప్పలేకపోయాను. మరియు ఆ కల నా యొద్దకు తిరిగి వచ్చినపుడు, నేను మీ వైపు తిరిగి, ఆ కలలో ఎక్కువ భాగము మీరు మర్చిపోయారని, మరియు దానిలో మీరు ఏమి మర్చిపోయారో చెప్పాను. అది సత్యమని మీకు తెలుసు. అది సత్యమైయున్నట్లైతే, "ఆమేన్," చెప్పండి. ఆమేన్. [సమాజము "ఆమేన్" అని చెప్పుచున్నది.—సంపా.] అవి మీరు నాకు చెప్పని సంగతులు. అందుచేత, మీరు చూడండి, నెబుకద్నెజరు చెప్పినట్లుగా, "నేను ఏమి కలగన్నానో మీరు చెప్పలేకపోయినట్లైతే, అప్పుడు మీరు దాని యొక్క అనువాదమును కలిగియున్నారని, నేను ఎట్లు తెలుసుకొనగలను?"

77 అయితే ఈ అభిప్రాయములన్నిటిని తీసుకొని, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడని**," మనము తప్పక చెప్పరాదు. మనము తప్పక దానిని చేయరాదు. అది దేవునిదై యున్నది, అది దేవుడై యున్నాడని మనము

చెప్పకముందు, మనము తిన్నని స్వరమును, దేవుని నుండి జవాబును కలిగియుండాలి. ఒక అభిప్రాయము కాదు, ఒక ఉద్రేకము కాదు, అది ఎంతగా నాడి కొట్టుకొన్నప్పటికి.

నీవంటావు, "అది ఆ విధముగా ఉంటుందని నేను నమ్ముతాను."

78 కాని నీవు మాట్లాడినపుడు, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**," అనేది, అది నీవు కాదు. వేదిక మీద గమనించండి. అది ఎన్నడైనా తప్పిపోవుటను మీరు గమనించారా? **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, అనేది పరిపూర్ణమైనది, ఎన్నడూ తప్పిపోదు. అది, "**యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**గా," యున్నంతవరకు, అది తప్పిపోదు.

79 అయితే, ఇంతవరకు ఆయన నన్ను కాపాడాడు, 'కారణమేమనగా, నేను ఆయన కొరకు కనిపెట్టియున్నాను. పేరు ప్రతిష్ఠలు లేక మనుష్యుల వ్యర్థమైన మహిమను వెదుకుట కొరకు నేను ప్రయత్నము చేయలేదు. ఒక దీనమైన జీవితమును జీవించుటకు మరియు ఒక క్రైస్తవుడు తప్పక జీవించవలసిన జీవితమును జీవించుటకు, నా శ్రేష్ఠమైన రీతిలో ప్రయత్నించియున్నాను. నాకై నేనుగా, నా సామర్థ్యమంతటితో నేను దానిని చేసియుండలేదు, కాని ఈ దినము వరకు ఆయన దానిని చేసియున్నాడు. నేను చెప్పుతున్నట్లుగా, ఆయనే నన్ను నడిపించియున్నాడు.

80 ఈ విధముగా ఎన్నో విషయములు చెప్పబడవచ్చును, కాని అది ఎక్కువ సమయమును తీసుకొంటుంది. కాని మీ అందరికి ఈ విషయములు తెలియును. కొద్దిసేపటి క్రితము, నేను "ఆమేన్," చెప్పమన్న ఒకే కారణమే ఏమనగా, మీరు మీ కలలను నాకు చెప్పారు, తరువాత నేను వచ్చి, మీరు విడిచిపెట్టిన దానిని చెప్పాను, కారణమేమనగా ఈ వర్తమానము టేపు చేయబడుతుంది. అన్ని దేశముల ప్రజలు దీనిని వింటారు. మరియు "ఆమేన్," అని చెప్పబడుటను వారు విన్నప్పుడు, అప్పుడు వారికి తెలుసు, అదేమనగా ఈ పరిచర్య క్రింద కూర్చొనియున్న కొన్ని స్వరములున్నవి, వారు ఒక తప్పు కార్యమునకు, "ఆమేన్," చెప్పకుండా, ఇంకా శ్రేష్ఠమైన దానిని చేయుట వారికి తెలుసు. ఆమేన్ అనగా, "ఆలాగు జరుగును గాక." అది దానికి అనుమతినిస్తుంది.

81 ఇప్పుడు, నా జీవితమంతా, నేను ఒక చిన్న బాలుడుగా యున్నప్పటి నుండి, అక్కడ ఒకటి నన్ను బాధించియున్నది. నేను ఒక వింతైన జీవితమును కలిగియున్నాను, దానిని గ్రహించుట చాలా కష్టము. నా భార్య సహితము, తన తలను గోకి దానిని చెప్పింది, "బిల్, అక్కడ ఎవరైనా నిన్ను అర్థము చేసుకొనేవారు యుంటారని, నేను నమ్మను."

82 నేనన్నాను, "నన్ను నేను అర్థము చేసుకోలేను." కారణము ఏమనగా ఎన్నో సంవత్సరముల క్రితము, నన్ను నేను క్రీస్తుకు అప్పగించుకొన్నాను. నడిపించుటను ఆయన చేస్తాడు. నేను దానిని గ్రహించుటకు ప్రయత్నము చేయను. నా శ్రేష్ఠమైన రీతిలో నేను ఎరిగినంత వరకు, ఆయన నన్ను ఎక్కడకు నడిపిస్తాడో, నేను అక్కడకు వెళ్తాను.

83 ఒక అద్భుతమైన భార్య, నా పిల్లలను బట్టి నేను కృతజ్ఞుడను, కారణమేమనగా, ఏ తప్పైన దానిని నేను వారికి చెప్పనని, వారికి నా మీద నమ్మకమున్నది.

అదేమనగా వారు నమ్ముతారు. నేను వారికి ఏదైనను చెప్పిన ప్రతిసారి, వారు తిన్నగా దానిని పట్టుకొని యుంటారు. నేను ఏదియు వారికి తప్పు చెప్పనని వారికి తెలుసు.

84 అలాగైతే, దేవుని యొక్క పిల్లలలో ఒకరు ఏదైనా తప్పు చేస్తారా? బుద్ధిపూర్వకముగా కాదు. లేదండి. తన పిల్లలు సరియైన తర్ఫీదులో యుండాలని దేవుడు కోరుచున్నాడు, మరియు వారితో యథార్థముగా యుండండి, వారితో నమ్మకముగా వుండండి, మరియు దేవుడు దానిని దీవిస్తాడని నేను నమ్ముతాను.

85 ఇప్పుడు, అన్నీ కలిపి, ప్రయాణమంతటి గుండా క్రిందవరకు, అక్కడ సంభవించియున్న సంఘటనలున్నవి, వాటిని నేను అర్థము చేసుకొనలేను. నేను గ్రహించలేని విషయములలో ఒకటి యేమనగా, నేను చిన్న బాలుడిగా యున్నప్పటి నండి, నాపైకి వచ్చియున్న దర్శనములే. నేను వాటిని చూసేవాడను, మరియు సంభవించబోవు కార్యములను, నా తల్లిదండ్రులకు చెప్పేవాడను. నేను ఒక నరముల బలహీనతగల కుర్రవాడినని వారు తలంచారు. కాని వింతైన విషయము ఏమనగా, అది చెప్పబడిన రీతిగానే, సరిగ్గా అది సంభవించేది.

"అది నీవు మార్పు చెందక ముందు అని అంటావా?" అవును.

86 "వరములు మరియు పిలుపులు మారుమనస్సుతో ప్రమేయము లేనివి," అని బైబిలు చెప్పింది. నీవు ఒక ఉద్దేశ్యముతో ఈ భూమి మీద జన్మించావు...నీ మారుమనస్సు వరములను తేదు; అది నీకు ముందుగా నిర్ణయించబడియున్నవి.

87 ఇప్పుడు, దారి వెంబడి, నేను చిన్న బాలుడుగా యున్నప్పటి నుండి, నా ఆశ ఏమనగా...నేను జీవించిన పట్టణములో నేను తృప్తిచెందలేదు. ఎలాగైనా, నేను పశ్చిమానికి వెళ్ళాలని, నేను ఆశించాను.

88 నేను చిన్న బాలుడుగా యుండగా, తుపాకీతో నేను పేల్చబడినపుడు, నాకు ఆపరేషన్ చేయబడింది. మొదటగా నేను మత్తుమందు క్రింద యున్నప్పుడు, అది దిగిపోతుండగా, నేను వేదించబడ్డాను. ఒక విధమైన ద్రావకము నన్ను విడిచిపెట్టింది. మరియు ఎనిమిది గంటలు నేను మత్తు లేకుండా ఉండిపోయానని, నేననుకొంటాను. వాళ్ళు మరలా నా యొద్దకు చేరుకొనుటకు కంగారు పడుచుండిరి. పెన్సిలిన్ లేకుండా వాళ్లు నాకు పెద్ద ఆపరేషన్ చేశారు. రక్తము; మర తుపాకీతో నా రెండు కాళ్ళు పేల్చివేయబడ్డాయి. నా చిన్న బాల్య స్నేహితుడు, అతని తుపాకీని ప్రేలనిచ్చాడు.

89 అప్పుడు ఏడు నెలల తరువాత, నేను మరొక మత్తు మందును తీసుకొన్నాను. నేను మత్తులోనికి వెళ్ళినపుడు, నేను బయట పశ్చిమ మైదానములలో నిలబడియున్నట్లుగా తలంచాను. ఒక గొప్ప బంగారు సిలువ ఆకాశములో యున్నది, మరియు దేవుని మహిమ దాని నుండి క్రిందకు ప్రకాశించుచున్నది. నేను *ఈ రీతిగా* అక్కడ నిలబడియున్నాను.

90 ఈ రాత్రి ఆ చిత్రము మీద వెలుగును మీరు చూస్తున్నప్పుడు, శాస్త్రీయ పరిశోధన ద్వారా, అది సహజాతీతమైన వ్యక్తి అని రుజువు చేయబడింది. నాకైతే, అదే వెలుగు పరిశుద్ధ పౌలును, క్రింద పడవేసినది. అదే వెలుగు రాత్రివేళ, ఇశ్రాయేలు ప్రజలను నడిపించింది. ఇక్కడ మీరు గమనించారా, ఈ దూత?

"ఆయన మేఘమును ధరించుకొని యుండెను." చూడండి, "పగలు ఆయన ఒక మేఘమై యుండెను." ఇప్పుడు ఆ అదే వెలుగు.

91 ప్రజలు దానిని అర్థము చేసుకోలేదు, వారు మొదటిగా అది తప్పు అని భావించారు, నేను సరిగ్గా దానినే చెప్పియున్నాను. అయితే పరిశుద్ధాత్మ వచ్చుటను ఆ విజ్ఞానశాస్త్ర పరికరాలు బంధించి ఉంచాయి, మరియు అక్కడ ప్రజలున్నారు, ఒక నిరూపణగా ఉండుటకు, మరియు దాని యొక్క చిత్రమును అనేకసార్లు తీసారు.

92 నేనన్నాను, "ఒక మనిషి మరణపు నీడతో ఆవరించియున్నాడు," నల్లటి నీడ వారిపై యున్నది. కొన్ని వారముల క్రితము, నేను ఒక పట్టణములో యున్నాను. మేము బోధిస్తూయుండగా, నీకు తెలుసా, నీవు తప్పక చిత్రములను తీయరాదు, బోధిస్తూ యుండగా. దానిని తీసినప్పుడు అదే విషయము; ఎవరో కెమెరాతో చిత్రాన్ని తీశారు. మరియు నేను చెప్పాను, అక్కడ ఒక స్త్రీ కూర్చొని ఉన్నది, ఒక క్రొత్త వ్యక్తి...నేను సదరన్ పైన్స్‌లో యున్నాను. ఒక క్రొత్త వ్యక్తి. నేనన్నాను, "అక్కడ పలానా-పలానా స్త్రీ పై ఒక నీడయున్నది." నేను ఆమెను ఎన్నడూ చూచియుండలేదు. "నీవు ఇప్పుడే వైద్యుని దగ్గర నుండి వచ్చావు; ఒక్కొక్క రొమ్ముపై ఒక్కొక్కటి, నీకు రెండు క్యాన్సర్‌లు యున్నవి, నీవు వదిలివేయబడ్డావు. నీవు తలను, మెడను కప్పు టోపీవంటి నల్లని నీడతో, మరణమగుచున్నావు."

93 ఆ ప్రక్కనే ఫ్లాష్ కెమేరాతో కూర్చొనియున్న ఒక సహోదరితో ఏదో చెప్పింది, "ఒక చిత్రము తీయుము." అది తీయుట ఆమెకు ఇష్టము లేదు. ఇంకనూ, "చిత్రము తీయుము," అని ఏదో చెప్పింది, అమె ఇంకనూ వెనక్కు తగ్గింది. మరలా అది వచ్చినపుడు, ఆమె చిత్రాన్ని లాక్కుంది...చిత్రమును తీసింది. మరియు అది అక్కడయున్నది, శాస్త్రీయముగా. అది బుల్లెటన్ బోర్డు మీద యున్నది, ముఖము మరియు మెడ కనబడకుండాయున్న నల్లటి నీడ.

94 తరువాత ఆ స్త్రీ నమ్మినపుడు, మరియు ఆమె కొరకు ప్రార్థన చేయబడినపుడు, దానివెనుక తిన్నగా మరలా ఒక చిత్రము తీయబడినది, అది చక్కగా ఉన్నది. నేనన్నాను, "ఆ నీడ అదృశ్యమైపోయింది." చూడండి? దేవుని కృపను బట్టి ఆ స్త్రీ ఇప్పుడు జీవించుచున్నది.

95 నా భావమును మీరు చూశారా? [సమాజము "ఆమేన్," అని చెప్పుచున్నది.—సంపా.] నీవు సత్యమును చెప్పినపుడు, కొద్ది సమయము నిన్ను చూసి నవ్వుతారు, కొద్దిసేపు నిన్ను తప్పుగా అర్థం చేసుకొంటారు. కానీ, నీవు దానితో నిలబడినట్లైతే, అది సత్యమని, అది సత్యమై యున్నదని దేవుడు రుజువు చేస్తాడు. చూడండి? దానిని పట్టుకొని యుండండి. అది కొన్ని సంవత్సరములు పట్టవచ్చు, కానీ, అబ్రాహాము మరియు ఇతరులవలె, కాని ఆయన ఎల్లప్పుడు దానిని సత్యముగా చేస్తాడు.

96 అక్కడయున్న దూత...బహుశా నా భార్య కాక, ముప్పయి సంవత్సరముల క్రితము, అది దగ్గరగా నిలబడి క్రిందికి వచ్చినపుడు, అక్కడయున్న ప్రజలు ఈ రాత్రి ఇక్కడయున్నారు. ఆ ప్రభువు యొక్క దూత, మొదటిసారిగా ఆ నది యొద్ద ప్రజల ముందు దిగియుండగా, ఇక్కడ శ్రోతలలో యున్నవారు అక్కడ ఎవరైనా యున్నారా? మీ చేతులు పైకెత్తండి. అవును, అక్కడ యున్నవారు యున్నారు.

చూడండి? ఇప్పుడు, శ్రీమతి విల్సన్‌ను నేను చూస్తాను, మీ చేతిని ఎత్తండి. ఆమె అక్కడ నిలబడియున్నది. నా భార్య, ఆమె అక్కడ ఉన్నది. మరియు మధ్యాహ్నము రెండు గంటల సమయములో, నేను బాప్తిస్మమిచ్చుచుండగా, ఆ నది యొడ్డున నిలబడియున్న, మిగిలిన వారెవరో నాకు తెలియదు.

97 తిన్నగా ఇత్తడి వంటి ఆకాశము నుండి, అక్కడ ఎన్నో వారముల నుండి, అక్కడ వర్షము పడియుండలేదు, అప్పుడు ఆయన ఒక గర్జనతో వచ్చాడు. ఇలా అన్నాడు, "బాప్తిస్మమిచ్చు యోహాను, క్రీస్తు యొక్క మొదటి రాకడను సూచించుటకు ముందు పంపబడియున్నట్లుగా, క్రీస్తు యొక్క రెండవ రాకడను సూచించుటకు, నీవు ఒక వర్తమానముతో పంపబడ్డావు."

98 ఆ నది యొడ్డున, ఆ పట్టణములోని అనేకమంది మనుష్యులు, బిజినెస్‌మెన్ వారు, నిలబడియున్నారు, దాని భావము ఏమిటి అని నన్ను అడిగారు. నేనన్నాను, "అది నా కొరకు కాదు, అది మీ కొరకే, అని నేను నమ్ముచున్నాను." హ-హ. అది ఇంకా ముందుకు కొనసాగింది. మరియు దూత వెళ్ళిపోయినప్పుడు, మీకు గుర్తున్నట్లైతే, అతడు పైకి వెళ్ళుచుండగా, అతడు పశ్చిమ దిశగా వెళ్ళాడు; తిన్నగా తిన్నగా బయటకు, పైకి వంతెన పైగా, పశ్చిమ దిశగా వెళ్ళాడు.

99 తరువాత, నేను ఒక నక్షత్రశాస్త్రవేత్తను, ఒక జ్ఞానిని కలుసుకొన్నాను. మరియు వాళ్ళు నాతో అన్నారు, ఒక నక్షత్ర కూటమి ఏకమై, ఒక కూటమిగా వచ్చియున్నవి.

100 బబులోనులోయున్న జ్ఞానులు పాలస్తీనా వైపు చూసినపుడు, ఈ మూడు నక్షత్రములు ఒక కూటమిగా యున్నవి. ఎన్నోసార్లు నేను దానిని మీకు చెప్పుటను విన్నారు. ఈ గత కొద్ది వారములలో, అది రుజువు చేయబడియున్నదని మీరు నమ్ముతారా? సాత్‌మన్ సోదరుడా ఈ రాత్రి ఆ పేపరు నీతో యున్నదా, నీవు ఎక్కడ యున్నావు? అది ఆదివారము వార్తా పత్రికలో వ్రాయబడియున్నది, డిసెంబరు తొమ్మిదవ తారీఖు వార్తాపత్రిక. అదేమనగా, ఒక విలేఖరి అక్కడికి వెళ్ళి, అన్నిటినీ పైకి త్రవ్వియున్నాడు. ఇప్పుడు, అది రుజువు చేయబడిన సమయములో మనము జీవిస్తున్నాము. వచ్చుచున్న ఈ సంవత్సరము 1970 యై యున్నది. ఏడు సంవత్సరములు, వాడుకలో లేవు. బండలను త్రవ్వుట ద్వారా, అది తప్పు అని రుజువు చేస్తారు. ఇది నీవు అనుకున్న దానికన్నా తరువాతయై యున్నది. ఎలాగైనా, సోదరుడు ఫ్రెడ్‌ను నేను చూచుటలేదు. సోదరుడు సాత్‌మన్, నీవు ఇక్కడ యున్నావా? సాత్‌మన్ సోదరుడా, ఆ పేపరు నీ యొద్ద యున్నదా? నీవు కలిగియున్నావు. అతడు పేపరును కలిగియున్నాడు. బహుశా రేపు రాత్రికి, నేను ఆ పేపరును చదవవలసి యున్నది. ఈ రాత్రి మనకు సమయము లేదు. కాబట్టి, మీరు చూడవచ్చు.

101 కచ్చితముగా గమనించండి. ఆ జ్ఞానులు, ఆ యూద జ్ఞానులు బబులోనులో యుండి, నక్షత్రములను చదువుచున్నారు, మరియు ఆ నక్షత్రములు ఒక కూటమిగా ఏర్పడుట చూశారు. వారు దానిని చూసినపుడు, మెస్సీయా భూమి మీద యున్నాడని వారు ఎరిగియుండిరి. వారు పాటలు పాడుచు యెరూషలేమునకు వచ్చారు. రెండు సంవత్సరముల' ప్రయాణము! "యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ?" ఆ వీధులలో పైకి, క్రిందికి తిరిగారు.

ఇశ్రాయేలు, వారివైపు చూసి నవ్వింది, “ఈ మూఢభక్తి గల గుంపు అన్నది!” దానిని గూర్చి వారికి ఏమియు తెలియదు, కాని మెస్సీయా భూమి మీద యున్నాడు. ఇప్పుడు వాళ్ళు ఏమన్నారో మిగిలిన కథ అంతయూ మీకు తెలుసు.

రేపు రాత్రికి మనము దానిని చదువుదాము.

102 ఇప్పుడు, దీని యొద్దకు వద్దాము, ఆ దర్శనములు ఎన్నడూ తప్పిపోవు, కారణమేమనగా, అవి దేవుని నుండి వచ్చినవి. ప్రయాణము అంతటి గుండా, ఏదో నన్ను లాగుచూ, తీవ్రముగా ప్రయత్నము చేయుచున్నది.

103 నేను ఒక చిన్న బాలుడిగా గేమ్ వార్డెన్‌గా యున్నప్పుడు, ఆ జ్ఞానులు నాకు ఈ విషయములను చెప్పారు; లేక దానికి ముందే, ఈ విషయములను గూర్చి చెప్పారని నేను నమ్ముతాను. అది నన్ను భయపెట్టింది, కారణమేమనగా ఆ జ్ఞానులు అంటేనే నాకు భయము. కాని తరువాత నేను కనుగొన్నదేమనగా, బైబిలులోని జ్ఞానులు నిజమైనవారు, ఆ పరలోకపు శరీరములను వారు గమనిస్తున్నారు, కారణమేమనగా దేవుడు దానిని భూమి మీద ప్రకటించక ముందు, ఆయన దానిని ఆకాశములో ప్రకటిస్తాడు.

104 “అన్ని దేశములలో దేవుడు పక్షపాతి కాడని,” పేతురు అన్నాడు. ఇప్పుడు అన్ని దేశములలో, ఆయనకు భయపడువారిని, దేవుడు అంగీకరించును. [టేపులో ఖాళీ ఉన్నది.—సంపా.]

105 అలాగైతే మనము దానిని కనుగొందాము, నేను ఆ తలంపును విడిచిపెట్టటానికి ప్రయత్నము చేశాను. కాని, ఓ, దానిలోనికి వెళ్ళటానికి గంటలు పడుతుంది, ఎలా అది ఎడతెగకుండా ఆ రీతిగా కదిలియున్నదో, ఆ మార్గములో కదిలిందో. అయితే నేను దానిని గూర్చి భయపడతాను.

106 ఈ జ్ఞానులు నాతో అన్నారు, “తూర్పున నీవు ఎన్నడూ విజయవంతము కాలేవు.” “నీవు ఒక గురుతు క్రింద పుట్టియున్నావు,” అన్నారు. “ఆ గురుతు, ఆ కూటమి, నీవు జన్మించిన సమయములో, అవి దాటూతూ, అక్కడ పశ్చిమాన వ్రేలాడుచుండెను, కాబట్టి నీవు తప్పక పశ్చిమానికి వెళ్ళాలి.”

నేనన్నాను, “దానిని మరచిపోండి.”

107 నేను దానితో చేసేది ఏదియు లేదు. అయినను, అన్నీ వెంటగా, ఇంకనూ అది దానిని నా హృదయములో నుండి తీసివేయలేకపోయింది.

108 తరువాత, ఈ దర్శనములను బట్టి, ఈ రాత్రి నేను అక్కడ యుండి యున్నాను. నేను వాటిని గ్రహించలేకపోయాను. నా బాప్టిస్టు సోదరులు నాతో అవి దయ్యానివని అన్నారు. తరువాత ఆ దూత ప్రత్యక్షమైనపుడు, అతడు పరిపూర్ణముగా, దానిని లేఖనములోనికి చూపించి, “అప్పుడు జరిగినట్లుగా యుంటుంది!” అన్నాడు.

109 అప్పటి యాజకులు, వాళ్ళు ఏ విధమైన కోటులు ధరించాలి, ఏ విధమైన బట్టలు ధరించాలి, అని సమస్తమును గూర్చి వాదించుచుండగా, జ్ఞానులు క్రీస్తు నొద్దకు వచ్చుటకు, ఆ నక్షత్రమును వెంబడించుచుండిరి.

110 ఆ బోధకులు యేసును, ఒక మోసగాడని, ఒక బయల్జెబూబు అని అన్నప్పుడు; ఒక దయ్యము పైకి లేచి ఇలా అన్నది, “నీవు ఎవరవో మాకు తెలుసు, నీవు దేవుని

పరిశుద్ధుడవు. సమయమునకు ముందే ఎందుకు మమ్మును బాధించుటకు వచ్చావు?"

111 పౌలు మరియు సీల అక్కడ సువార్తను బోధిస్తున్నప్పుడు, జాతకము చెప్పే ఒక చిన్నది, ఆ వీధిలో కూర్చొన్నది...ఆ దేశములోని బోధకులు అన్నారు, "ఈ మనుషులు మోసగాళ్ళని, మన సంఘములను చీల్చివేయుచున్నారని, మరియు వారి అవినీతితో ప్రపంచమును తలక్రిందులు చేస్తున్నారు" అని.

112 కాని ఏమి జరిగింది? ఆ చిన్న జ్ఞాని, ఆ చిన్న జాతకము చెప్పు పాప, "వీరు దేవుని యొక్క దాసులు, మనకు జీవమార్గమును చెపుతారు," అన్నది. పౌలు ఆమెలో యున్న ఆత్మను గద్దించెను. అతడు ఎవరైయున్నాడో సాక్ష్యమిచ్చుటకు, అతనికి ఏ సహాయము అవసరము లేదు.

113 ఊరకుండుమని ఎల్లప్పుడు యేసు వారికి చెప్పాడు. అయితే అది చూపునదేమనగా, కొన్నిసార్లు, దేవుని యొక్క కార్యములను గూర్చి, బోధకుల కంటే దయ్యములకు ఎక్కువ తెలుసు; ఎందుకంటే వారు ఎంతగానో మతపరముగా బంధించబడ్డారు. అది ఆ రీతిగా యున్నది, బైబిలులో, మరియు దేవుడు మారడు.

114 ఒక దినమున, ఐదు సంవత్సరముల క్రితము, సోదరుడు నార్‌మన్ దగ్గర నుండి, నేను రోడ్డు మీద కారు నడుపుకొని వస్తున్నాను. నేను అక్కడ ఒక కూటమును కలిగియున్నాను, మరియు ప్రభువైన దేవుడు, ఒక దర్శనములో నాకు ప్రత్యక్షమాయెను. నేను నా ఇంటి ముందు గేటు దగ్గర కూర్చొనియున్నాను. అది మంచి వాతావరణముగా యుండలేదు.

115 మీలో అనేకమందికి ఆ దర్శనము గుర్తున్నది. నా దర్శనముల పుస్తకములో నేను దానిని వ్రాశాను. నేను వాటిని వ్రాసుకొన్నాను. ఆ ప్రకారము వాటిని నేను మర్చిపోకుండా నిశ్చయతను కలిగియుంటాను.

116 ఆ దర్శనములో, ఆ వీధి గుండా ఏదో వచ్చియున్నది, మరియు నా దొడ్డి అంతటా రాళ్ళు ఉంచబడియున్నవి, మరియు అక్కడ త్రవ్వేడి యంత్రములు, రోడ్డును సమతలము చేయు యంత్రములు, ఆ వీధిగుండా పైన క్రిందయున్నవి, మరియు చెట్లు నరకబడి, వేర్లుతో పైకి పెల్లగించబడియున్నవి. నేను గేటు దగ్గరకు వెళ్ళుటకు ప్రయత్నించాను, మరియు అది అంతయూ రాళ్ళతో మూయబడింది. "ఇది ఎందుకు?" అని నేను ఆ మనిషికి చెప్పటానికి వెళ్ళాను.

అతడు చాలా ఉద్రేకముతో నన్ను వెనక్కి నెట్టి, "మీ బోధకులు ఆలాగే ఉంటారు," అన్నాడు!

117 నేనన్నాను, "'నీవు దీనిని ఎందుకు చేశావు?' అని మాత్రమే అడిగాను. నీవు ఇక్కడ నా వీధి వైపు వస్తున్నావు. నీవు దీనిని ఎందుకు చేస్తున్నావు?" అతడు నన్ను చెంపల మీద చరిచి, నన్ను వెనక్కి నెట్టాడు.

118 నేననుకొన్నాను, "అతడు ఏమి మాట్లాడుచున్నాడో, అతడికి తెలియదని నేను అతనికి చెప్పబోవుచున్నాను."

119 ఒక స్వరము నాతో మాట్లాడి, చెప్పింది, "అది చెయ్యవద్దు. నీవు ఒక సేవకుడవు."

నేనన్నాను, “చాలా బాగుంది.”

120 నేను చుట్టూ కుడివైపుకు తిరిగాను, నా గేటు ముందు, ఒక పాత మైదానపు ఓడ ఉన్నది. గుఱ్ఱములు దానికి తగిలించబడి, ఒక మూయబడియున్న ఒక గుఱ్ఱపు బండి నీకు తెలుసా. ఆ డ్రైవరుకు ఎదురువైపుగా నా భార్య కూర్చొనియున్నది. నేను బాగా వెనుకకు చూశాను, నా పిల్లలు వెనుక కూర్చొనియున్నారు. నేను ఆ బండి పైకి ఎక్కాను. నా భార్యతో అన్నాను, “నేను నిలబడవలసిన వాటన్నిటికి నేను నిలబడ్డాను.” నేను త్రాళ్ళను తీసుకొని, కట్టబడియున్న గుఱ్ఱమును లాగి, పశ్చిమానికి పయనించాను.

121 “ఇది నెరవేరినపుడు, అప్పుడు పశ్చిమానికి వెళ్ళు,” అని ఒక స్వరము నాతో చెప్పింది.

122 సోదరుడు ఉడ్, మన సంఘములో ఒక ధర్మకర్త మరియు కాంట్రాక్టర్. ఇప్పుడు, ఎంతమందికి ఆ దర్శనమును నేను చెప్పుట గుర్తున్నది, నేను చెప్పుట గుర్తున్నదా? నిశ్చయముగా. అది ఒక పేపరు మీద వ్రాయబడింది. నేను సోదరుడు ఉడ్‌తో అన్నాను...ఎందుకంటే, ఇక్కడ ఈ మధ్యలో యున్న స్థలమును అతడు కొన్నాడు. అక్కడ ఒక రాతి ఇంటిని అతడు కట్టబోవుచున్నాడు. నేనన్నాను, “ఉడ్ సోదరుడా, నీవు దానిని చేయవద్దు, 'కారణము వాళ్ళు ఎన్నడూ నీకు ఆ డబ్బును ఇవ్వరు. బహుశా...” అయిదు సంవత్సరముల క్రితము. నేనన్నాను, “వారు ఆ వంతెనను ఇటు గుండా తేబోవుచున్నారు, బహుశా నా పునాది, అక్కడున్న నా వస్తువులు, నా నడకలు పేల్చివేస్తారు.” అవి రాళ్ళకు బదులుగా పెద్ద కాంక్రీటు బిళ్ళలై యున్నవి. “వారు దానిని అక్కడ ఉంచబోవుచున్నారు, 'కారణము ఏమి చేయబోవుచున్నారో అది పేపరులో వ్రాశారు.” బాగుంది, అతడు దానిని నిర్మించలేదు. చివరగా, ఒకటి, లేక రెండు సంవత్సరముల తరువాత, *ఈ* దిగువగా దానిని నిర్మించుటకు తీర్మానము చేశారు. అది దానిని పరిష్కరించింది, కాబట్టి నేను దానిని మర్చిపోయాను, ఆలాగున దానిని వెళ్ళనిచ్చాను.

123 ఇప్పుడు, ఒక సంవత్సరము క్రితము, ఒక వింతైన కార్యము సంభవించింది. ఒక రాత్రి సోదరుడు జూనియర్ జాక్సన్ దగ్గర నేను కూటములను కలిగియున్నాను. ఇక్కడే కూర్చొని, ఒక మెథడిస్ట్ బోధకుడు పరిశుద్ధాత్మను పొంది, యేసుక్రీస్తు నామములోనికి బాప్తిస్మము పొంది, మన సహోదరీ సంఘములలో ఒక దానికి కాపరిగా యున్నాడు.

124 సరిగా దేవుడు ఈ ప్రజలతో ఎలా పనిచేశాడో, నా హృదయమంతటితో నేను దీనిని చెపుతాను. ఒక సంఘముగా కలిపి, ఈ మొత్తము ప్రపంచమంతటిలోనే, ఈ సంఘములో యున్నంత పరిశుద్ధాత్మ కంటే ఎక్కువ, నేనెరిగినంతవరకూ, ఏ సంఘములో లేదు. వారు వారి బేధములను కలిగియున్నారు. వారు తప్పక యుండవలసినంతగా, నిశ్చయముగా వారు లేరు, మనలో ఎవరునూ ఆలాగున లేరు, కాని నేను ఎరిగియున్నంత వరకు, ఎవరి కంటెను, ఎంత దగ్గరగా యుండాలో, అంత దగ్గరగా యున్నారు.

ఏమి సంభవించబోవుచున్నదో, నేను ఎరిగినవాడనై, నేను మీకు చూపిస్తాను.

125 సోదరుడు జాక్సన్ ఒక కల కన్నాడు. దాని నుండి అతడు దూరముగా వెళ్ళలేకపోయాడు; మరియు నేను అతని సంఘమును విడిచి వెళ్ళుచున్నాను, దానిని అతడు తట్టుకొనలేకపోయాడు.

126 జాక్సన్ సోదరుడా, అది ఎంత కాలమైయున్నది? [జాక్సన్ సోదరుడు చెప్పుచున్నాడు, "ఫిబ్రవరి '61 సంవత్సరములో నేను కలను కలిగియున్నాను, బ్రెన్‌హాం సోదరుడా."] ఫిబ్రవరి '61 సంవత్సరములో, అతడు కలను కలిగియుండెను.

127 అతడు నా దగ్గరకు వచ్చి చెప్పాడు, "నా హృదయములో ఒకటి యున్నది. నేను తప్పక నీకు చెప్పాలి, బ్రెన్‌హాం సోదరుడా."

నేనన్నాను, "ముందుకు వెళ్ళు, జాక్సన్ సోదరుడా."

128 అతడన్నాడు, "నేను ఒక కల కన్నాను." అక్కడ నేను యున్నాను. నేను మౌనముగా కూర్చొన్నాను, మరియు నేను విన్నాను, గమనించాను. అతడన్నాడు, "నా కలలో బయట పొలములో వలె నీలిరంగు గడ్డి వంటిది ఏదో యున్నది, అక్కడ ఒక గొప్ప పర్వతమున్నది." అతడన్నాడు, "ఆ కొండ శిఖరమున, అక్కడ మట్టినంతా నీరు కడిగి వేసింది, అక్కడ ఆ కొండ పైన, ఒక శిఖరపు రాయి యున్నది, ఒక పర్వత శిఖరము వలె. అది ఒక రాయి; దాని మీద గడ్డి లేదు. దానిని క్రిందవరకు నీరు కడిగివేసి, ఈ రాళ్ళపై ఒక రకమైన వ్రాతలతో అది గాటును కలిగియున్నది." మరియు అతడన్నాడు, "మేమందరము," ఈ విధముగా అతడు దానిని ఉంచి, చెప్పాడు, "జార్జియా నుండి వచ్చిన సోదరులు, మరియు చుట్టుప్రక్కల నుండి వచ్చిన అనేకమంది, మేమంతా ఏకముగా నిలబడి, ఆ పర్వతముపై ఆ రాయిపై వ్రాయబడిన మర్మమైన చేవ్రాతను, నీవు అనువదించుటను మేము వినుచున్నాము."

129 అతడన్నాడు, "అప్పుడు నీవు గాలిలో నుండి, ఎంతో పదునుగా నున్న ఒక బ్రద్దలుగొట్టే గునపమును నీ చేతిలోనికి తీసుకొన్నావు." "అలాటి దానిని, చాలా పదునైన, బ్రద్దలుగొట్టే గునపము." "అది నీవు ఎలా చేశావో నాకు తెలియదు" అన్నాడు. "మరియు నీవు పర్వతము యొక్క శిఖరాన్ని కొట్టి, చుట్టూ చీల్చి, దాని మీదయున్న మూతను తెరిచావు. అది ఒక పిరమిడ్ ఆకారములో యున్నది. దాని పై భాగాన్ని చీల్చివేశావు." ఇప్పుడు, అది పిరమిడ్ వర్తమానమును బోధించక ముందు, ఎన్నో ఎన్నో నెలల ముందైయున్నది. అతడన్నాడు, "దాని క్రింద తెల్లని గ్రానైట్ రాయి యున్నది. మరియు నీవు అన్నావు, 'సూర్యుడు, లేక వెలుగు, ఎన్నడూ ఇంతకు ముందు దానిపై ప్రకాశించి యుండలేదు. దీనిని చూడండి. దీనిని గమనించండి.'"

130 అది నిజము, కారణమేమనగా ప్రపంచము నిర్మాణములో, ప్రపంచము, వెలుగు అనునది లేనప్పుడు నిర్మించబడెను. మన అందరకు అది తెలుసు. దేవుడు నీళ్ళపై కదిలెను. మరియు అప్పుడు ప్రారంభములో, ఆయన వెలుగు కమ్మని పలికెను. సహజముగా, దానిక్రింద, అది నిర్మించబడిన యుగములో, ఆ వెలుగు ఆ రాయిపైకి ఎన్నడూ వచ్చియుండలేదు.

131 అతడన్నాడు, "'దీని మీద చూడండి. ఇదివరకు ఎన్నడూ దానిమీదకు వెలుగు వచ్చియుండలేదు.'" మరియు అందరూ పైకి లేచినపుడు, దానిని గమనించమని నేను వారికి చెప్పాను, అప్పుడు అందరూ పైకి వచ్చి, దానిలోనికి చూశారు.

132 కాని అతడన్నాడు, వారు లోనికి చూస్తూయుండగా, అతడు తన కంటితో మూలగా బయటకు చూశాడు, అది ఆలాగేయై యున్నది, మరియు నన్ను గమనించాడు. నేను ఒక ప్రక్కకు జారి, పశ్చిమము వైపు వెళ్ళుట ప్రారంభించాను. అది సూర్యుడు అస్తమించుచున్న వైపు; ఒక కొండ మీదకు వచ్చాను, కొండ మీద నుండి దిగుతున్నాను, మళ్ళీ ఒక కొండ మీదకు ఎక్కుతున్నాను, మరలా కొండ మీద నుండి దిగుతున్నాను; చిన్నగా, ఇంకా చిన్నగా మారిపోవుచూ, వారి దృష్టి నుండి మరుగైపోయాను.

133 అతడన్నాడు, తరువాత, నేను అదృశ్యమైనపుడు, అతడన్నాడు, "అప్పుడు సోదరులు చుట్టూ తిరిగి, కొద్ది సేపటికి, 'అతడు అదృశ్యమయ్యాడా? అతడు ఎక్కడకు వెళ్ళాడు?'" అన్నారు. అతడన్నాడు, "కొందరు ఆ దారి తీసుకొన్నారు; కొందరు ఈ దారి తీసుకొన్నారు; కొందరు మరొక దారిని తీసుకొన్నారు." కాని చాలా కొద్దిమంది దానిలో నిలిచి, ముందుకు సాగారు.

134 ఇప్పుడు, ఆ కల యొక్క అనువాదమును గమనించండి. దానిలో ఒక్క విషయము నేను అతనికి చెప్పలేదు, లేక వారిలో ఒక్కరికీ నేను చెప్పలేదు. కాని, నేను చెప్పాను, "అవును." మరియు నా గుండె కదిలిపోవుచున్నది. నేను గమనిస్తున్నాను. ఇప్పుడు, మర్మమైన చేవ్రాత...ఆగండి, నేను కొంచెము దానిని విడిచి పెడతాను.

135 ఈ మధ్యనే, సోదరుడు బీలర్...సాధారణముగా సోదరుడు బీలర్ మాతో వుంటాడు. బీలర్ సోదరుడా, నీవు ఇక్కడ యున్నావా? అవును, వెనుక యున్నాడు. బిల్లీ అన్నాడు, "సోదరుడు బీలర్ అంతా చీల్చివేయబడ్డాడు. అతడు ఒక వింతైన కలను కన్నాడు."

136 నేను సోదరుడు బీలర్ దగ్గరకు వెళ్ళాను, అతడన్నాడు, ఒక రాత్రి అతని ఇంటి దగ్గర, నేను కొన్ని ఫోన్ సంభాషణలు చేయుచున్నాను. అతడన్నాడు, "బ్రెన్‌హాం సోదరుడా, నాకు ఒక వింతైన కల వచ్చింది." అతడన్నాడు, "నేను ఒక నీటి ప్రవాహము గుండా పశ్చిమానికి వెళ్ళుచున్నాను. మరియు అక్కడ ఎడమ వైపున ఒక రోడ్డు యున్నది. నేను రోడ్డు ఎడమ భాగములో ప్రయాణిస్తూ, పశ్చిమానికి వెళ్ళుచున్నాను, అది జంతువుల వేటకు వెళ్ళుచున్నట్లుగా కనబడుతుంది. మరియు కుడివైపున, నేను అక్కడకు వెళ్ళిన తరువాత, నేను గమనించటం జరిగింది, అక్కడ నీవున్నావు. ఒక పెద్ద పశువుల మందను, గుండ్రముగా మళ్ళించుచున్నావు, మరియు అక్కడ విస్తారమైన గడ్డియున్నది." అతడన్నాడు, "తరువాత నీవు ఆ పశువులను తీసుకొని, నది పైకి తిరిగి తీసుకొని రావటం ప్రారంభించావు." ఆ కారణముగా, ఆ పశువులను గమనించవలసినదిగా, తప్పక నేను అతనికి తల ఊపాను. అతడన్నాడు, "ఇప్పుడు ఆ పశువులకు తేలికగా వుంటుంది. కనీసము ఆటంకము లేకుండా, అవి మార్గములో వెళతాయని నాకు తెలుసు. కాని సోదరుడు బ్రెన్‌హాం, ఆ నదికి కుడివైపున అవి నిలిచియుండాలని కోరుచున్నాడు, కాబట్టి నేను ఈ దారిగుండా వెనుకకు వెళ్ళి, ఈ వైపున అవి నది గుండా రాకుండా ఆపి, నదికి అవతలివైపున వాటిని ఉంచుతాను." అయితే

అతడు గమనించాడు, నేను ఎన్నడూ ఆ పశువులను వెంబడించలేదని, అయితే పశ్చిమానికి ముందుకు. అతడన్నాడు, "అతడు తప్పక తప్పిపోయిన వాటిని వేటాడుచున్నాడు."

137 అతడు కల చెప్పిన వెంటనే, ఎంతమాత్రము సమయము లేకుండా, నేను దానిని చూశాను. తరువాత, గమనించండి, నేను ఒక జిత్తులమారి వలె యున్నట్లు చెప్పాడు, కాబట్టి అతడు చూడటానికి వెనుకకు వెళ్ళాడు. మరియు నేను ఒక దృఢమైన పర్వతము మీదకు వస్తున్నట్లు చెప్పాడు, మరియు అకస్మాత్తుగా, నేను అదృశ్యమైపోయాను. ఏ పొరపాటు జరిగింది అని అతడు ఆశ్చర్యపడ్డాడు. అతడు క్రిందికి వెళ్ళాడు. అక్కడ అతడు ఒక చిన్న నీటి ప్రవాహమును కలిగియుండెను. అది ఎడమ వైపునకు చీలియుండెను. జీలర్ సోదరుడా, అది సరియేనని నేననుకొంటాను. మరియు నా ప్రక్కగా, ఒక అద్భుతమైన జలపాతాన్ని అతడు గమనించాడు. అప్పుడు, నేను, ఆ జలపాతములో పడి చనిపోయానని అతడు అనుకొనియుంటాడు. అప్పుడు అతడు గమనించాడు, అతడు చుట్టూ చూడగా, అతడన్నాడు, అతడు ఆ జలపాతము యొక్క ప్రభావములను చూశాడు. మరియు అతడు ఈ వైపుగా క్రిందికి వెళ్ళగా, అక్కడ ఒక బుగ్గ బావి నీటిని పైకి దూసుకొని వస్తుంది, కాని ఆ నీరు తిరిగి భూమిలోనికి వెళ్ళుటలేదు. ఆ చిన్న కాలువగుండా లేక ఆ చిన్న ప్రవాహము గుండా అతడు చూశాడు, మరియు అతడు చిన్న గుండ్రటి చెవులతో యున్న, కొన్ని చిన్న జంతువులను చూశాడు. "నేను ఒక దానిని తీసుకొంటాను," అని అనుకొని, అతడు దాటాడు.

138 తరువాత అతడు నా గురించి ఆలోచన చేస్తున్నాడు. మరియు నేను చుట్టూ నడిచిన, ఒక ఇరుకైన వరుస, ఉందా, అని పైకి చూశాడు, కాని, "అక్కడ ఏమీ లేదని," అన్నాడు. అతడు కలత పడ్డాడు. "మన సోదరునికి ఏమయ్యింది? అన్నాడు. సోదరుడు బ్రెన్‌హాంకు ఏమి సంభవించియున్నదని ఆశ్చర్యపడ్డాడు." అతడు భయపడినప్పుడు, నేను మాట్లాడుటను అతడు విన్నానని చెప్పాడు. నేను ఒక పర్వతము మీద నిలబడియున్నాను. ఈ మధ్యనే, ఒక కల యొక్క భావాన్ని నేను సోదరుడు జీలర్‌కు చెప్పి, ప్రభువు కొరకు కనిపెట్టమని చెప్పాను, అదేమనగా ఒక రోజున నేను ఆ ద్వీపము మీద నిన్ను కలుసుకొంటాను. మరియు అక్కడ అతడున్నాడు.

139 ఇప్పుడు, ఆ కల యొక్క భావము ఇదియే: ఆ ప్రవాహము అంతమట్టుకు పొడవుగా యుండెను, అది జీవ నదియై యున్నది. నేను దానిపై పశ్చిమానికి వెళ్ళుచున్నాను, ఆలాగునే అతడు కూడా; కారణమేమనగా, అతడు ఒక దానిమీద యున్నాడు, ఆ దారిమీద, అతడు చిన్నవాడిగా పరుగెత్తుచున్నాడు...మరొక వైపున ఎంతో గడ్డియున్నది, కాని ఎన్నో ముళ్ళ పొదలు, పొదలు మరియు అడవి యున్నది; కాని అక్కడ ఎక్కువ గడ్డి యున్నది. మరియు ఆ మార్గములోనే ఇబ్బంది గుండా, ప్రభువు యొక్క ఆహారము కొరకు, ప్రభువు కొరకు వేటాడతాము. పశువులను చుట్టూ మల్ల వేయుట అనగా అది ఈ సంఘము, మరియు వాటిని ఆ వైపు వుంచుటయైయున్నది. నిజానికి పశువులు వెళ్ళగలిగితే మృధువైన దారి గుండా, సంఘశాఖల గుండా వెళతాయి; అదే, ఆ దారి సంఘశాఖకు ప్రాతినిధ్యము వహించుచున్నది. అవి ఏ సంఘశాఖకు వెళ్ళకుండా చూచుటకు, దారిగుండా పైకి, నేను అతనిని తిరిగి తోలుట ప్రారంభించాను.

140 అంతమట్టుకు, అతడు ఒక గోడను చూశాడు, మరియు దానిని దాటుట సంపూర్ణముగా అసాధ్యముగా యున్నది, అదే నన్ను పశ్చిమానికి వెళ్ళకుండా ఆపింది, అదే గవర్నమెంటుతోయున్న టాక్స్ కేసు. దానిగుండా నేను ఎలా బయటకు వచ్చానో, ఎవరూ గ్రహించలేరు. ఆ గోడయే నన్ను ఆపియున్నది, కాని ప్రభువు దానిగుండా నన్ను తీసుకొని వెళ్ళాడు, నేను దానికి పైగా యున్నాను. సోదరుడు బీలర్, ఆ ద్వీపములో నేను నిన్ను కలుసుకొంటాను.

141 కాబట్టి, దాని వెంటనే, సోదరుడు రాయ్ రాబర్సన్. సోదరుడా రాయ్, ఈ రాత్రి నీవు ఇక్కడ యున్నావా? అవును, నేను నమ్ముతాను_ _ _ఏమిటి? ["ఆ వైపున" అని ఒక సోదరుడు చెప్పుచున్నాడు.—సంపా.] ఆ వైపున. అతడు నన్ను పిలిచాడు, అతడు ఒక కలను కలిగియున్నాడు. అతని కల యేమనగా, మనము పశువులను గుండ్రముగా మల్ల వేయుచున్నాము. (ఇప్పుడు, అది మూడవది.) పశువులను చుట్టూ వేయుచున్నాము. అక్కడ గడ్డి యున్నది, కడుపు నిండుగా, విస్తారమైన ఆహారమున్నది. మన సోదరులందరూ ఏకముగా యున్నారు. మరియు మనము ఒక స్థలములో భోజనము చేయుటకు వచ్చాము, మరియు సోదరుడు ఫ్రెడ్ సాత్మన్ పైకి లేచి, ఇలా అన్నాడు, "గొప్ప ప్రవక్తయైన ఏలీయా, ఈ మధ్యాహ్నము మన మధ్య మాట్లాడతాడు." తరువాత మనమందరము భోజనము చేసి, అందరము వెళ్ళిపోయాము, మరియు ఆ మాటలు వినుటకు, వాళ్ళు ఎందుకు కనిపెట్టలేదని, అతడు ఆశ్చర్యపడ్డాడు.

142 ఇప్పుడు, చూడండి, కచ్చితముగా అది ఎలా సోదరుడు జాక్సన్‌ను నిలిపివేసిందో! చూడండి, కచ్చితముగా సోదరుడు బీలర్ చెప్పింది, అది కచ్చితముగా తాకుతుంది. దానిని కనుగొనుటకు, ఎవరును కనిపెట్టలేదు.

143 గమనించండి, అది జరిగిన వెంటనే. సహోదరి కాలిన్స్, నీవు ఇక్కడ యున్నావా? సహోదరి కాలిన్స్, ఇక్కడ సంఘము నొద్ద యున్నట్లుగా కల కన్నది, మరియు ఒక వివాహము జరుగుటకు నిశ్చయమైయున్నది. ఆమె కలలో, పెండ్లికుమారుడు పరిపూర్ణముగా వచ్చుటను ఆమె చూసింది, కాని పెండ్లి కుమార్తె, అంత పరిపూర్ణముగా లేదు, అయినను అది పెండ్లికుమార్తెయై యున్నది, ఇప్పుడు, అది సంఘమైయున్నది. అక్కడ ఒక ప్రభురాత్రి భోజనము వలె యున్నది, లేక ఒక కూటము జరుగుచున్నది, ఒక విందు సిద్ధపరచబడియున్నది. అది ఒక విధముగా ఆమె ప్రక్కనే యున్నది, ఏలయనగా సోదరుడు నెవిల్, సంఘములో ఒక విందును వడ్డించుచున్నాడు, మరియు ఆమె అన్నది, అది ఎన్నడైనా ఆమె చూసిన శ్రేష్ఠమైన ఆహారమైయున్నది. ఆమె ఎంతో ఆకలితో యున్నది. అయితే, బహుశా ఆమె కలలో అతడు తప్పక దానిని వడ్డించకూడదని అనుకొన్నది, ఆమె మరియు సోదరుడు విల్లార్డ్, గడ్డి బీడు గృహమునకు, తినుటకు వెళ్ళబోవుచున్నారు. వారు ఆలాగున చేసినపుడు, కుడివైపున యున్న వెలుగు బయటకు వెళ్ళిపోయింది. ఇప్పుడు, అది ఏమిటో మీకు తెలుసు.

144 ఇప్పుడు, ఆహారము. వధువు పరిపూర్ణము కాలేదు, కాని పెండ్లి కుమారుడు పరిపూర్ణముగా యున్నాడు. పెండ్లికుమార్తె ఇంకా పరిపూర్ణము కాలేదు, అయితే ఇవ్వబడిన ఆహారము అక్షరాల ఆహారము కాదు, అది మార్గమంతటి గుండా నీవు కలిగియున్న ఆత్మ సంబంధమైన ఆహారమై యున్నది.

ఒక్క క్షణము, నాల్గవ కల దగ్గర నన్ను ఆగనివ్వండి.

145 సోదరుడు ఫ్రెడ్ సాత్‌మన్, సోదరుడు బాంక్స్‌ఉడ్, ఆరిజోనాలో మనము గత సంవత్సరము, మనము అడవి పందులను వేటాడుచుండగా, ప్రభువు మనతో మాట్లాడటం, మీకు గుర్తున్నదా? మనము దారిగుండా వెళ్ళుచుండగా, ఏమి సంభవించబోవుచున్నదో, ఆయన పరిపూర్ణముగా కార్యమును చేయుట మీకు గుర్తున్నదా? అది సత్యమై యున్నట్లైతే, మీ ఇద్దరు సోదరులు, "ఆమేన్" చెప్పండి. [ఇద్దరు సోదరులు, "ఆమేన్" అని చెప్పుచున్నారు.—సంపా.] ఎన్నడూ తప్పిపోవద్దు.

146 మనము కారు నడుపుచుండగా ఒక రోజున, ప్రభువు దర్శనము, ఒకటి నాకు వచ్చింది, ఆ సమయములో నేను ఇంటికి తిరిగి వచ్చినపుడు, నేను విదేశములకు వెళ్ళుటకు సిద్ధపడుచున్నాను. నేను విదేశములకు వెళ్ళినపుడు, నేను ఓడ మీద చూశాను...లేక సముద్రము ప్రక్కన, ఓడలు బయటకు వెళ్ళే చోటు చూశాను. అక్కడ ఒక చిన్న మనిషి, "బ్రెన్‌హాం సోదరుడా, నేను ఒక చిన్న పడవను నీ కొరకు సిద్ధము చేశాను" అని అన్నాడు. అది ఒక చిన్న ఓడ, దరిదాపు ఒక అడుగు పొడవున్నది, అయితే అది మంచు వలె తెల్లగా యున్నది. అతడు నాతో అన్నాడు, "ఇది నీవు లోపల దాటుట కొరకై యున్నది."

"ఓ," నేనన్నాను, "అది సరిపోయినంతగా లేదు."

147 అతడన్నాడు, "పైకి క్రిందికి *ఈ* దారిలో, నేను గంటకు నలభై మైళ్ళు వెళ్తాను." అది నదిలో పైకి క్రిందికి.

"కాని," నేనన్నాను, "అది నన్ను ఈ వైపు నుండి ఆ వైపునకు తీసుకొని వెళ్ళలేదు."

148 అప్పుడు అతడు క్రిందికి చూసి అన్నాడు, "వారు వెళ్ళినట్లు వెళ్ళు." మరియు నేను చూడగా, అక్కడ సోదరుడు ఫ్రెడ్ సాత్‌మన్, మరియు సోదరుడు బాంక్స్‌ఉడ్, ఒక శిఖరము దాని వెనుక అలంకరించబడి, ఆకుపచ్చ రంగు వేయబడిన, ఒక చిన్న ఓడలో కూర్చొనియున్నారు. సోదరుడు బాంక్స్ టోపీ *ఈ విధముగా* సగము పైకి తిరగబడియున్నది; సోదరుడు ఫ్రెడ్ గిల్లిన తన బిల్లుతో ఉన్నాడు. మరియు అతడన్నాడు, "వారి వలె వెళ్ళుము."

నేనన్నాను, "లేదు. నేను వెళ్ళను."

149 మరియు ఈ మనిషి వారితో అన్నాడు, ఈ చిన్న మనిషి, "మీరు పడవ మనుషులా?" అన్నాడు.

సోదరుడు బాంక్స్, "అవును," అన్నాడు. సోదరుడు ఫ్రెడ్ కూడా, "అవును" అన్నాడు.

150 కాని నేనన్నాను, "వారు కాదు. నేను పడవ మనిషిని, కేవలము దానికొరకు ఆలాగున నేను వెళ్ళను, నిశ్చయముగా నేను ఆ మార్గములో వెళ్ళను."

అతడన్నాడు, "నీవు వారితో వెళ్ళవా?"

నేనన్నాను, "లేదు, లేదు."

151 బాగుంది, నేను ప్రక్కకు తిరిగాను. అక్కడ ఓడ రేవు దగ్గర యున్న మనిషి, నా మంచి సోదరుడైన ఆర్గాన్ బ్రైట్‌గా మారిపోయాడు.

152 నేను తిరిగి దర్శనములోనికి వెళ్ళాను, అక్కడ ఒక చిన్న, పొడవైన కట్టడమున్నది. అప్పుడు ఒక స్వరము, నాతో చెప్పింది...మీ అందరికీ ఇది గుర్తున్నదా, లేదా, మీలో అనేకులకు. ఒక స్వరము నాతో చెప్పింది, “ఆహారమును లోనికి తెమ్ము. దానిని నిలువ చేయుము. వాటిని ఇక్కడ యుంచే ఒకే మార్గము, వాటికి ఆహారము ఇచ్చుటయైయున్నది.” నేను ఎన్నడైనా చూడని ఎంతో చక్కని కూరగాయలు, క్యారెట్లు, పెద్ద గొప్ప డ్రమ్ముల నిండా లోనికి తెచ్చాను. ఇప్పుడు, ఆ దర్శనము మీకు గుర్తున్నదా?

153 ఇప్పుడు, దాని భావము ఏమైయున్నదో, నేను మీకు తరువాత చెప్తాను. సోదరుడు ఆర్గాన్ బ్రైట్‌తో కలిసి, నేను స్విట్జర్లాండ్‌లోని జూరిచ్‌కు, ఐదు రాత్రుల కూటముల కొరకు వెళ్ళవలసి యున్నది. అది సంభవించక ముందే నేను సోదరులకు చెప్పాను, “నేను వెళ్ళను.” దాని యొక్క అనువాదమును ఇచ్చినపుడు, సోదరుడు వెల్ష్ ఇవాన్స్‌తో నేను అక్కడ యున్నాను.

154 ఒకరాత్రి, సోదరుడు వెల్ష్, నా యొద్దకు చేరాడు, అతడు చేపలు వేటకు వెళుతున్నాడు, మరియు సోదరుడు ఆర్గాన్ బ్రైట్ నన్ను పిలుస్తున్నాడని చెప్పాడు. నేనన్నాను, “మంచిది, అది ఇక్కడ యున్నది. వారు నన్ను విడిచిపెట్టబోవుచున్నారు.” అనేకసార్లు...

155 సోదరుడు మైనర్ ద్వారా కాదు; అతడు నా చక్కని స్నేహితులలో ఒకడు. కాని కొన్నిసార్లు, నీవు వారి సిద్ధాంతమునకు వ్యతిరేకముగా బోధిస్తున్నావని తలంచినట్లయితే, నీ స్నేహితులు అక్కడకు రావటానికి, నీవు అక్కడ ఉండబోవుచున్నావని వారు అంటారు.

156 సహోదరుడు ఆర్గాన్ బ్రైట్ నన్ను పిలిచి ఇలా అన్నాడు, “బ్రెన్‌హాం సోదరుడా,” సరిగ్గా ఆత్మ ఏమి చెప్పిందో. “నీవు రమ్ము. రమ్ము మరియు నీవు నీ భార్యను తీసుకొని రమ్ము,” “ఎందుకంటే నీవు ఎక్కువ బోధించవలసిన పనిలేదు,” “కారణము వాళ్ళు నిన్ను ఒక్క రాత్రికి మాత్రమే పిలిచారు,” “నీవు దానిని బోధించవలసిన పనిలేదు,” అన్నాడు.

నేనన్నాను, “లేదు.”

157 “బాగుంది,” “రండి, నీవు మరియు నీ భార్య, అందరూ రండి, చూడండి, నీవు వచ్చినట్లైతే, నేను మిమ్ములను ఒక పర్యటనకు తీసుకొని వెళతాను. ఓ, నా భార్య, నీ భార్య, మేనందరము పాలస్తీనా మీదుగా, స్విట్జర్లాండ్ వెళదాము.”

నేనన్నాను, “వద్దు.”

158 నేను దానికి అనువాదమును కలిగియున్నాను. నేను సోదరుడు వెల్ష్, సోదరుడు, లేక సోదరుడు ఫ్రెడ్‌కు చెప్పాను, “నేను ఉదయమున చెపుతాను, కాని మొదట నా భార్య ఏదైనా చెప్పవలసియున్నది.” మరియు నేను ఆమెను పిలిచినపుడు, ఆమె వెళ్ళుటకు నిరాకరించింది. నేనన్నాను, “అది ఇక్కడ యున్నది.” చూడండి?

159 ఇప్పుడు, ఆ చిన్న తెల్లని పడవ ఆ ఒకే కూటమై యున్నది. ఒకే కూటము కొరకు, నది మీద వెళ్ళుట మంచిదే, ఎక్కడికైనను వెళ్ళుట మంచిదే, అది తెల్లగా మరియు చక్కగా కనబడియున్నప్పటికీ, సముద్రముల గుండా నన్ను ఈ వైపు నుండి, ఆ వైపునకు పిలవటము, అది చాలదు.

160 సోదరుడు ఫ్రెడ్, మరియు ఇక్కడున్న సోదరుడు, దర్శనములో ప్రాతినిధ్యం వహించారు, "ఏదో తమాషా కొరకు, యాత్రికుడిగా వెళ్ళుట." కాని దానిని చేయటము నేను లెక్క చెయ్యలేదు. వారు పడవ మనుషులు కాదని నేను నిరాకరించుచున్నాను, దాని భావము వారు బోధకులు కాదు. కాని నేను ఒక బోధకుడనై యున్నాను.

161 తరువాత, ఆ చిన్న పొడవైన కట్టడములో యున్న ఆహారము. నేను విదేశములకు వెళ్ళలేదు; మరియు ఈ చిన్న కట్టడము నొద్దకు తిరిగి వచ్చాను, మనము జీవించుచున్న ఘడియను చూపించుటకు, పిరమిడ్లు మరియు సమస్తమును గూర్చి, మేము డజన్ల కొలదిగా టేపులను సిద్ధము చేశాము.

162 ఆ కలలను, ఇతర కలలతో సహితము పోల్చి చూడండి. ఇది ఒక దర్శనమై యున్నది. ఇక్కడ ఆహారమున్నది. ఇదే ఆ స్థలము.

163 గమనించండి, తరువాత ఏమి సంభవించింది,. అప్పుడు, వెంటనే, నాల్గవ దర్శనము ముందుకు వచ్చింది, లేక నాల్గవ కల చెప్పబడింది, సోదరుడు పార్నెల్ పైకి వచ్చాడు. ఇక్కడే, ఎక్కడో, అతడున్నాడు. అప్పుడు బిల్లీ ఇక్కడ లేడు. అతడు ఒక ఉద్రేకము గల మనిషి. అతడు బ్లూమింగ్‌టన్ నుండి లేక బెడ్ పోర్డు నుండి వచ్చాడని నేను నమ్ముతాను? [ఒక సోదరుడు "లఫేట్" అని చెప్పుచున్నాడు.—సంపా.] లఫేట్, అక్కడ కూటములను జరిగించుచున్నాడు. మరియు అతడు ఒక కలను కలిగియున్నాడు, అతడు సోదరుడు ఉడ్ దగ్గరకు వచ్చాడు. అతడన్నాడు, "నేను సరిగ్గా దీనిని వెళ్ళనియ్యలేను. నేను తప్పక దానిని చెప్పాలి, తప్పక సోదరుడు బ్రెన్‌హాంకు చెప్పాలి. అది నన్ను బాధించుచున్నది."

164 వాటి మధ్యలో ఒక్క కల లేదు. సరిగ్గా ఒకటి, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు వచ్చినవి.

165 పార్నెల్ సోదరుడు అన్నాడు, "నేను ఒక వింతైన కలను కలిగియున్నాను. నేను అక్కడ ఒక కూటమును కలిగి యుండబోవుచున్నానని, ఒక కల కన్నాను. ఎలాగైనా మరొకటి, ఇక్కడ ఒక నూతన సంఘములో ఒక కూటము వలె యున్నది." అతడన్నాడు, "ఇది క్రొత్త సంఘము." అది ఎలా బయటకు వచ్చింది. మరియు ఆ రెండు సంఘముల మధ్య ఎందుకు సహకారము లేదో అని ఆశ్చర్యపడ్డాడు. మరియు అతడు ఇక్కడ నిలబడియున్నాడు, అతడన్నాడు, "బాగుంది, నేను ఇక్కడ యుండియున్నాను. నేను ఇక్కడ కని పెడతాను, మరియు కూటము అయిపోయే వరకు నేను నిలబడతాను." "ఒక మనిషి గోధుమ రంగు సూటు ధరించి ఒక పుస్తకముతో లోనికి వచ్చాడు. అతడు వ్రాస్తున్నాడని నేను అనుకొన్నాను." అతడు సోదరుడు పార్నెల్‌తో చెప్పాడు, "'ఇది ఒక లోపలి కూటము. అది పెద్దలు మరియు ధర్మకర్తలు కొరకై యున్నది.'" బాగుంది, అతడు ఒక విధము భావించి ముందుకు అడుగు వేశాడు. కాబట్టి అతడు క్రొత్త ఆలయము యొక్క ద్వారము బయటకు వెళ్ళాడు, సంఘము నిర్మించబడియున్నది, లేక కొంత రిపేరు చేయబడి తిరిగి కట్టబడింది. మరియు అతడు బయటకు వెళ్ళినపుడు, అది చెడ్డ వాతావరణమును, చలికాలమును చూపుచున్నది.

మరియు ఈ ప్రజలలో ఎవరికీ దానిని గూర్చి తెలియదు.

166 అతడు ద్వారము బయటకు వెళ్ళినపుడు, పశ్చిమానికి చూస్తూ నేను అక్కడ నిలబడియున్నాను. నేనన్నాను, "పార్నెల్ సోదరుడా, నీవు అడుగు వేయటానికి సంకోచించవద్దు. నీవు తప్పక ఏమి చేయాలో, నేను నిన్ను నడిపిస్తాను."

167 నేను దాని యొక్క అనువాదమును చెప్పలేదని, సోదరుడు పార్నెల్‌తోగాని, మిగిలిన ఏ సోదరులతో గాని చెప్పలేదు. అది ఇప్పుడే యైయున్నది; ఇంకను వారు దానిని మాట్లాడుచున్నప్పుడు చూస్తున్నాను. సోదరుడు పార్నెల్, నేను అక్కడ నుండి ఎంత త్వరగా బయటకు వచ్చేశానో నీవు గమనించావా? నీకు దానిని చెప్పకుండా దాయుటకు, నేను పైకి వెళ్ళాను, సోదరుడు ఉడ్‌కు గాని, మరి ఎవ్వరికీ నేను ఏమియు చెప్పలేదు. దానిని కేవలము విడిచిపెట్టాను, 'కారణమేమనగా, అది ఎటు నడుపుచున్నదో, నేను చూడగోరాను. ఈ మధ్యనే నేను దానిని చెప్పుట విన్నారా, "నేను కలత చెందాను?" అది అదేయై యున్నది.

168 తరువాత, "పార్నెల్ సోదరుడా, ప్రారంభించు అని, నేను అతనితో చెప్పినట్లు, అతడు చెప్పాడు. మరియు మొదటగా నీవు వచ్చే స్థలము, సిప్పోరాగా యుంటుంది." సిప్పోరా, "సిప్పోరా," దాని భావము ఏమనగా అడ్డగీత, లేక ఆగు, లేక అలాటిది. నేనన్నాను, "అక్కడ ఆగవద్దు. తరువాత, ముందుకు వెళ్ళు, అక్కడ నీవు ఒక వృద్ధురాలిని కనుగొంటావు; తరువాత అక్కడ ఆగవద్దు. మరలా ముందుకు వెళ్ళు, నీవు ఒక నిజమైన వృద్ధురాలిని కనుగొంటావు; అక్కడ ఆగవద్దు." సమయమంతటా, నేను మాట్లాడుచున్నాను, మేము మంచుగుండా నడుచుచుంటిమి. నేనన్నాను, "నా భార్యను కనుగొనువరకు వెళ్ళుము. మరియు నీవు నా భార్యను కనుగొన్నప్పుడు, అక్కడ ఆగుము!" మరియు అతడు చూశానన్నాడు, మేము ఆ మంచులో, ఎడారిలో యున్నాము. నేను అదృశ్యమైపోయాను. అతడు వెనక్కు చూశాడు, మరియు ఆమె పంపునుండి నీళ్ళను కొట్టుచున్నది, మరియు ఎవరో ఒక సేవకుడు, పంపు నుండి దూరముగా ఆమెను లాగుచున్నాడు. ఆమె అతనిని గమనించుచున్నది. మరియు అతడు మేల్కొన్నాడు.

169 ఇది నీ కల యొక్క భావమై యున్నది. ఆ రాత్రే, నేను దానిని నీకు చెప్పియుండేవాడిని, కాని నేను దూరముగా తిరిగిపోయాను. అంతమట్టుకు, ఆ సిప్పోరా, ఒక వృద్ధ స్త్రీ, మరియు ఒక నిజమైన వృద్ధ స్త్రీ, అవి సంఘములు. చూడండి? మరియు సిప్పోరా నిజానికి, మోషే యొక్క భార్య, సిప్పోరా, మరియు మేము గమనించాము, నేను అతనితో ఏమన్నానంటే, వాళ్ళు ఎంత వృద్ధులైనా లెక్క కాదు, నీవు వారి యొద్ద ఆగవద్దు. వారు సంఘశాఖలు. వారి యొద్ద ఆగవద్దు. వారు వారి కాలమున జీవించారు. కాని అతడు నా భార్య యొద్దకు వచ్చినపుడు, అది యేసుక్రీస్తు నన్ను పంపియున్న నా సంఘము, ఇది చివరి దినములలో ఇక్కడ యున్నది, "అక్కడ ఆగుము!" మరియు నేను పశ్చిమానికి వెళ్ళాను.

170 తరువాత సహోదరీ, స్టెఫ్ఫీ. ఆమె ఇక్కడ యుండకపోవచ్చు, కారణము ఆమె హాస్పిటల్‌లో యుండియున్నది. ఆ సహోదరి ఎక్కడ యున్నదో నాకు తెలియదు? అవును, ఆమె ఇక్కడే యున్నది. ఆమె సర్జరీకి హాస్పిటల్‌కు వెళ్ళక ముందు, దేవుడు ఆమెకు సహాయము చేయాలని, ఆమెను దీవించాలని, సహోదరి స్టెఫ్ఫీ ప్రార్థన కొరకు మా ఇంటికి వచ్చింది. ఆయన నిశ్చయముగా ఆమెకు సహాయము చేశాడు.

ఆమె అన్నది, "బ్రెన్‌హేం సోదరుడా, నేను ఒక వింతైన కలను కన్నాను."

నేనన్నాను, "అవును?"

171 ఆమె అన్నది, "నేను పశ్చిమాన యున్నట్లు కలగన్నాను." అది ఆరవ కలయై యున్నది. ఆమె అన్నది, "నేను పశ్చిమాన చిన్న కొండలతో యున్న దేశములో యున్నాను. నేను చూడగా ఒక కొండ మీద, ఒక నిజమైన వృద్ధుడు, తెల్లని గడ్డముతో, ముఖమంతా తెల్లని వెంట్రుకలతో పెరిగియున్నాడు. మరియు అతడే ఒక తెల్లని దట్టీని-ఒక వస్త్రమును చుట్టూ ధరించాడు." "మరియు గాలి దానిపై వీచుచున్నది." సహోదరీ స్టెప్పీ, అది నిజమని నేను తలస్తాను. "నేను దగ్గరకు వెళుతూనే యున్నాను. అతడు తూర్పు వైపునకు చూస్తూ, ఒక పర్వతముపై నిలబడ్డాడు." "'ఈ వృద్ధుడు ఎవరని?' నేను ఆశ్చర్యపడ్డాను," అన్నది. ఆమె దగ్గరగా, ఇంకా దగ్గరగా కదిలింది. మరియు ఆమె దగ్గరకు వెళ్ళగానే, అది ఎవరో ఆమె గుర్తించినది. అది అమర్త్యుడైన ఏలీయా ప్రవక్త, అక్కడ నిలబడి తూర్పు వైపు చూస్తున్నాడు.

172 "నేను తప్పక ఆయనను చూడాలి," అని ఆమె అన్నది. ఆమె ఒక అవసరతను కలిగియున్నది. ఆమె కొండ పైకి పరుగెత్తి, అక్కడ సాగిలపడి, ఏలీయా నామములో, అతనితో మాట్లాడింది. ఆమె మాట్లాడినపుడు...ఒక స్వరము విన్నది, "సహోదరీ స్టెప్పీ నీకు ఏమి కావాలి?" అన్నది. మరియు అది నేనే.

173 సహోదరి స్టెప్పీ, నీ కల అక్కడే తిన్నగా నెరవేరియున్నది. కారణము, అది జరిగిన వెంటనే, నేను లూయిస్‌విల్ వెళ్ళాను. ఆమెకు అవసరమైయున్నదేమనగా ప్రార్థన. చూడండి? ఆమె హాస్పిటల్ నొద్ద బాగుపడినది; తూర్పునకు చూస్తూ, పశ్చిమానికి వెళ్ళే సూచన ఏమనగా, నా మంద కొరకు. గమనించండి.

174 నేను లూయిస్‌విల్ వెళ్ళాను. నేను తిరిగి వచ్చినపుడు, నా గేటు మీదుగా, చెట్టు మొద్దులను అక్కడకు త్రోశారు. శ్రీ గోయాన్స్, సిటీ వీధి యొక్క పని జరిగించు అధికారి, ఆ దారిని వేయుచున్నాడు. అతడన్నాడు, "బిల్లీ, ఇక్కడకు రా." "నీవు నీ యొక్క గేటులను, కంచెలను, రాళ్ళ కంచెను ఇక్కడ నుండి తీసివేయాలి."

నేనన్నాను, "మంచిది, అలాగే బిల్." నేనన్నాను, "నేను దానిని చేస్తాను. ఎప్పుడు?"

175 అతడన్నాడు, "నేను నీకు చెపుతాను. అది ఎప్పుడో నేను నీకు చెపుతాను." "వచ్చే సంవత్సరము ప్రారంభములో తిన్నగా, వారు దానిని ప్రారంభిస్తారు."

నేనన్నాను, "మంచిది."

176 కాబట్టి నేను తిరిగి ఇంటిలోనికి వెళ్ళుట ప్రారంభించాను, నా భార్య అన్నది, "నేను వెంటనే కిరాణా కొట్టుకు వెళ్ళాలి." నేను ఆ దారిగుండా వెళ్ళాను. ఒక కుర్రవాడు, అతని పేరు రేమండ్ కింగ్, అతడు పట్టణపు ఇంజనీర్. నేను అతనిని ఎల్లప్పుడు, "బురద చెవి," అని పిలుస్తాను. కారణమేమనగా, మేము చిన్న పిల్లలుగా యున్నప్పుడు కలిసి ఈత వేసేవారము, అప్పుడు అతడు ఒక కుర్రవాడిని చెవి మీద ఒక మట్టి ముద్దతో కొట్టాడు. మరియు మేము ఎల్లప్పుడు అతనిని, "బురద చెవి," అని పిలుస్తాము. నా నుండి క్రింది వీధిలో, సహోదరుడు ఉడ్‌కి, రెండు ఇళ్ళ అవతల అతడు జీవిస్తాడు.

కాబట్టి నేనన్నాను, "మడ్, ఒక్క నిముషము ఇక్కడకు రా."

అతడన్నాడు, "మంచిది, బిల్లీ." అతడు అక్కడకు వచ్చాడు.

నేనన్నాను, "ఆ కొయ్యను నీవు క్రిందకు నెట్టివేశావు."

177 అతడన్నాడు, "బిల్లీ, వారు మొత్తాన్ని లోపలకు తీసుకొనబోవుచున్నారు." "ఈ చెట్లన్నీ, ఈ కంచెలన్నీ, సమస్తమూ, తప్పక తీసివేయవలసి యున్నది."

178 నేనన్నాను, "బాగుంది, నా ఆస్తి, మధ్య వీధిలోనికి వస్తుందని ఇంజనీర్ అన్నాడు."

179 అతడన్నాడు, "కాని వారు దానిని పెంచబోవుచున్నారు, ఎలాగైనా దానిని లోనికి తీసుకొనబోవుచున్నారు." "నాది కూడా," అని అన్నాడు.

180 నేనన్నాను, "మంచిది, సోదరుడు ఉడ్ ఒక రాతి పనివాడు," "దానిని వెనక్కు నెట్టమని ఆయనతో చెపుతాను."

181 అతడన్నాడు, "బిల్లీ దానిని ముట్టుకొనవద్దు. కాంట్రాక్టరే దానిని చేయనిమ్ము. అది వారి వ్యక్తిగతమైనది. కాదా?"

నేనన్నాను, "అవునండి."

అతడన్నాడు, "అతనినే చేయనిమ్ము." "నా భావమేమిటో నీకు తెలుసు."

నేనన్నాను, "అవును."

182 ఒక్కసారి వేగముగా, ప్రక్కకు తిరిగాను, ఏదో దానిని తాకియున్నది. [బ్రెన్‌హాం సోదరుడు తన వ్రేలిని విరిచాడు——సంపా.] నేను ఇంటికి వెళ్ళాను, నా గుహ లోనికి వెళ్ళాను. ఆ పుస్తకాన్ని తీసుకొన్నాను, అది అక్కడ ఉన్నది. అది కాంక్రీటు దిమ్మలు కాదు; అవి రాళ్ళు. నేనన్నాను, "మెడా, బయలుదేరు."

183 తిన్నగా ఆరు కలలు, మరియు తరువాత, ఒక దర్శనము దానికి కప్పు వేసినది. "ఈ సంగతులు నెరవేరినపుడు, పశ్చిమానికి వెళ్ళుము."

184 సోదరుడు నార్‌మన్ ఒక స్థలము కలిగియున్నాడు. నేను ఆయనను పిలిచాను. నేను ఎటు వెళ్ళుచున్నానో నాకు తెలియదు. ఏమి చేయాలో నాకు తెలియదు. నేను సరిగ్గా...నిలబడియున్నాను. ఏమి చేయాలో నాకు తెలియదు. నేను నా గృహమును విడిచి పెట్టుచున్నాను, ఇక నేను అద్దె కట్టవలసిన పనిలేదు. ఒక వారమునకు నాకు వంద డాలర్లు జీతము. మరియు నేను దరిదాపుగా, ఇంటి అద్దె కొరకు వంద డాలర్లు చెల్లించాలి. నేను ప్రేమించబడే సోదరులు మరియు సోదరీల మధ్యనే ఇక ఉంటాను. నేను వెళ్ళుచున్నాను, ఎక్కడికో, ఎందుకో నాకు తెలియదు. ఎందుకో నేను మీకు చెప్పలేను. కాని ఒక్క విషయము నాకు తెలుసు, అదేమనగా, ఆయన చేయమని చెప్పినట్లు వెంబడించుటయే. ఎటు తిరగాలో, ఏమి చేయాలో నాకు తెలియదు. అది నా పని కాదు...

185 ఆయన అబ్రాహాముతో మాట్లాడినప్పుడు, అబ్రాహాము ఆలాగునే భావించాడని నేను నమ్ముతాను. "ఆ నది దాటి బయటకు వెళ్ళు." తన్ను తాను వేరు చేసుకొని, పరవాసిగా సాగుట తప్ప, ఏమి చేయాలో అతనికి తెలియదు. ఏమి చేయాలో నాకు తెలియదు.

186 గత ఆదివారము ఉదయము, నిన్నటి నుండి ఒక వారము ముందు, ఉదయము మూడు గంటల సమయములో, నేను లేచి కొంచెము నీళ్ళు త్రాగాను, అతని గదిలో యోసేపు మీద దుప్పటి ఉంచి, మరలా తిరిగి వచ్చి, విశ్రమించాను. నేను నిద్రపోయాను. నేను నిద్రపోయినపుడు---ఈ చిన్న కలలు వచ్చియున్నవి, ఆలాగున నేను ఏమి చెప్పబోవుచున్నానో, వాటి వెనుకటి వృత్తాంతమును చూస్తాను. నేను యోసేపునకు దుప్పటి కప్పి, వెళ్ళి పడుకొని నిద్రపోయాను. అప్పుడు ఒక కల కన్నాను.

187 నేను ఒక కల కన్నాను, అతడు ఒక గొప్ప పెద్ద వ్యక్తియైనను, ఒక మనిషి నా తండ్రి వలె యున్నాడు. నేను ఒక స్త్రీని చూశాను, నా తల్లి వలె కనబడకపోయినను, ఆమె నా తల్లివలె యున్నది. ఈ మనిషి తన భార్య పట్ల ఎంతో నీచముగా ప్రవర్తించుచున్నాడు. అతడు ఒక ముక్కోణపు కర్రను కలిగియున్నాడు, ఈ చెక్క గోళ్ళ చెయ్యి వలె చేయించాడు. నీకు తెలుసు, ఒక నరికిన కర్ర, ఒక మొద్దులో, నీకు తెలుసా, అది ముక్కోణపు కర్రను తయారు చేసింది. ఆ స్త్రీ పైకి లేచుటకు ప్రయత్నించిన ప్రతిసారి, అతడు ఆమె మెడ పట్టుకొని లాగి, ఆమెను క్రిందకు తన్నుతున్నాడు. అప్పుడు ఆమె అక్కడ పడియుండి, నోరు మూసుకొని ఏడ్చుచున్నది. తరువాత ఆమె పైకి లేచుటకు ప్రారంభించింది. అతడు గర్వముగా అతని రొమ్ము చాసి, చుట్టూ నడుస్తున్నాడు, ఒక పెద్ద వ్యక్తి. మరలా ఆమె పైకి లేచినపుడు, అతడు ఆమెను మెడ పట్టుకొని, ఈ ముక్కోణపు కర్రను తీసుకొని, దానితో ఆమె తలను పగుల గొట్టుచున్నాడు, మళ్ళీ ఆమెను క్రింద పడవేస్తున్నాడు. అతడు ఏదో గొప్ప పని చేసినట్లుగా, తన రొమ్ము చాసి వెనక్కు నడుస్తున్నాడు.

188 నేను దూరములో యుండి దానిని గమనిస్తున్నాను. నేను అనుకొన్నాను, “నేను ఆ మనిషిని అధిగమించలేను. అతడు ఎంతో పెద్దగా యున్నాడు. తరువాత, అతడు నా తండ్రిగా యుండవలసి యున్నాడు, కాని అతడు నా తండ్రి కాదు.” నేనన్నాను, “ఆ స్త్రీని ఆ విధముగా హింసించే పని అతనికి లేదు.” నేను ఒక రకముగా, అతనిని బట్టి కలత చెందాను. కాబట్టి, అప్పుడు, అకస్మాత్తుగా, ఒక్కసారిగా, నాకు తగినంత ధైర్యం వచ్చింది, నేను అతని దగ్గరకు వెళ్ళి, అతని కాలర్ పట్టుకొని, చుట్టూ త్రిప్పాను. నేనన్నాను, “నీకు ఆమెను కొట్టే హక్కు లేదు.” నేను ఆ మాట అన్నప్పుడు, నా కండరాలు పెరిగియున్నవి. నేను ఒక శూరుని వలే కనబడ్డాను. అప్పుడు అతడు నా కండరాలు చూసి, నాకు భయపడ్డాడు. నేనన్నాను, “నీవు మళ్ళీ ఆమెను కొట్టినట్లైతే, ఇక నీవు నాతో పెట్టుకోవాలి.” అప్పుడు అతడు మరలా ఆమెను కొట్టటానికి సంకోచించాడు. అప్పుడు నాకు మెళకువ వచ్చింది.

189 నేను కాసేపు ఆలాగునే పండుకొని, “అది ఏమిటి? అనుకొన్నాను. ఆ స్త్రీని గూర్చి కలగనుట వింతగా యున్నది.” ఒక్క క్షణములో ఆయన అక్కడకు వచ్చాడు. ఆ కల భావము నాకు తెలిసింది.

190 ఆ స్త్రీ ప్రపంచ సంఘమునకు ప్రాతినిధ్యం వహిస్తుంది, ఈ రోజున, ప్రపంచమంతా. నేను ఈ గందరగోళములోనే జన్మించియున్నాను, నేను ఇక్కడ యున్నాను. ఆమె తప్పక ఒక విధముగా, వేశ్యలకు తల్లిగా యున్నది, కాని ఇంకనూ నేను దానిలోనికి జన్మించియున్నాను. ఆమె భర్త, ఆమెను పాలించు సంఘశాఖలై యున్నవి. అతడు కలిగియున్న ముక్కోణపు కర్ర, తప్పుడు పేర్లలో,

త్రిత్వ బాప్తిస్మమై యున్నది. అదేమనగా, ఆమె పైకి లేచే సమయానికి, సంఘము దానిని అంగీకరించుట ప్రారంభించగానే, అతడు ఆమెను క్రిందకు కొట్టి పడవేస్తున్నాడు. అతడు, ఎంతో పెద్దవాడైనందున, నేను చుట్టూ తిరిగి, అతనికి కొంచెము భయపడ్డాను. తరువాత, నేను ఎలాగో, అతనిని ఢీ కొన్నాను, నాకున్న ఆ కండరములు, అవి విశ్వాస కండరములు. అది నన్ను ఆలోచింపజేసింది, "దేవుడు నాకు తోడుగా యున్నట్లైతే, నాకు కండరములను ఇచ్చినట్లైతే, నన్ను ఆమె కొరకు నిలబడనిమ్ము. 'అతడు ఆమెను కొట్టటం ఆపివేస్తాను!'"

191 అది తప్పక పగలు 10 గంటలై యుంటుంది, అప్పుడు నా భార్య గదిలోనికి వచ్చుటకు ప్రయత్నము చేయుచుండగా, అది సంభవించియున్నది. నేను ఆ ఉదయమున ఒక దర్శనములోనికి వెళ్ళాను, ఎలాగైనా, ఇప్పుడు గుర్తున్నది, అది ఒక కల కాదు.

192 అక్కడ దర్శనములు మరియు కలల మధ్య తేడా యున్నది. కలలు నీవు నిద్రపోయినప్పుడు వచ్చేవి. దర్శనములు, నీవు మెళకువగా యుండగా వచ్చేవి. మనము ఆ రీతిగా జన్మించియున్నాము. సాధారణమైన మనిషి, అతడు కల కన్నప్పుడు, అది అతని స్పృహలేని స్థితి. మరియు అతని స్పృహలేని స్థితి అతనికి దూరముగా యున్నది. అతడు అతని స్పృహలో యున్నంత వరకు, అతని జ్ఞానేంద్రియములు చురుకుగా యుంటాయి. ఈ స్పృహయున్న స్థితిలో, నీవు సాధారణముగా యుంటావు; అదే చూచుట, రుచి చూచుట, వాసన చూచుట, వినుట, స్పర్శ. కాని నీవు స్పృహలేని స్థితిలో యున్నప్పుడు, నీవు నిద్రపోతావు, నీవు చూడవు, రుచి చూడవు, స్పృశించవు, వాసన చూడవు, వినవు. కాని నీవు కల కన్నప్పుడు, అక్కడ ఒకటి యున్నది, నీవు తిరిగి ఈ స్పృహ కలిగిన స్థితిలోనికి వస్తావు. అక్కడ ఒక జ్ఞాపకశక్తి యున్నది, అదేమనగా ఎన్నో సంవత్సరముల క్రితము, నీవు కల కన్నది నీకు గుర్తుంటుంది. ఒక సామాన్యుడు ఆ రీతిగా యుంటాడు.

193 కాని ఒక దీర్ఘదర్శి, దేవుడు దానిని ముందుగా నిర్ణయించినపుడు, అది అతనికి దూరముగా యుండదు, అవి అతనికి స్పృహ కలిగిన స్థితి, స్పృహలేని స్థితి రెండూ ఏకముగా కలిసి యుంటాయి. ఒక దీర్ఘదర్శి, నిద్రపోకుండానే దర్శనములో వుంటాడు. అతడు ఇంకనూ అతని యొక్క జ్ఞానేంద్రియములలో యుండి, దానిని చూస్తాడు.

194 మొన్నటి దినమున కొంతమంది వైద్యులకు నేను దానిని వివరిస్తున్నాను. వాళ్ళు లేచి అన్నారు, "అది అమోఘముగా యున్నది. కనీసము మేము దానిని గూర్చి ఊహించలేదు." నేను తరంగముల పరీక్ష గూర్చి మాట్లాడుచున్నప్పుడు, వాళ్ళన్నారు-‐‐అలాటి దానిని వాళ్ళు ఎన్నడూ చూడలేదన్నారు. చూడండి? "బాగుంది," నేనన్నాను, "అక్కడ నీకు ఏదో సంభవిస్తుంది." నేను దానిని చెప్పానని, నేనన్నాను. అతడన్నాడు, "అది అంతే, కచ్చితముగా." చూడండి?

195 రెండు మనస్సాక్షులు, తిన్నగా దగ్గరగా కూర్చొని యుంటాయి. అక్కడ నేను చేయగలిగేది ఏమియు లేదు, ఎవరికంటెను అది నన్ను ఎంతమాత్రము ఎక్కువగా చేయదు. అది సరిగ్గా, దేవుడు ఆ రీతిగా చేసియున్నాడు. నీవు నిద్రపోవు. ఒక నిద్ర వలె, నీవు అక్కడ నిలబడి, *ఈ రీతిగా* బయటకు చూస్తావు.

196 ప్రపంచమంతటా మీరందరూ చూసియున్నారు. నీవు నిద్రలోనికి వెళ్ళవు. వేదిక మీదనే నిలబడి, నేను ప్రజలతో మాట్లాడుచుండగా, నేను దర్శనములోనికి వెళ్ళి తిరిగి వచ్చుటను మీరు చూస్తారు. నేను కారులో మీతో ప్రయాణము చేస్తున్నప్పుడు ఎక్కడైనను, సంభవించబోవు విషయములను గూర్చి నేను మీకు చెపుతాను; అవి ఎన్నడూ తప్పిపోవు, ఎన్నడూ తప్పిపోలేదు. అది ఎప్పుడైనా తప్పిపోవుటను ఎవరైనా చూశారా? [సమాజము “లేదు” అని చెప్పుచున్నది.—సంపా.] లేదండి. అది తప్పిపోలేదు. అది తప్పిపోదు, అది దేవుడై యున్నంత వరకు. గమనించండి, తిన్నగా వేదిక మీద, లక్షల కొలది ప్రజల ముందు, నేను కనీసము మాట్లాడలేని ఇతర భాషలు మాట్లాడు ప్రజల ముందు, అది ఇంకనూ తప్పిపోదు. చూడండి? అది దేవుడై యున్నాడు!

197 ఇప్పుడు, ఈ దర్శనములో, లేక నేను మాట్లాడుచుండగా, నేను ఒక వింతైన దానిని చూశాను.

198 అది నా చిన్న కుమారుడు, యోసేపు నా ప్రక్కన యున్నట్లుగా యున్నది. నేను అతనితో మాట్లాడుచున్నాను. ఇప్పుడు మీరు ఆ దర్శనమును ఎంతో దగ్గరగా గమనించినట్లైతే, ఎందుకు యోసేపు అక్కడ నిలబడియున్నాడో మీరు గమనిస్తారు.

199 నేను చూడగా, అక్కడ ఒక పెద్ద పొద యున్నది. ఈ పొద మీద, ఈ పక్షుల సమూహము యున్నది, అవి చాలా చిన్న పక్షులు, ఒక అర అంగుళము పొడవు, అర అంగుళము ఎత్తుగా యున్నవి. అవి చిన్న మాజీ ప్రముఖులు. వాటి చిన్న రెక్కలు క్రిందకు విరిగిపోయియున్నవి. అక్కడ పై కొమ్మ మీద రెండు లేక మూడు ఉన్నవి, తరువాత కొమ్మ మీద ఆరు లేక ఎనిమిది యున్నవి, మరియు తరువాత కొమ్మ మీద పదిహేను లేక ఇరవై యున్నవి; అవి ఒక పిరమిడ్ ఆకారములో దిగి వస్తున్నవి. ఆ చిన్న పక్షులు, చిన్న వర్తమానికులు, మరియు అవి ఎంతగానో ఓపిక లేనట్లుగా అలసిపోయి యున్నవి. అవి తూర్పు వైపునకు గమనిస్తున్నాయి.

200 నేను ఆరిజోనాలోని టూసాన్‌లో యున్నాను, దర్శనములో, కారణమేమనగా అది ఎక్కడ యున్నదో, నేను తప్పిపోకుండా చూడాలని ఆయన ఎంతో ఉద్దేశించియున్నాడు. నేను ఆ ఎడారిలో నుండి, ఒక పల్లేరు కాయను ఏరుతున్నాను. నేనన్నాను, “ఇప్పుడు ఇది ఒక దర్శనము అని నాకు తెలుసు, మరియు నేను టూసాన్ నొద్ద యున్నానని నాకు తెలుసు. మరియు ఆ చిన్న పక్షులు ఒకదానిని సూచించుచున్నవని నాకు తెలుసు.” అవి తూర్పు వైపునకు చూస్తున్నాయి. మరియు అకస్మాత్తుగా, ఎగిరిపోవలెనని భావనతో, తూర్పు వైపునకు దూరముగా వెళ్ళిపోయినవి.

201 అవి వెళ్ళిపోయిన వెంటనే, ఒక పెద్ద పక్షుల సమూహము వచ్చియున్నది. అవి పావురముల వలె కనబడియున్నవి, పదునైన మొన గలిగిన రెక్కలతో, ఒక విధమైన బూడిద రంగులో యున్నవి, ఈ మొదటి చిన్న వర్తమానికుల కంటే, చిన్న తేలికైన రంగులో యున్నవి. అవి వేగముగా తూర్పు వైపునకు వచ్చుచున్నవి.

202 అవి నా దృష్టి నుండి అదృశ్యమైపోగానే, నేను తిరిగి పశ్చిమము వైపు చూశాను, మరియు అది అక్కడ సంభవించియున్నది. అక్కడ ఒక పెద్ద ప్రేలుడు సంభవించి, అది నిజానికి మొత్తం భూమిని కదిలించివేసింది.

203 ఇప్పుడు, దీనిని తప్పిపోవద్దు. టేపులను వినుచున్న మీరు దీనిని సరిగ్గా నిశ్చయముగా పొందండి.

204 మొదట ఒక ప్రేలుడు. విమానములు శబ్దమును తాకినపుడు, ఆ శబ్దము తిరిగి భూమి మీదకు వస్తుంది, అది ఒక శబ్ద అవరోధము వినిపించింది, అదే విమానములు శబ్దమును తాకినపుడు అని మీరు పిలుస్తారు. అది సమస్తమును కుదిపివేసి, గర్జించింది. అప్పుడు, అది ఒక గొప్ప ఉరుము చప్పట్లు వలె, మెరుపుల వలె యున్నది; నేను మెరుపులను చూడలేదు. ఒక పెద్ద ప్రేలుడు, అది నా నుండి దక్షిణానికి, మెక్సికో వైపుకు ముందుకు వెళ్ళింది.

205 కాని, అది భూమిని కంపించి వేసింది. అది జరిగినపుడు, నేను ఇంకనూ పశ్చిమానికి చూస్తున్నాను. నిత్యత్వము వైపు చూస్తున్నాను, అప్పుడు ఒక సమూహము ఏదో వచ్చుచున్నది. అది చిన్న చుక్కల వలె నాకు కనబడుచున్నవి. అవి ఐదు కంటె తక్కువ కాదు; మరియు ఏడు కంటే ఎక్కువ కాదు. కాని అవి ఈ వచ్చుచున్న వర్తమానికుల వలె, ఒక పిరమిడ్ ఆకారములో యున్నవి. అది సంభవించగానే, సర్వశక్తుడైన దేవుని శక్తి వారిని కలుసుకొనుటకు నన్ను లేపింది.

206 నేను దానిని చూడగలను. అది ఎన్నడూ నన్ను విడిచిపెట్టలేదు. ఇప్పటికి ఎనిమిది రోజులైనది, ఇంకనూ నేను దానిని మర్చిపోలేకపోయాను. ఆ రీతిగా ఏదీ, నన్ను ఎన్నడూ బాధించి యుండలేదు. నా కుటుంబము మీకు దానిని చెపుతుంది.

207 నేను ఆ దూతలను చూడగలను, వెనుకకు రెక్కలు కలిగియున్నవి, శబ్ద వేగము కంటే, ఎక్కువగా ప్రయాణము చేస్తున్నాయి. ఒక రెప్పపాటులో, ఇంకా తక్కువ సమయములో, అవి నిత్యత్వము నుండి వస్తున్నాయి. తగినంతగా రెప్ప వేసే సమయము కూడా కాదు, ఒక తళుక్కుమనే సమయములో, అవి అక్కడ వున్నవి. నాకు వాటిని లెక్కవేసే సమయము లేదు. సరిగ్గా చూచుటకంటే, ఎంతమాత్రమూ నాకు సమయము లేదు. గొప్ప శక్తివంతమైన, బలమైన దూతలు, హిమమంత తెల్లగా వున్నవి; తలలను, రెక్కలను వాల్చియున్నవి. అవి అక్కడ యున్నవి, "అయ్యో, అయ్యో!" అది జరిగినపుడు, ఈ పిరమిడ్ సమూహపు దూతలలోనికి నేను కొనిపోబడ్డాను.

208 నేననుకొన్నాను, "ఇప్పుడు, ఇది అంతే." నేను అంతటా లెక్కించబడ్డాను. మరియు నేనన్నాను, "ఓ, అయ్యో! దీని భావమేమనగా, అక్కడ ఒక ప్రేలుడు సంభవించి, నన్ను చంపివేస్తుంది. ఇప్పుడు నేను నా మార్గము యొక్క అంతములో యున్నాను. ఈ దర్శనము విడిచినపుడు, నా ప్రజలకు నేను తప్పక చెప్పకూడదు. దీనిని గూర్చి వాళ్ళకు తెలియటము నాకు ఇష్టము లేదు. కాని, పరలోకపు తండ్రి నన్ను తెలుసుకోనిచ్చాడు, అదేమనగా నా సమయము ముగించబడింది. మరియు నా కుటుంబమునకు నేను చెప్పను, అలాగైతే వాళ్ళు నన్ను గూర్చి కలతపడతారు, 'కారణమేమనగా, అతడు వెళ్ళిపోవటానికి నియమించబడ్డాడు.' ఈ దూతలు నా కొరకు వచ్చినవి, మరియు అతి త్వరలోనే, నేను ఒక విధమైన ప్రేలుడులో చనిపోతాను."

209 తరువాత అది నా యొద్దకు వచ్చింది, నేను ఆ సమూహములో యుండగా, "లేదు, అది అది కాదు. అది నిన్ను చంపినట్లైతే, అది యోసేపును చంపియుండేది." మరియు యోసేపు నన్ను పిలచుటను నేను వినగలను.

210 బాగుంది, నేను మరలా తిరిగి, ఇలా అనుకొన్నాను, "ప్రభువైన దేవా, ఈ దర్శనము యొక్క భావమేమిటి?" అని నేను ఆశ్చర్యపడ్డాను.

211 అప్పుడు, అది నా యొద్దకు వచ్చింది (ఒక స్వరము కాదు,) సరిగ్గా నా యొద్దకు వచ్చింది. "ఓ! అవి ప్రభువు యొక్క దూతలు, నాకు క్రొత్త పనిని ఇచ్చుటకు వచ్చుచున్నవి." నేను దానిని ఆలోచించినపుడు, నా చేతులను పైకెత్తి, "ఓ, ప్రభువైన యేసు, నన్ను ఏమి చేయమంటావు?" అని అన్నాను. ఆ దర్శనము నన్ను విడిచిపెట్టింది. దరిదాపుగా, ఒక గంట నాకు స్పృహలేదు.

212 ఇప్పుడు, ప్రభువు యొక్క దీవెనలు అనగా ఏమిటో మీకు తెలుసు. కాని, దేవుని యొక్క శక్తి, మొత్తానికి భిన్నమైయున్నది, అదే కొన్ని స్థలములలో వారిలోయున్న ప్రభువు యొక్క శక్తి. ఒక దర్శనమునకు ముందు, ఎన్నో, ఎన్నోసార్లు నేను దానిని స్పృశించాను, కాని ఆ రీతిగా ఎన్నడూ స్పృశించలేదు. అది ఒక గౌరవమైన భయముగా అది స్పృశిస్తుంది. ఆయన సన్నిధిలో, ఆ జీవుల మధ్యలో, నేను ఎంతో భయపడి, చివరకు చచ్చుబడిపోయాను.

213 పౌలు వలె, నేను సత్యమును చెపుతాను, "నేను అబద్ధమాడను." అలాటి దానిని గూర్చి, నేను ఏదైనా తప్పు చెప్పానని, నీవు ఎన్నడూ నన్ను పట్టుకొనలేవు. ఏదో సంభవించుటకు సమయమైయున్నది.

214 తరువాత, కొద్ది సమయానికి, నేనన్నాను, "ప్రభువైన యేసు, నేను చంపబడబోవుచున్నట్లైతే, నన్ను తెలుసుకొననిమ్ము, ఆ ప్రకారము నేను ప్రజలకు దీనిని గూర్చి చెప్పను. కాని అది ఇంకా ఏదైనాయైతే, నన్ను తెలుసుకొననిమ్ము." కాని, ఏమీ జవాబు రాలేదు.

215 ఆత్మ నన్ను విడిచిపెట్టిన తరువాత, దరిదాపు ఒక అరగంట అని నేను ఊహిస్తాను, లేక ఎక్కువ కావచ్చు, నేనన్నాను, "ప్రభువా, అది ఆలాగున యైయున్నట్లైతే, అప్పుడు, నేను చంపబడబోవుచున్నాను. మరియు భూమి మీద నీవు నాతో నీ పని ముగించావు, ఇప్పుడు నేను గృహమునకు తీసుకొని వెళ్ళబడబోవుచున్నాను; అది అలాగైతే, అది మంచిది. అది బాగుంది. కాబట్టి," నేనన్నాను, "అది ఆలాగైయున్నట్లైతే, నన్ను తెలుసుకొననిమ్ము. మరలా నీ శక్తిని నా పైకి పంపుము, అప్పుడు, నా ప్రజలకు మరి ఎవ్వరికీ దానిని గూర్చి ఏమియు చెప్పకూడదని నేను తెలుసుకొంటాను, కారణము ఏమనగా నీవు నన్ను పట్టుకొని వెళ్ళటానికి వచ్చే సమయము నియమించబడింది." మరియు ఏమియు సంభవించలేదు. నేను మరికొంచెము సేపు కనిపెట్టాను.

216 అప్పుడు నేనన్నాను, "ప్రభువైన యేసు, దాని భావము అది కానియెడల, మరియు నేను ఏదో చేయాలని నీవు కోరిన యెడల, అది నాకు తరువాత బయలుపర్చబడుతుంది, అప్పుడు నీ శక్తిని పంపుము." అది దరిదాపుగా నన్ను గదిలో నుండి తీసుకొని వెళ్ళింది.

217 అప్పుడు నేను చూచుకొనగా, నేను గదిలో ఒక మూలన యున్నాను, ఎక్కడో, నా భార్య మాట విన్నాను, తలుపును కదిలించుటకు ప్రయత్నము చేయుచున్నది. పడక గదిలోని తలుపు మూయబడింది. నా బైబిలు తెరువబడియుంది, నేను చదువుచున్నాను, నాకు తెలియదు, అది రోమా 9వ అధ్యాయము, చివర అని అనుకొంటాను:

*...ఇదిగో నేను అడ్డురాతిని అడ్డుబండను సీయోనులో స్థాపించుచున్నాను; ఆయనయందు విశ్వాసముంచు వాడు సిగ్గు పరచబడడు.*

218 నేననుకొన్నాను, “నేను దానిని చదువుచున్నాను, అది వింతగా యున్నది.” నా గదిలో మూలన ఆత్మ ఇంకనూ నన్ను పట్టుకొని యున్నది! నేను బైబిలు మూసి నిలబడ్డాను.

219 నేను కిటికీ దగ్గరకు వెళ్ళాను. అది పగలు పది గంటలైంది లేక ఇంకా ఎక్కువైంది. నేను నా చేతులను పైకెత్తి, ఇలా అన్నాను, “ప్రభువైన దేవా, నాకు అర్థమగుట లేదు. ఇది నాకు ఒక వింతైన దినముగా యున్నది. దరిదాపుగా, నాకు ఏమియు తెలియదు.”

220 నేనన్నాను, “ప్రభువా, దాని భావమేమిటి? అది నీవైతే, మళ్ళీ నన్ను దానిని చదువనిమ్ము.” ఇప్పుడది, వయస్సురాని బాలుడివలె వినబడుతుంది. నా బైబిలును తీసుకొన్నాను, దానిని తెరిచాను. అది అదే స్థలములో, మరలా అక్కడ యున్నది. పౌలు యూదులతో చెప్పుచున్నాడు. అతడు చెప్పేది ఏమిటంటే, విశ్వాసము ద్వారా మనము దానిని నమ్ముచుండగా, యూదులు దానిని క్రియల ద్వారా అంగీకరిస్తున్నారని, రోమీయులకు చెపుతున్నాడు.

221 బాగుంది, ఇది ఒక అమోఘమైన సమయమైయున్నది, అప్పటి నుండి. ఇప్పుడు నేను ఎక్కడ నిలబడ్డానో మీరు చూడండి. ఏమి సంభవించుచున్నదో నాకు తెలియదు. ఏమి చెప్పాలో నాకు తెలియదు.

222 కాని ఇప్పటి నుండి, వచ్చే పదిహేను, ఇరవై నిముషములలో, ఇక్కడ నన్ను ఒక విషయమును చెప్పనివ్వండి. గుర్తుంచుకోండి, ఒక్కసారి కూడా ఈ దర్శనములు ఎన్నడూ తప్పిపోలేదు. మీరు గమనించినట్లైతే, ఒక్క క్షణము నేను ఒక లేఖనమును తీసుకొనబోవుచున్నాను, ప్రకటన 10వ అధ్యాయము. ఇప్పుడు నన్ను దీనిని చెప్పనియ్యండి. ఒక దర్శనము లేఖనానుసారముగా యున్నట్లైతే అది లేఖనానుసారముగా మాత్రమే అనువదించబడుతుంది. అలాగైతే, మీరు దీనిని ఏకముగా ఉంచండి.

223 ఇప్పుడు, ఇక్కడ హాజరైన మీరు, బయట టేపులను వినుచున్నవారు, నిశ్చయముగా దీనిని నేను చెప్పినట్లుగా చెప్పండి, 'ఎందుకంటే ఇది ఎంతో తేలికగా తప్పుగా అపార్థము చేయబడుతుంది.

224 మీరు తొందరలో యున్నారా? [సమాజము, “లేదు” అని చెప్పుచున్నది.—సంపా.] మంచిది. మీరు ఎంతో చక్కగా, నెమ్మదిగా యున్నందుకు, నేను మిమ్మును అభినందించుచున్నాను.

ఇప్పుడు, “ఏడవ దూత...”

225 ఇప్పుడు, అయ్యలారా (నేను దీనికి పేరు పెట్టినట్లుగా,) అంతమునకు సూచన ఇదియేనా? మనము ఎక్కడ జీవిస్తున్నాము? ఇది దినములో ఏ సమయము? రాత్రిగుండా అలసిపోయిన వాడు, కుస్తీ పట్టినట్లుగా, పగలు అవుతుందా అని అతడు గడియారమును త్రిప్పి సమయము చూసినట్లుగా, నా ప్రార్థన యేమనగా, “దేవా, మమ్మును వెలుగునకు త్రిప్పుము.”

226 నేను ఒక భయంకరమైన స్థలములో నిలబడియున్నాను, మీరు దానిని ఎరిగినట్లైతే. గుర్తుంచుకోండి, ప్రభువు నామములో నేను మీకు చెప్పుచున్నాను, నేను మీకు సత్యము చెప్పాను, మరియు ఏదో సంభవించుటకు సమయమైయున్నది.

227 నాకు తెలియదు. ఇప్పుడు, టేపును వినుచున్న మీరు, దానిని పొందండి. నాకు తెలియదు. నేను ప్రయత్నించబోవుచున్నాను. నేను నిన్న నా గుహలో కూర్చొనియుండగా, ఏది నా యొద్దకు వచ్చింది, ఇది సత్యమై యున్నదని నేను చెప్పను; నేను నేల మీద నడుస్తుండగా, అది ఏదో నా హృదయములో కదులుచున్నది.

228 మేము ఒకరినొకరము వేరవక ముందు, నేను చార్లీతో వేటకు వెళ్ళి, ఒక దినమున కొంత సమయమును గడిపి రావలసియున్నది.

229 దానిని నన్ను చెప్పనీయండి, కారణమేమనగా, నేను పశ్చిమానికి వెళ్ళుచున్నాను, నేను ఆలయమును విడిచిపెట్టుటలేదు. ఇది ప్రభువైన దేవుడు నాకిచ్చిన సంఘమై యున్నది. ఇక్కడే నా ప్రధాన కార్యాలయమున్నది. ఇక్కడే నేను యుండేది. నా దర్శనము ద్వారా ఇవ్వబడిన ఆజ్ఞకు విధేయత చూపుచు నేను కేవలము వెళ్ళుచున్నాను. నా కుమారుడు బిల్లీపాల్, నా సెక్రటరీగానే మిగిలియుంటాడు. నా కార్యాలయము ఇక్కడే ఆలయమునొద్ద యుంటుంది. దేవుని సహాయమును బట్టి, ఏడు ముద్రలు బోధించబడుట ముగించబడింది. మరియు నేను తయారు చేసే టేపులు, మరి ఏదైనను, ఇక్కడే తిన్నగా సంఘము నొద్ద తయారు చేయబడతాయి. ఇక్కడే నేను ఎరిగియున్నంతవరకు, ప్రపంచములోని ఏ స్థలములో కంటెను, నేను ఈ స్థలములో ఎక్కువ స్వేచ్ఛతో నేను బోధించగలను, కారణము ఏమనగా, ఇక్కడ యున్న ఒక గుంపు ప్రజలు, ఆకలితో దానిని పట్టుకొనియున్నారు. ఇది నాకు గృహము వలె యుంటుంది. ఇదే ఆ స్థలము. మీరు గమనించినట్లైతే, ఆహారము ఎక్కడ యున్నదో కలలు దానినే మాట్లాడినవి, చూడండి.

230 కాని ఇప్పుడు, భవిష్యత్తులో ఏమి యుంచబడియున్నదో నాకు తెలియదు, కాని భవిష్యత్తును ఎవరు పట్టుకొని యున్నారో నాకు తెలుసు. అదే ముఖ్యమైన సంగతి.

231 ఇప్పుడు, దేవా, నాది తప్పుయై యున్నట్లైతే నన్ను క్షమించండి, అప్పుడు నీ చిత్తము కానిది, ఏదైనా నా నోటిని మూసివేయుము. ప్రభువా, నేను కేవలము ఒప్పించబడిన కారణమును బట్టే, నేను దానిని చేయుచున్నాను. ప్రజలు దానిని గ్రహించుదురుగాక; కేవలము ఆకట్టుకొనబడ్డారు.

232 దాని అనువాదము వెంటనే రాని కారణము ఏమనగా, అది దేవుని యొక్క సార్వభౌమాధికారమై యున్నది, కారణమేమనగా, అది బైబిలులో ఇక్కడ నా కొరకు వ్రాయబడినదని నేను నమ్ముతాను. తరువాత అది లేఖనమై యున్నట్లైతే, అప్పుడు లేఖనము మాత్రమే దానిని అనువదించగలదు. అది నిజమై యున్నట్లైతే, సోదరుడా, సోదరీ, మిమ్మును భయపెట్టుట, నా భావము కాదు, కాని మనము చాలా జాగ్రత్తగా యుండుట మంచిది. ఏదో సంభవించుటకు నిశ్చయమై యున్నది. నేను దీనిని భయముతో మరియు గౌరవముగా చెప్పుచున్నాను. నేను

ఇక్కడ నిలబడతానని మీరు అనుకొంటారా...మరియు ప్రజలైన మీరు, ఆయన ప్రవక్తగా సహితము నాయందు విశ్వాసముంచారు; నేను అదియై యున్నానని చెప్పుకోను.

233 ఇది నా భావోద్వేగమై యున్నది. గత సంవత్సరము, నేనన్నాను, "నేను చూసినది ఎలాగైనా, ఒక్కటి మాత్రమే, అదేమనగా ఈ దేశములో, దేశములలో ఉజ్జీవము సమాప్తమైనది." నేను ఒక సువార్తికుని యాత్ర చేశాను. మీలో అనేకమంది నాతో వచ్చారు. ఓ, అది మంచిదే. మనము గొప్ప సమయములను కలిగియున్నాము, చక్కని కూటములు, గొప్ప సమూహములు, కాని అది ఆ స్థానమును తాకలేదు.

234 ఈ సంవత్సరము, నేను ఒక సువార్తీకరణ యాత్రను తీసుకొంటాను. నేను దానిని ప్రారంభించగానే, నేను ఆఫ్రికా, ఇండియా, ప్రపంచమంతా వెళ్ళబోవుచున్నాను, నేను చేయగలిగినట్లైతే, మరొక సువార్తీకరణ యాత్ర.

235 అది పని చేయని యెడల, నేను నీళ్ళు కాని ఆహారము కాని తీసుకొనను, మరియు నేను అదిగో ఆ ఎత్తైన పర్వతములను ఎక్కి, దేవుడు ఏదో మార్గములో నాకు జవాబు ఇచ్చేవరకు, నేను అక్కడే నిలిచియుంటాను. నేను ఈ విధముగా జీవించలేను. నేను సరిగ్గా ముందుకు వెళ్ళలేను.

236 ఇది దానికి ఇక్కడ జవాబు కావచ్చు. నాకు తెలియదు. "ఆయన నన్ను మార్చు వరకు," మూడు వారముల క్రితము వచ్చిన దర్శనము మీకు గుర్తున్నదా, "సూర్యునిలో నిలబడి, ప్రజలకు బోధించుచున్నాను?" మీరందరూ గత ఆదివారము ఇక్కడ యున్నారు. అనేక ఆదివారములు, ఇక్కడ టేపులు తయారు చేయబడినపుడు, వాటిని పొందు మీరు, ఈ సంగతులను మీరు గ్రహిస్తారు. కారణమేమనగా, నేను ఈ స్థలములను తాకుచుండగా, మీరు దానిని గమనించండి. చెప్పబడిన ప్రతీ చిన్న విషయము సహితము, దీనిలోనికి తిన్నగా మాదిరి చేస్తుంది, కాబట్టి అది తప్పక దాని యొక్క అనువాదమై యుంటుంది. నాకు తెలియదు. అందుకే నేను చెప్పుచున్నాను, "అయ్యలారా, ఇది అదియేనా?"

237 ప్రకటన 10లోని "ఏడవ దూత," ప్రకటన 3:14 యొక్క, ఏడవ దూత వర్తమానికుడై యున్నాడు. గుర్తుంచుకోండి. ఇప్పుడు నన్ను చదువనివ్వండి. నేను ఎక్కడ చదువగలనో చూడండి. ఇప్పుడు, ఇది ఏడవ దూతయై యున్నాడు.

> *యేడవ దూత పలుకు దినములలో* (7వ వచనము), *అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.*

238 ఇప్పుడు, గమనించండి, ఇది ఒక దూతయై యున్నాడు. ఇది ఏడవ సంఘకాలము యొక్క దూతయై యున్నాడు, కారణమేమనగా, అది ఏడవ సంఘ యుగము యొక్క "ఏడవ దూత," అని ఇక్కడ చెప్పబడింది. దానిని కనుగొంటే, ఆ దూత ఎక్కడ యున్నాడో మీరు చూడగోరినట్లైతే, అది ప్రకటన 3:14 యై యున్నది, "అది లవొదికయ సంఘకాలపు దూత."

239 ఇప్పుడు, అది అక్కడ చెప్పబడినప్పుడు మీరు గుర్తుంచుకోండి, దూతలు మరియు సంఘకాలములు. మరియు ఇప్పుడు, దీనిలో, అది తిన్నగా ఇప్పుడు మనము మాట్లాడబోవుచున్న ఏడు ముద్రలతో పొందికగా యుంటుంది.

మనము మాట్లాడుటకు ప్రయత్నించుచున్న ఏడు ముద్రలు, ఈ సమయమునకు వచ్చినపుడు, అవి వ్రాయబడిన ఏడు ముద్రలైయున్నవి. ఈ ఏడు ముద్రలు, మీరు ఎరిగియున్నట్లుగా, అది ఏడు సంఘకాలములకు, ఏడు దూతల యొక్క ప్రత్యక్షపర్చబడుటయై యున్నది; కాని అక్కడ మరొక ఏడు ముద్రలు, గ్రంథము వెనుక యున్నవి, అది బైబిలుకు బయట యున్నది. గమనించండి. ఒక్క క్షణములో మనము దానిలోనికి వెళదాము.

240 ఇప్పుడు, నేను దీనిని ప్రారంభించకముందు, మీరు అలసిపోయారా? మీరు నిలబడి, మీ స్థానములను మార్చుకొంటారా? [సమాజము "లేదు" అని చెప్పుచున్నది.—సంపా.] ఇప్పుడు, జాగ్రత్తగా వినండి.

241 ప్రకటన 10:7 యొక్క దూత, ఏడవ సంఘకాల వర్తమానికుడై యున్నాడు. చూడండి? ఇప్పుడు గమనించండి. "దినములలో..." ఇప్పుడు ఇక్కడ గమనించండి:

> *యేడవ దూత పలుకు దినములలో, అతడు బూర ఊదబోవుచుండగా, దేవుని మర్మము సమాప్తమగును...*

242 ఇప్పుడు, వర్తమానికుడు, బూర ఊదుట, ఇక్కడ ఏడవ దూత, లవొదికయ సంఘమునకు బూర ఊదుతున్నాడు. గమనించండి, ఆయన వంటి వర్తమానము. అది మొదటి దూతకు ఇవ్వబడలేదు; రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరుగురు వరకు ఇవ్వబడలేదు. కాని ఈ ఏడవ దూత ఈ రకమైన వర్తమానమును కలిగియున్నాడు. అది ఏమైయున్నది? ఈ రకమైన అతని వర్తమానమును గమనించండి, "గ్రంథములో వ్రాయబడిన మర్మములను పూర్తిచేయుటయైయున్నది." విడిగా మిగిలియున్న చివరలను, ఆ మర్మములన్నిటిని, ఈ ఏడవ దూత, ఈ సంఘశాఖలు మరియు సంస్థల ద్వారా విడిచిపెట్టబడిన వాటన్నిటిని చుట్టివేయుచున్నాడు. ఏడవ దూత వాటన్నిటిని ప్రోగుచేసి, సంపూర్ణమైన మర్మమును పూర్తిచేయును. అదే బైబిలు చెప్పియున్నది, "వ్రాయబడియున్న గ్రంథము యొక్క మర్మమును ముగించును."

243 మీరు ఇప్పుడు వీటిని వ్రాసుకొనగోరియున్నట్లైతే, ఈ మర్మములలో కొన్నిటిని గమనించండి. మొదటిగా, మత్తయి 13వ అధ్యాయములో స్కోఫీల్డ్ ఏమి చెపుతున్నాడో నేను తీసుకొంటాను. మీకు స్కోఫీల్డ్ బైబిలు లేకపోయినట్లైతే, వీటిలో కొన్నిటిని మీరు వ్రాసుకొనగోరియున్నట్లైతే, ఈ మర్మములలో కొన్నిటిని గూర్చి, అతడు ఏమి తలంచియున్నాడో మీరు చదువవచ్చు. ఇప్పుడు 11వ వచనములో,

> *ఆయన వారితో ఇట్లనెను, పరలోక రాజ్య మర్మములు ఎరుగుట మీకు (ఆయన శిష్యులకు) అనుగ్రహింపబడియున్నది గాని వారికి అనుగ్రహింపబడలేదు.*

244 మర్మములు, ఇక్కడ, "మర్మము." ఒక మర్మము అనగా లేఖనము, ఇదివరకు దాచబడిన సత్యము, ఇప్పుడు దైవికముగా బయలుపర్చబడియున్నది. కాని (అది) ఒక ప్రత్యక్షత కాకుండా, ఇంకను ఒక సహజాతీతమైన పదార్థము అక్కడ దాగియున్నది. అతిగొప్ప మర్మములు మరియు గొప్ప మర్మములనగా:

245 నంబరు ఒకటి, పరలోక రాజ్యపు మర్మము. దానిని గూర్చియే ఇప్పుడు మనము మాట్లాడుచున్నాము. 13, మత్తయి 13:3 నుండి 50వ వచనము వరకు.

246 రెండవ మర్మము ఈ యుగములో ఇశ్రాయేలు యొక్క గ్రుడ్డితనము. రోమా 11:25లో, దాని సందర్భము.

247 మూడవ మర్మము, ఈ యుగములోని అంత్యకాలము నొద్ద, సజీవులైన పరిశుద్ధులు రూపాంతరము చెందుటను గూర్చిన మర్మము. మొదటి కొరింథీ 15వ అధ్యాయము, ఇంకా థెస్సలోనీకయులకు 4:14-17.

248 నాల్గవ మర్మము, క్రొత్త నిబంధన సంఘము, యూదులు మరియు అన్యులు కలిపి, ఒకే సంఘముగా యుండుట. ఎఫెసీ 3:1-11, రోమా 16:25, ఇంకా ఎఫెసీ 6:19, కొలస్సీ 4:3.

249 ఐదవ మర్మము, సంఘము క్రీస్తు యొక్క వధువుగా యుండుట. ఎఫెసీ 5:28-32.

250 ఆరవ మర్మము, సజీవుడైన క్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఒకేరీతిగా యున్నాడు. గలతీ 2:20, హెబ్రీ 13:8, అనేక స్థలములలో ఆ రీతిగా యున్నది.

251 ఏడవ మర్మము, క్రీస్తే దైవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరాకారముగా యున్నది, ఆయనలోనే దైవిక జ్ఞానమంతయు యున్నది.

మరియు దైవత్వము మానవునికి పునరుద్ధరించబడినది.

252 తొమ్మిదవ మర్మము, రెండవ థెస్సలోనీకయలో కనబడే ధర్మవిరోధ సంబంధమైన మర్మము.

253 పదవ మర్మము, ప్రకటన 1:20లోని ఏడు నక్షత్రములను గూర్చిన మర్మము. మనము ఇప్పుడే దాని గుండా వెళ్ళియున్నాము, "ఏడు సంఘముల యొక్క ఏడు నక్షత్రములు, ఏడుగురు వర్తమానికులు."

254 పదకొండవ మర్మము, మహా బబులోనును గూర్చిన మర్మము, అదే వేశ్య. ప్రకటన 17:5-7.

255 మరికొన్ని మర్మములు, ఈ దూత తప్పక చుట్టి వేయవలెను, "మర్మములన్నీ," దేవుని యొక్క మర్మములన్నీ.

మరియు ఇతర మర్మములు:

256 కాని నన్ను నేను సూచించుకొంటూగాక, ప్రభువు యొక్క దూతను సూచిస్తూ, నేను దీనిని గౌరవముగా చెప్పవచ్చునా.

257 సర్పము యొక్క సంతానము, సంవత్సరములన్నిటి గుండా, ఒక దాచబడిన మర్మమైయున్నది.

258 కృప, తిన్నగా చేయబడింది; అపకీర్తి కాదు, కాని నిజమైన, యథార్థమైన కృప.

259 నిత్యమైన, మండుచున్న ఒక నరకము అనునది అక్కడలేదు. నీవు అక్కడ కోట్ల సంవత్సరములు కాలుట అనునది లేదు. కాని, నిత్యమైన దేదైనా, దానికి ఎన్నడూ ఒక ఆరంభము లేదు; మరియు నరకము సృజించబడియున్నది.

ఈ మర్మములన్నియూ!

260 ఏ విధమైన అనుభూతి లేకుండా పొందే, పరిశుద్ధాత్మ బాప్తిస్మము యొక్క మర్మము, కాని క్రీస్తే వ్యక్తిగా, ఆయన చేసిన అవే కార్యములను నీలో చేయుట.

261 నీటి బాప్తిస్మము యొక్క మర్మము. అక్కడ అతివాదులైన త్రిత్వ వాదులు, దానిని, "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ" బిరుదులలోనికి తెచ్చారు. మరియు దైవత్వము యొక్క మర్మము, "యేసుక్రీస్తు," నామములో నెరవేరుట, ప్రకటన గ్రంథము ప్రకారము, సంఘము ఈ సమయములో దానిని స్వీకరించవలసి యున్నది.

అక్కడ మరికొన్ని మర్మములున్నవి.

262 అగ్ని స్తంభము తిరిగి వచ్చుట. ఆమేన్! అదే కార్యము జరగవలసియున్నది, మరియు మనము దానిని చూస్తాము.

ఓ, ఎలా ఆ మర్మములను మనము చెప్పుకొంటూ వెళ్ళగలమో!

263 ఇశ్రాయేలు ప్రజలను నడిపించిన, అదే అగ్ని స్తంభమును మనము చూస్తున్నాము, అదే దమస్కు మార్గములో సౌలును క్రింద పడవేసింది! అదే వ్యక్తి, అదే శక్తితో, అవే కార్యములను చేస్తూ, అదే వాక్యమును బయలుపర్చుచూ వస్తున్నాడు, బైబిలులోని మాట మాటతో నిలబడుచున్నాడు!

264 బూర ఊదుట అనగా భావము, "సువార్త" బూర. బైబిలులో సువార్త బూర ఊదుట అనగా భావము, "లేఖనానుసారమైన యుద్ధమునకు సిద్ధపడుట." దీనిని మీరు వ్రాసుకొనుచున్నారా? లేఖనానుసారమైన యుద్ధము!

265 పౌలు అన్నాడు, మీరు దీనిని వ్రాసుకొనగోరినట్లైతే, మొదటి కొరింథీ 14:8. పౌలు అన్నాడు, "బూర స్పష్టము కాని ధ్వనిని ఇచ్చునప్పుడు, దేనికొరకు సిద్ధపడాలో ఒక మనిషి ఎలా తెలుసుకొంటాడు?" అది లేఖనానుసారమైన ధ్వనిని ఇవ్వని యెడల, ఒక రుజువుచేయబడిన, ఒక రుజువు చేయబడిన వాక్యమును ప్రత్యక్షపర్చనట్లైతే, మనము అంతములో యున్నామని ఎలా మనము తెలుసుకొనగలము?

266 యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడని వారు నమ్ముచూ ఇంకా ఆయన అద్భుతములను, సూచక క్రియలను, ఎలా నిరాకరిస్తారు, సంపూర్ణమైన సహజ పరిమాణములో, దీని ద్వారా సంఘమంతయు ఆయనను నమ్మియున్నది, అలాగు కానియెడల మనము సిద్ధపడవలెనని ఎలా తెలుసుకొంటాము?

267 ఎవరో వచ్చి ఒక పటములో దానినంతయూ గీచియున్నారు; మరియు మరొకరు వచ్చి, మరొక *దానిని, దీనికి* వ్యతిరేకముగా అంతా గీచియున్నారు. మరొకరు ముందుకు వచ్చి, *దాని* వెనుక, ఇది అంతేనని చెప్పాడు. మరియు ఇతరులు కొన్ని పుస్తకములు వ్రాశారు.

268 కాని, దేవుడు తన పునరుత్థాన శక్తితో లోనికి వస్తాడు! అప్పుడు దానికి వ్యతిరేకముగా ఎవరు మాట్లాడగలరు? యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నట్లైతే, ఆయన నిన్న, నేడు, నిరంతరము చేసిన అవే కార్యములను చేస్తాడు. ఈ దూత దానినే తప్పక చేయవలసియున్నది, ఆ విడిగా విడిచిపెట్టి ముందుకు పరుగెత్తించిన చివరలను, ఈ మర్మములను తీసుకొనవలసియున్నది.

269 గమనించండి, ఇది ఒక అస్పష్టమైన, లేఖనానుసారము కాని ధ్వనిని ఇచ్చినట్లైతే, ఎవడు తన్నుతాను సిద్ధపర్చుకొనగలడు? కాని, ఒక బూర, నీవు గమనించావా, ఆ యుగములలో ప్రతీ ఒక్కటి, లోపలికి వచ్చుచున్న సంఘమును గూర్చి నేను చెప్పియున్నట్లుగా. అక్కడ ఒక బూర ఊదబడింది, ఒక ముద్ర తెరవబడింది. ఒక బూర అనగా భావము యుద్ధము. అది ఒక లేఖనానుసారమైన శబ్దమును ఇవ్వకపోయినట్లైతే, దాని సంగతి ఏమిటి?

అయితే దీనిని మీ జ్ఞాపకానికి పిలవనివ్వండి. దీనిని ఇప్పుడు తప్పిపోవద్దు.

270 గమనించండి. ప్రతి సంఘకాలము దాని వర్తమానికుని కలిగియున్నది. మనకు అది తెలుసు. పౌలు మొదటి వర్తమానికుడు. మరియు మొదటి బూర ఊదబడినపుడు, మొదటి ముద్ర విప్పబడింది, మనము కనుగొన్నట్లుగా పౌలు మొదటి వర్తమానికుడు, మరియు అతడు ఏమి చేశాడు? (దేనిమీద?) యుద్ధమును ప్రకటించాడు, సనాతన సంఘము, యేసు వారికి చూపించిన మెస్సీయా సూచనను నమ్మనందుకు. ఎందుచేత, వారు దానిని ఎరిగి యుండవలసియున్నది. వారు తప్పక ఆయనను ఎరిగియుండవలసియున్నది.

271 గుర్తుంచుకోండి, ఆ యుగము యొక్క అంతములో పౌలు వచ్చాడు. వర్తమానికులందరూ యుగము యొక్క అంతములో వచ్చారు. ఇది అంత్యకాలమునొద్ద యున్నది, అప్పుడు ఈ విషయములన్నియు ముందుకు తేబడతాయి.

272 పౌలు, యేసే, మెస్సీయాయై యున్నాడని లేఖనములను ఎరిగినవాడై, స్థలము నుండి స్థలమునకు, లేఖనములతో ఆ సమాజ మందిరములను అతడు పేల్చివేశాడు, మరియు వాటిలో ప్రతిదానినుండి బయటకు వెళ్ళగొట్టబడ్డాడు. ఎంతవరకనగా, చివరకు, అతడు తన పాదముల మీద యున్న ధూళిని దులిపి, అన్యులవైపు తిరిగాడు. అది ఏమైయున్నది? ఒక బూర ఊదుట; ఒక దూత, వర్తమానికుడు, వాక్యముతో అక్కడ నిలబడియున్నాడు! ఓ, అయ్యో! ఇప్పుడు దానిని మీరు తప్పిపోవద్దు. వాక్యము! కల్తీలేని దేవుని వాక్యము యొక్క అనువాదముతో ఆ సమాజ మందిరములలో ప్రతి దానిని పేల్చివేసెను. అది తన ప్రాణమునే వెలగా తీసుకొన్నది.

273 ఎలా మనము, తరువాత యుగము వర్తమానికుడైన ఐరేనియస్ వరకు వెళ్ళగలమో!

274 పరిశుద్ధ మార్టిన్, తరువాత యుగము, అప్పుడు వారు నీకొలాయితుల బోధన లోనికి వచ్చుట ఆరంభమైనది. వారు ఆ యుగమును పేల్చివేశారు. పరిశుద్ధ మార్టిన్ అతని యుగమును పేల్చివేసెను.

275 తరువాత లూథర్, ఐదవ వర్తమానికుడు, అతడు దేవుని యొక్క వాక్యముతో కాథలిక్ సంఘమును పేల్చివేసెను. అదే, "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును," మరియు అతడన్నాడు, "మరియు ఇది అక్షరార్థముగా నిజమైన క్రీస్తు శరీరము కాదు," మరియు అతడు ఆ ప్రభురాత్రి భోజనాన్ని నేలమీద విసిరికొట్టి, కాథలిక్ సంఘమును పేల్చివేసెను. ఆ బూర సరిగా ధ్వనించియున్నది. అది నిజము? [సమాజము "ఆమేన్," చెప్పింది.—సంపా.]

276 ఆంగ్లికన్ సంఘకాలములో జాన్ వెస్లీ లేచాడు, “ఎందుకు?” వారన్నారు, “ఉజ్జీవములు కలిగియుండుటకు అక్కడ ఎంతమాత్రము కారణము లేదు,” మరియు అది విత్తనములోనికి వెళ్ళింది. కాని జాన్ వెస్లీ కృపలో రెండవ వర్తమానమైన శుద్ధీకరణముతో నిలబడి, ఆంగ్లికన్ సంఘమును సువార్త బూరతో పేల్చివేసి, యుద్ధము కొరకు సిద్ధము చేశాడు. అది నిజము. అతడు దానిని చేశాడు.

277 ఇప్పుడు, మనము లవొదికయ యుగములో యున్నాము, మరలా వారు సంస్థగా మారారు; వారే మెథడిస్టు, బాప్టిస్టు, ప్రెస్బిటేరియన్, లూథరన్, పెంతెకొస్తులు. మరియు ఈ యుగమును పేల్చివేయటానికి, వారి అక్రమము నుండి ప్రక్కకు త్రిప్పుటకు, ఒక ప్రవక్త వచ్చుట కొరకు మనము ఎదురుచూస్తున్నాము.

278 ఇప్పుడు, యుగములన్నిటిగుండా, అది దేవుని యొక్క నిర్ణీతమైన పద్ధతియై యున్నట్లైతే, ఈ దినమున ఆయన తన పద్ధతిని మార్చుతాడా? [సమాజము “లేదు,” అని చెప్పింది.—సంపా.] ఆయన దానిని మార్చలేడు. ఆయన సాధారణమైన అడుగులను పాటించవలెను.

279 గుర్తుంచుకోండి, ఈ వర్తమానికుడు ఏడవ దూతయై యున్నాడు, మరియు అతడు ఈ మర్మములన్నిటిని తీసుకొని, పైకి ప్రోగుచేయవలసి యున్నది. గుర్తుంచుకోండి, ఈ ఏడవ దూత, ఈ ధనిక సంఘమైన లవొదికయను పేల్చివేయవలసి యున్నది. “‘నేను ధనవంతుడను, ధన వృద్ధి చేసుకొన్నాను, నాకు కొదువ లేదు.’” ఆయన అన్నాడు, “నీవు దరిద్రుడవు, దిక్కుమాలిన వాడవు, దిగంబరుడవు, మరియు దానిని ఎరుగకున్నావు.” అది ఆయన వర్తమానమై యున్నది.

280 ఓ, దేవా, అతడు దేవుని యొద్ద నుండి పంపబడ్డాడని, మరియు సత్యమని రుజువు చేయబడిన వాక్యము దానిగుండా కదులునట్లు, ఒక నిర్భయమైన ప్రవక్తను **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**తో పంపుము. అతడు వచ్చినపుడు, ఆ యుగములను అతడు పేల్చివేస్తాడు. నిశ్చయముగా చేస్తాడు. ఆ లవొదికయ సంఘమును అతనికి వ్యతిరేకముగా ఉంచుతాడు. నిశ్చయముగా, అతడు చేస్తాడు. ప్రతి ఇతర యుగములో వారు దానిని చేశారు. అది ఈ యుగములోను మారదు. అది తప్పక ఒకే రీతిగా యుండవలసియున్నది.

281 ఇప్పుడు, లవొదికయ సంఘమును గమనించండి. లవొదికయ వర్తమానికుడు (ముగిస్తాడు), ఏడవ దూత, ఇదివరకు సత్యము కొరకు, యుద్ధములలో కోల్పోయిన మర్మములన్నిటిని అతడు ముగిస్తాడు.

282 లూథర్ లేచాడు, కాని సత్యమునంతా అతడు కలిగియుండలేదు. అతడు కేవలము నీతీకరణమును మాత్రమే కలిగియున్నాడు. నిజము.

283 దానితరువాత మరొక వర్తమానికుడు వచ్చాడు. ఆయనే జాన్ వెస్లీ, శుద్ధీకరణముతో వచ్చాడు. అతడు దానిని కలిగియుండలేదు. బైబిలు చెప్పింది. అదే ఫిలదెల్ఫియా సంఘము.

284 తరువాత పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మముతో లవొదికయ సంఘకాలము వచ్చింది. అయితే వారు దానినంతా కలగలుపు చేశారు, మరియు వారు మొదటి స్థానములో చేసినట్లుగా, వారును తిన్నగా నామకార్థములోనికి వెళ్ళిపోయారు.

285 "ఆయన ఆల్ఫా మరియు ఒమేగా పై చూడవలసి వచ్చినపుడు," ఆయన హస్తము ఒకే మార్గము, ఒకే మార్గమును ఉంచుచున్నది, "మొదటివాడు మరియు కడపటివాడు."

ఆయన ఆత్మ పెంతెకొస్తు దినము, ఆ గుంపును నింపింది.

286 అది చీకటి యుగములను వచ్చువరకు, ఆమె క్రమేణా ఖాళీయై పోయినది. ఏడు సువర్ణ దీప స్తంభములు, ఏడు సంఘ యుగములు, చివరిది ఎంతో ఎంతో ఆయనకు దూరముగా వెళ్ళింది. అది దరిదాపుగా వెయ్యేండ్లు, కాథలిక్ సంఘము యొక్క చీకటి యుగములు.

287 తరువాత వెలుగును లూథర్ తెచ్చుటకు ఆరంభించాడు, కొంచెము వాక్యమునకు దగ్గరగా.

తరువాత వెలుగు ఇంకా దగ్గరగా వచ్చింది.

288 తరువాత వెలుగు లవొదికయ. తరువాత మొదటి స్థానములో వలె, అది వచ్చియున్నట్లుగా తిన్నగా వెనుకకు వచ్చింది, మరలా మొదటి స్థానములో చేసినట్లుగానే, అది తిన్నగా గజిబిజిలోనికి వెళ్ళిపోయింది. నా భావమును మీరు చూశారా? [సమాజము "ఆమేన్" అని చెప్పింది.—సంపా.]

289 ఇప్పుడు గమనించండి. అక్కడ ఎంతో సత్యము కోల్పోయి యున్నది, (ఎందుకు?) అక్కడ ఇతరులు సత్యము మీద రాజీపడియున్నారు. కాని ఈ ఏడవ దూత, దేనిమీదను రాజీపడడు. ఆ విడువబడిన చివరలన్నిటిని అతడు ప్రోగు చేస్తాడు, వాటన్నిటిని పైకి ప్రోగు చేస్తాడు. మరియు అతడు బూర ఊదుచుండగా, "దేవుని యొక్క మర్మములన్నియు తప్పక సమాప్తము చేయబడాలి." ఓ! దేవా, అతనిని పంపుము. దాచబడిన మర్మములన్నియు, అవి అతనికి బయలుపర్చబడినపుడు సమాప్తము చేయబడతాయి. దేనిద్వారా? ఇవి దాచబడియున్న మర్మములై యున్నట్లైతే, ఈ మనిషి ఒక ప్రవక్తగా యుండవలసి యున్నాడు. ఈ చివరి దినములలో, మనము ఎదురుచూస్తున్న ఆ గొప్ప ఏలీయాను మనము చూస్తూ, దానిగుండా వెళ్ళుట లేదా? [సమాజము, "ఆమేన్," చెప్పింది.—సంపా.] కారణమేమనగా, వేదాంత పండితుల గుండా, అవి దాచబడియున్నవి. అవి దేవుని ద్వారా బయలుపర్చబడవలసియున్నది. మరియు వాక్యము ప్రవక్త యొద్దకు మాత్రమే వస్తుంది. ["ఆమేన్."] అది మనకు తెలుసు. వాగ్దానము చేయబడినట్లుగా అతడు రెండవ ఏలీయా. ఓ, అయ్యో! అతడు తెచ్చే వర్తమానము, మర్మములై యున్నవి, అన్నీ, ఇవన్నియూ.

290 మనము నీటి బాప్తిస్మమును కలిగియున్నాము. అదంతయూ కలగలుపై పోయింది. ఒకరు చిలకరిస్తారు; ఒకరు క్రుమ్మరిస్తారు. ఒకరు, "తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మను తీసుకొంటారు." మరొకరు దీనిని తీసుకొంటారు, ఒకరు ముఖమును ముందుకు వంచి మూడుసార్లు బాప్తిస్మమును ఇస్తారు; ఒకసారి, "తండ్రియైన దేవుని కొరకు," మరొకసారి, "కుమారుడైన దేవుని కొరకు," మరొకసారి "పరిశుద్ధాత్మ దేవుని కొరకు" బాప్తిస్మము ఇస్తారు. మరొకరు ఇలా

అన్నారు, "మీరు తప్పు. బాప్తిస్మము వెనుకకు మూడుసార్లు ముంచి ఇవ్వాలి, అది విధానము." ఓ, ఎలాటి గందరగోళము!

291 కాని మొత్తము ఒకేదానిలో చుట్టబడింది, ఏలయనగా ఒకే దేవుడున్నాడు, మరియు ఆయన పేరు యేసుక్రీస్తు. "మరియు ఆకాశము క్రింద మనుషులు తప్పక రక్షించబడుటకు అక్కడ మరొక నామము లేదు." లేఖనములో అక్కడ ఆ అంశము యొక్క ఒక్క లేఖనమూ లేదు, ప్రభువైన యేసుక్రీస్తు నామములో తప్ప, ఎన్నడూ ఏ ఒక్కరు ఏ ఇతర మార్గములో బాప్తిస్మమును పొందియుండలేదు. ఏ ఒక్కసారి కూడా, నూతన సంఘము కాని, యేసుక్రీస్తు యొక్క సంఘము కాని, ఎన్నడూ చిలకరింపు, లేక క్రుమ్మరింపు, లేక మరొక విధముగా బాప్తిస్మమును ఇవ్వలేదు. ఒక్కసారి కూడా, "తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీకు బాప్తిస్మమును ఇస్తున్నానని," ఒక్కసారి కూడా ఆలాగు విధిని జరిగించలేదు. అవి ఆచారములు మరియు పద్ధతులు.

292 సత్యము కొరకైన యుద్ధములో, ఆ చివరలు తప్పిపోయి యున్నవి, కాని చివరి దినమున, మరలా అవి పునరుద్ధరించబడతాయని దేవుడు చెప్పాడు. "నేను దానిని పునరుద్ధరిస్తానని," ప్రభువు సెలవిచ్చియున్నాడు. ఈ మధ్య కాలములోనే, మనము దాని గుండా వెళ్ళాము, అదే, వధువు వృక్షము. అది ఒక ప్రవక్తను తీసుకొంటుంది. అతడు ఇక్కడ యుంటాడని బైబిలు చెప్పింది. అది నిజము. అతడు ఇక్కడ యుంటాడని మలాకీ 4 చెపుతుంది. అతడు ఇక్కడ యుంటాడని మనము నమ్ముతాము. మనము అతని కొరకు ఎదురుచూస్తాము. అతని ప్రత్యక్షత కొరకు మనము ఎదురు చూస్తున్నాము, మరియు సత్యమని రుజువు చేయబడిన వాక్యమును మనము చూస్తాము.

293 అక్కడ కొద్దిమంది మాత్రమే దానిని గ్రహిస్తారు. "నోవహు దినములలో జరిగియున్నట్లుగా, ఆ ప్రకారమే మనుష్యకుమారుని రాకడలోనూ యుండును." ఎంతమంది రక్షణ పొందారు? అయిదు ఆత్మలు...లోతు దినములలో, నిజానికి అక్కడ ముగ్గురు రక్షించబడ్డారు. భార్య బయటకు బయలుదేరింది, మరియు తప్పిపోయింది. "ఆ ప్రకారమే మనుష్యకుమారుని రాకడలోనూ ఉండును." అక్కడ చాలా కొద్దిమంది రక్షించబడతారు, ఆ సమయములో మార్పు చెందుతారు; మర్మములలో ఒకటి, సంఘము ఆ సమయములో పైకి కొనిపోబడుతుంది. లోతు తీసివేయబడినట్లుగా, లోతు బయటకు దూరముగా, తీసివేయబడినట్లుగా; నోవహు పైకి తీసుకొనిపోబడ్డాడు; ఆలాగునే సంఘము కూడా, పైకి తీసుకొనిపోబడుతుంది. ఒకరు లోనికి వెళ్ళారు; ఒకరు బయటకు వచ్చారు; మరియు మరొకరు పైకి వెళ్ళారు. చూడండి, అది కచ్చితముగా, పరిపూర్ణముగా యున్నది.

294 వాక్యము వస్తుంది. "గ్రంథములో లోపల వ్రాయబడియున్నది," తరువాత, ఈ మర్మములన్నియు బూర ఊదబడినపుడు, అవన్నియు సమాప్తము చేయబడతాయి. ఇప్పుడు మరలా మనము దానిని చదువుదాము, ఇప్పుడు, ఆ ప్రకారము మీరు నిశ్చయతకు వస్తారు. ఇప్పుడు చూడండి:

> *యేడవ దూత (చివరి దూత) పలుకు దినములలో, అతడు బూర ఊదబోవుచుండగా, దేవుని యొక్క మర్మము సమాప్తమగును...*

295 ఇప్పుడు, “దేవుని యొక్క మర్మము అనగా ఏమిటి,” వాటిలో ఒకటి? పౌలు అన్నాడు, మొదటి తిమోతి 3 లో, అని నేను అనుకొంటాను, “నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నది: ఆయన సశరీరుడుగా ప్రత్యక్షుడయ్యెను (మేము ఆయనను చూశాము, ముట్టుకొన్నాము), ఆత్మ విషయమున నీతిపరుడని తీర్పునొందెను, దేవదూతలకు కనబడెను, రక్షకుడని జనములలో ప్రకటింపబడెను, లోకమందు నమ్మబడెను ఆరోహణుడై తేజోమయుడయ్యెను.” ఆయన దేవుడై యున్నాడు! నిశ్చయముగా, అది ఒక గొప్ప మర్మము. కాని అదంతయూ పరిష్కరించబడింది. “తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ,” ముగ్గురు దేవుళ్ళు కాదు; కాని మూడు కార్యాలయములలో యున్న ఒకే దేవుడు. మోషే క్రింద పితృత్వము; క్రీస్తు క్రింద కుమారత్వము; ఈ యుగములో పరిశుద్ధాత్మ యుగము క్రింద. ఒకే దేవుని యొక్క మూడు యుగములు; ముగ్గురు దేవుళ్ళు కాదు. ఇప్పుడు, ఆ మర్మము ముగించబడింది, అది తప్పక ముగించబడాలని బైబిలు చెప్పింది.

296 మొన్నటి దినమున నేను చూసియున్నాను, అక్కడ సైన్సు నాతో విభేదించుటకు ప్రయత్నము చేయుచున్నది, అది వారు ఎల్లప్పుడూ చెప్పేదే, “హవ్వ ఒక ఆపిల్ పండును తినియున్నదా!” అని నేనన్నాను. ఇప్పుడు సైన్సు చెపుతుంది, మొన్నటి దినమున వార్తా పత్రికలో నేను ప్రధాన శీర్షికను చూశాను, “ఆమె ఒక ఆపిల్ పండు తిన్నది,” అని వారన్నారు. బుద్ధిహీనత. అది ఆమెను మోసగిస్తుందా? [సమాజము, “లేదు” అన్నారు.—సంపా.] నిశ్చయముగా కాదు. చూడండి? మీకు తెలుసా, కయీను దానినే ఆలోచించాడు, కాబట్టి అతడు దానినే తిరిగి తెచ్చాడు, కాని దేవుడు అతని అర్పణను అంగీకరించలేదు. హేబెలు, నీతిమంతుడు, “అది రక్తము” యైయున్నదని అతనికి బయలుపర్చబడెను, కాబట్టి అతడు రక్తమునే తెచ్చాడు.

ఓ, దేవా, ఈ సంఘము మరియు మేము జీవించుచున్న యుగములో!

297 “ఈ గ్రంథములో లోపట వ్రాయబడింది,” మరియు ఈ దూత ఆగిపోయినపుడు, అది పూర్తి చేయబడుతుంది, (ఇప్పుడు దీనిని దయచేసి గ్రహించండి,) ఏడవ దూత వర్తమానము, ముగించబడినపుడు; దైవత్వాన్ని గూర్చిన మర్మము, సర్పసంతానము యొక్క మర్మము మరియు ఇతర మర్మములు, ఈ విషయములన్నియు ముగించబడతాయి.

298 వారు దానిని గూర్చి మాట్లాడుచున్న, నిత్యమైన కుమారత్వము. నిత్యత్వము అనునది ఎన్నడూ ప్రారంభించనపుడు లేక ఎన్నడూ ముగించబడనపుడు, ఆయన ఒక నిత్యుడైన కుమారుడుగా ఎలా యుంటాడు; మరియు ఒక కుమారుడనగా పుట్టినవాడు? అది ఎలా భావమునిస్తుంది?

299 అక్కడ ఒక నిత్యమైన నరకము ఎలా ఉంటుంది, నరకము అనునది సృజించబడినపుడు? ఒక మండుచున్న నరకమును నేను నమ్ముతాను. బైబిలు ఆ రీతిగా చెప్పియున్నది. కాని అది వారిని నాశనము చేయుట కొరకు. బైబిలు చెప్పింది, “రెండవ మరణములో పాలుపొందని వాడు ధన్యుడు.” చూడండి? చూడు, నీవు రెండవ మరణము ద్వారా నాశనము చేయబడవు. మొదటిది భౌతికమైన మరణము. రెండవది ఆత్మసంబంధమైన మరణము, అప్పుడు సమస్తము సమాప్తమవుతుంది. “పాపము చేయు ఆత్మ, ఆ ఆత్మ

మరణిస్తుంది." బహుశా వందల సంవత్సరముల గుండా, వేల సంవత్సరముల గుండా, నీవు నీ యొక్క పాపములను బట్టి శిక్షించబడతావు. కాని అక్కడ ఒక నిత్యమైన నరకము ఉండదు. కారణమేమనగా నరకము సృష్టించబడియున్నదని బైబిలు చెప్పుచున్నది. అది సృజించబడినదై యుండి, ఎలాగు నిత్యమైనదిగా యుంటుంది? అక్కడ ఎన్నడైనా యున్నది...బైబిలు చెప్పింది, "నరకము సాతాను మరియు వాడి దూతల కొరకు సృజించబడియున్నది." అప్పుడు, అది సృజించబడినదైతే, అది నిత్యమైనది కాదు. ఏలయనగా, నిత్యమైనది, నిత్యమైనదేదైనను, ఎన్నడూ దానికి ఆరంభము లేదు, మరియు అంతము లేదు.

300 ఆ కారణము చేతనే మనము ఎన్నడూ చనిపోలేము, కారణమేమనగా మనము ఎల్లప్పుడు యుండియున్నాము. మనము దేవునిలో ఒక భాగమై యున్నాము. మనము దేవుని యొక్క సంతానమై యున్నాము, అక్కడయున్న ఒకే ఒక నిత్యమైనది, ఆయనేయై యున్నాడు. [సోదరుడు బ్రెన్‌హాం వేదికను మూడుసార్లు కొట్టుచున్నారు.—సంపా.] ఆమేన్. దేవుడు ఎలా చనిపోలేదో, ఆలాగునే నీవును ఎంత మాత్రము చనిపోవు, కారణమేమనగా నీవు ఆయనతో, నిత్యుడవై యున్నావు. ఆమేన్! దానిని రానివ్వండి! హల్లెలూయా! ఎలాగైనా, ఒక విధముగా ఈ పాత రోగాల ఇల్లును గూర్చి నేను అలసిపోయాను.

301 గమనించండి, "ఈ గ్రంథము వ్రాయబడింది." ఈ దూత ఈ విడిగా విడిచిపెట్టబడిన పరిచర్యలు, వారు పోరాడిన పోరాటము గుండా, లూథర్ పోరాడాడు, వెస్లీ పోరాడాడు, మరియు పెంతెకొస్తు పోరాడింది. "కాని అక్కడ ఒకరు రాబోవుచున్నారని" బైబిలు చెపుతుంది, "మరియు అతడు బూర ఊదబోవుచుండగా, ఈ మర్మములన్నియు..." ఏకత్వము వారు యేసు నామము మీద పరుగెత్తారు; త్రిత్వము వారు తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ మీద పరుగెత్తారు, సరిగ్గా నైసీన్ కౌన్సిల్ నొద్ద వారు చేసినట్లుగానే, అదే సంగతి; వారిద్దరూ తప్పే. కాని ఇప్పుడు, రోడ్డు మధ్యలో, లేఖనములలో, అక్కడ సత్యము యుంచబడింది. మనము ఎక్కడ యున్నామో మీరు చూడండి? ప్రభువు యొక్క దూత!

302 గమనించండి, ప్రకటన 5:1. ఇప్పుడు దీనిని వినండి:

> *మరియు లోపటను (లోపల వ్రాతకలిగి) వెలుపటను వ్రాతకలిగి, యేడు ముద్రలు గట్టిగా వేసియున్న యొక గ్రంథము సింహాసనమునందు ఆసీనుడై యుండువాని కుడిచేత చూచితిని.*

303 ఇప్పుడు, ఆ గ్రంథము లోపట వ్రాతయున్నది. కాని, దాని వెనుక, గ్రంథములో వ్రాయబడని, యేడు ముద్రలను అది కలిగియున్నది. ఇప్పుడు, యోహాను, ఈ ప్రత్యక్షతను మాట్లాడుచున్నాడు. ఇప్పుడు, గుర్తుంచుకోండి, అది గ్రంథములో వ్రాయబడియుండలేదు. "మరియు ఏడవ దూత పలుకు దినములలో లోపల వ్రాయబడిన మర్మమంతయూ ముగించబడును." ఆ దినమున, అది తప్పక శ్రద్ధ వహించబడాలి. ఇప్పుడు, నా భావాన్ని మీరు చూశారా? [సమాజము, "ఆమేన్" చెప్పింది.—సంపా.] మీరు నన్ను వెంబడిస్తున్నారా? ["ఆమేన్."] అప్పుడు, ప్రకటన 10 యొక్క ఏడు స్వరములు ఇప్పుడు బయలుపర్చబడవలసిన సమయమైయున్నది. ఆ గ్రంథము ముగించబడినపుడు, అక్కడ ఒకే విషయము మిగిలియున్నది, అదేమనగా ఆ వెనుక గ్రంథములో వ్రాయబడిన, ఉరుముల

యొక్క ఏడు మర్మమైన స్వరములై యున్నవి, దానినే వ్రాయకూడదని యోహాను అడ్డగించబడ్డాడు. నన్ను దానిని చదవనివ్వండి.

*బలిష్ఠుడైన వేరొక దూత పరలోకము నుండి దిగివచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను, ఆయన శిరస్సు మీద ఇంద్రధనుస్సుండెను; ఆయన ముఖము సూర్యబింబము వలెను ఆయన పాదములు అగ్ని స్తంభములవలెను ఉండెను.*

*ఆయన చేతిలో విప్పబడియున్న యొక పుస్తకముండెను:...* (ఇప్పుడు దీనిని గమనించండి)...*ఆయన తన కుడిపాదము సముద్రము మీదను...ఎడమ పాదము...భూమి మీదను మోపి,*

*సింహము గర్జించునట్లు గొప్ప శబ్దముతో, ఆర్భటించెను. ఆయన ఆర్భటించినప్పుడు...ఏడు ఉరుములు వాటి వాటి శబ్దములు పలికెను.* (గమనించండి.)

*ఆ యేడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగా...*

304 అక్కడ ఏదో చెప్పింది. అది కేవలము ఒక శబ్దము కాదు. ఏదో చెప్పబడియున్నది. అతడు వ్రాయబోవుచుండగా.

*...పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని...*

305 ఆ స్వరములు, ఉరుములు ఎక్కడ యున్నవో చూడండి. పరలోకములో కాదు; భూమి మీద! ఆ ఉరుములు పరలోకము నుండి ధ్వనించలేదు. అవి భూమి మీద నుండి ధ్వనించినవి.

*...నేను వ్రాయబోవుచుండగా, ఏడు ఉరుములు పలికిన సంగతులకు ముద్రవేయుము* (పెద్ద అక్షరాలలో S-e-a-l), *వాటిని వ్రాయవద్దని పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని.*

306 ఒక గ్రంథము పూర్తి చేయబడినపుడు, అది వెనుక భాగములో యున్నది. "ముందు భాగము," అని అతడు చెప్పలేదు. అతడన్నాడు, "వెనుక భాగము మీద," అదంతయు పూర్తిచేయబడిన తరువాత, ముగించబడినప్పుడు. తరువాత బయలుపర్చబడని ఏడు ఉరుములు మాత్రమే గ్రంథముతో అతుక్కొని యున్నవి. అది కనీసము గ్రంథములో వ్రాయబడలేదు.

307 ఓ, అయ్యో! నేను దానిని పొందాలని ఆశిస్తాను, అప్పుడు ప్రజలు నిజానికి...తప్పిపోవద్దు. తప్పిపోవద్దు, తప్పిపోవద్దు. ఈసారి తప్పిపోవద్దు. నేను మిమ్మును విడిచిపెట్టబోవుచున్నాను. తప్పిపోవద్దు. మీరు ఎన్నడైనా వింటే, వినండి!

308 ఈ ముద్రలు గ్రంథము వెనుకయున్నవి. "మరియు ఏడవ దూత బూర ఊదే సమయములో ఆ గ్రంథములో వ్రాయబడిన మర్మములన్నియు ముగించబడతాయి." వెంటనే ఆ గ్రంథము, తెరువబడి లోలోపల వ్రాయబడి, మూసివేయబడింది, "దేవుని యొక్క మర్మము సమాప్తము చేయబడింది." ఇవి దేవుని యొక్క మర్మములైయున్నవి: సంఘము వెళ్ళిపోవుటయై యున్నది, మరియు "ఈ మర్మములన్నియూ సమాప్తమైనవి." ఆ యేడవ దూత బూర ఊదిన తరువాత, ప్రతి మర్మము, సమాప్తమైనది. అతడు ఎవరైయున్నను, అది

ఏమైయున్నను, ఆలాగునే అతనిని ఉండనివ్వండి. దేవుని వాక్యము తప్పిపోదు. ఆయన అన్నాడు:

> *యేడవ దూత పలుకు దినములలో అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను.*

309 ఈ సంగతులన్నీ, ఓ, రోమ్ వేశ్యయైయుండి, మరియు ప్రొటస్టెంటు సంఘములన్నీ, ఆమెతో సంస్థగా మారుచూ, వేశ్యలుగా మారినవి. చూడండి? ప్రవక్తలు మాట్లాడినవి, ఈ మర్మములన్నియు, తిన్నగా ఈ చివరి ఘడియలో బయలుపర్చబడతాయి.

310 లవొదికయ యుగములో, ఈ యేడవదూత లేచి, బూర ఊదబోవుటకు ప్రారంభించగా, కారణమేమనగా అది వ్యతిరేకముగా వుంటుంది, వారు దానిని నమ్మరు. నిశ్చయముగా వారు దానిని నమ్మరు. కాని, అతడు ఒక ప్రేరేపించబడిన ప్రవక్తయై యుంటాడు, కారణమేమనగా దానిని గుర్తించే మార్గమే లేదు.

311 మనుషులు త్రిత్వమును గుర్తించుటకు ప్రయత్నము చేస్తారు, మరియు తల నెరసిపోయిన వారై వెర్రివారవుతారు. ఏ ఒక్కరూ దానిని అర్థము చేసుకొనలేరు. వాళ్ళు ఇంకనూ అలాటి వాటిని నమ్ముచూ, ఇంకనూ హవ్వ ఆపిల్ పండును తిన్నాదని నమ్ముతారు. కారణము అది మనుషులు ఆచారమును అంటి పెట్టుకొన్నట్లుగా, సరిగ్గా యేసు సంఘమును కనుగొన్నట్లుగా యున్నది.

312 కాని అది ఒక దైవికముగా నడపబడిన ప్రవక్తగా యుండాలి, ఏలయనగా, యేసుక్రీస్తు ప్రత్యక్షతను గూర్చిన నిజమైన అనువాదముతో, దేవుని వాక్యము అతని యొద్దకు వస్తుంది. కాబట్టి, అలాగైతే, అది తప్పక ఆ మార్గములో యుండవలసియున్నది. దేవా, మాకు సహాయము చేయుము!

313 ఇప్పుడు, "అతడు బూర ఊదుచుండగా," ఇప్పుడు, అది **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు**, యైయున్నది. మనము దానిని తేటగా కలిగియున్నాము. అతడు తన వర్తమానమును ధ్వనించుచుండగా, యుద్ధము ప్రకటించబడుతుంది; ఆ సనాతన సంఘముపై పౌలు చేసినట్లుగా, మిగిలిన వారందరూ చేసినట్లుగా, లూథర్, వెస్లీ, సంస్థలకు వ్యతిరేకముగా యుద్ధమును ప్రకటించారు. అతడు యుద్ధమును ప్రకటించినపుడు, "వారు అబద్ధమాడుచున్నారని, అది సత్యము కాదని వారికి చెపుతాడు! మరియు వాళ్ళు మోసము చేసే మనుషులు!" అతడు ఆ బూరను ఊదినపుడు, నీవు తప్పిపోలేవు. అది తప్పిపోదు, కారణమేమనగా, అతడు దేవుని యొక్క వాక్యము ద్వారా సత్యమని రుజువు చేయబడతాడు. అది కచ్చితముగా ఏమైయున్నదో నీవు గ్రహిస్తావు. అతడు బూర ఊదినపుడు, "నా ప్రజలారా, దాని పాపములలో మీరు పాలివారు కాకుండునట్లు, దానిని విడిచి బయటకు రండి," అని, బబులోనును విడిచి రండి అను కేకయైయున్నది. దేవా అతనిని పంపుము! దానిని తప్పిపోవద్దు.

314 ఇప్పుడు, "అతడు బూర ఊదుట ప్రారంభించినపుడు, మర్మము సమాప్తమవుతుంది." ఇప్పుడు, గమనించండి, అలాగైతే, ప్రకటన 10వ అధ్యాయములోని ఏడు స్వరములు బయలుపర్చబడవలసిన సమయమైయున్నది. నీకు అర్థమైనదా? [సమాజము "ఆమేన్," చెప్పారు.—

సంపా.] గ్రంథములోని మర్మములన్నియూ సమాప్తమైనపుడు! బైబిలు ఇక చెప్పింది, అదేమనగా అతడు ఈ మర్మములను సమాప్తము చేస్తాడు.

315 మనుషులు, ఇతర యుగములలో సత్యము కొరకు పోరాడారు. వారు నీతీకరణము కొరకు పోరాడారు. వారు కొంచెము ముందుకు వెళ్ళారు. అదే శుద్ధీకరణము! వారు *దీనికొరకు*, *దానికొరకు* పోరాడియున్నారు. వారు దీనికొరకు పోరాడారు. వారు ఏమి చేశారు? చుట్టూ తిరిగి, దానిలోనికి శాఖగా మారారు, అదే సంగతి. పెంతెకొస్తు వారు, బాప్టిస్టులు, ప్రెస్బిటేరియన్‌లు, లూథరన్‌లు ప్రతి ఒక్కరూ, అదే పని చేశారు, తిన్నగా చుట్టూ తిరిగి అదే కార్యము చేశారు.

316 ప్రకటన 17లో వాళ్ళు, ఆ పాత వేశ్యయైన తల్లి మరియు ఆమె కుమార్తెలు, ఏమి చేస్తారో, బైబిలు చెప్పింది. "మర్మమైన బబులోను." ఆ మర్మములలో ఒకటైన ఆ మర్మము బయలు పర్చబడుతుందని బైబిలు చెప్పింది. ప్రొటస్టెంటులైన వేశ్యలు, "ఆత్మ సంబంధమైన జారత్వము చేస్తున్నారు." మానవ కల్పితమైన సిద్ధాంతముల ద్వారా, వారి యొక్క "దోషపు గిన్నెతో," సంస్థల ద్వారా ప్రజలను నడిపించుచున్నారు; రక్తముతో నింపబడిన ఊట నుండి, ప్రజలను బయటకు లాగివేయుచున్నారు, అక్కడే సర్వశక్తుడైన దేవుని యొక్క శక్తి, ధారాళముగా యేసును ప్రత్యక్షపర్చుతుంది. అది సత్యమైయున్నది. అలాగైతే, దేవుడు దానిని బయలుపరుస్తాడు, ఆయన దానిని చేశాడు. మరియు ఆయన దానిని కొనసాగిస్తాడు. అది నెరవేరినపుడు, వాక్యము సమాప్తమవుతుంది.

317 ఇప్పుడు, అక్కడ ఒకటి మాత్రమే మిగిలియున్నది, అదే ఏడు ఉరుములు, అది మనకు తెలియదు. మరియు ఉరుములును అది వ్యర్థముగా కలిగియుండలేదు.

318 ఆటలాడునట్లుగా, దేవుడు దేనినీ చెయ్యడు. మనమైతే ఆటలాడతాము, తెలివి తక్కువగా ప్రవర్తిస్తాము, కాని దేవుడు కాదు. సమస్తము దేవునిలో "అవును," మరియు "కాదు" యైయున్నది. ఆయన వెర్రిగా ప్రవర్తించడు. ఆయన పిల్లవానివలే చేయడు. ఆయన ఏమి చెపుతాడో దాని భావము అదియే. దానికి అర్థము 'లేని దానిని ఆయన ఏదియు చెప్పడు.

319 ఏడు ఉరుములు, తిన్నగా ఇక్కడ యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షత నొద్ద ఉన్నవి. అది ఒక మర్మమైయున్నది. ఇది "యేసుక్రీస్తు యొక్క ప్రత్యక్షతయై యున్నదని" బైబిలు చెప్పుటలేదా? [సమాజము, "ఆమేన్," చెప్పారు.—సంపా.] ఎందుచేత, అలాగైతే, దానియొక్క దాచబడిన మర్మము అక్కడయున్నది. హమ్! అది ఏమిటి? ఏడు ఉరుములు దానిని కలిగియున్నవి. కారణము, యోహాను సరిగ్గా వ్రాయబోవుచుండగా, ఒక స్వరము పరలోకము నుండి దిగివచ్చి ఇలా అన్నది, "దానిని వ్రాయవద్దు. కాని, దానిని ముద్రించుము. దానిని ఆ గ్రంథము వెనుకటి భాగముపై యుంచుము." అది తప్పక బయలుపర్చబడాలి, అవి మర్మములు.

320 పరిశుద్ధాత్మ ద్వారా, ఇప్పుడు, మనము ఈ విషయములను పరిష్కరించాము, "అవి ఆపిల్ పండ్లు కాదని, ఆయన మనకు చెప్పాడు. అది లైంగిక పరమైనది." ఈ విషయములన్నీ మనకు చెప్పాడు. దానిముందు అక్కడ ఎవరును నిలబడలేరు. నా జీవితములో దానితో సమ్మతించిన, ఒక బోధకుని నేను ఎన్నడూ చూసియుండలేదు. కాని నేను వారిని అడిగాను.

321 మీకు తెలుసు, చికాగోలో మేము వారి ముందు నిలబడినపుడు, దరిదాపుగా మూడువందల యాభై మంది బోధకులు అక్కడయున్నారు, చికాగో నుండి వచ్చిన స్త్రీలైన మీరు, మీరు ఇక్కడ ఉండి యుండి, దానిని గూర్చి విన్నారు.

322 మూడు రాత్రులకు ముందే ప్రభువు నాతో చెప్పియున్నాడు, "వారు నీ కొరకు ఒక వలను వేయుచున్నారు." "ఆ కిటికీ దగ్గర నిలబడు, నేను నీకు దానిని చూపిస్తాను," అన్నాడు. "శ్రీ కార్ల్‌సన్ మరియు టామీ హిక్స్, రేపు ఉదయమున అల్పాహారానికి వెళ్ళుటకు నిన్ను కలుసుకొంటారు. మరియు టామీని వేచియుండమని నీవు చెప్పు. కాని," "అది ఈ రీతిగా కనబడుతుందని, అన్నాడు. వారు ఆ కూటములను పెట్టాలని ఆలోచించే స్థలములో, వాళ్ళు ఆ కూటమును పెట్టుటలేదు. అది మరొక స్థలములో ఉండబోవుచున్నది." "నీవు భయపడవద్దు, అని అన్నాడు. నేను నీకు తోడుగా యుంటాను." అది నాకు తగినంత మంచిమాటయై యున్నది.

323 తరువాత రోజు ఉదయమున, శ్రీ కార్ల్‌సన్, ఫుల్ గాస్పల్ బిజినెస్‌మెన్ ప్రెసిడెంట్, వచ్చి నన్ను పిలిచి, "బ్రెన్‌హాం సోదరుడా, నేను నీతో అల్పాహారమునకు అన్నాడు."

324 నేనన్నాను, "మంచిది." (నేనన్నాను, "అక్కడ టామీ హిక్స్ కూడా ఉంటాడు, గమనించు.")

325 మేము పట్టణములోనికి వెళ్ళాము, అతడన్నాడు, "మంచిది, బ్రెన్‌హాం సోదరుడా," "ఓ, ఇది అదేనని," అన్నాడు_ _ _

నేనన్నాను, "టామీ నాకు ఒక ఉపకారము చేయగలవా?"

"నిశ్చయముగా, బ్రెన్‌హాం సోదరుడా."

నేనన్నాను, "నీవు నా పక్షమున మాట్లాడతావా, అని ఆశ్చర్యపడతాను?"

అతడన్నాడు, "ఓ, నేను అది చెయ్యలేను."

326 నేనన్నాను, "ఎందుకంటే, నేను ఏడవ తరగతి చదువుకున్నవాడిని, ఎంపైర్ అనే మాటకు బదులుగా అంపైర్ అని చెప్పాను. చూడు? అక్కడ ఎలా మాట్లాడాలో నాకు తెలియదు. మరియు ఘనమైన చికాగో అసోసియేషన్ యొక్క సేవకుల సమాఖ్య అక్కడ ఉండబోవుచున్నది. నేను ఏడవ తరగతి విద్యతో, వారి ముందు ఎలా మాట్లాడగలను, టామీ? నీవు డాక్టర్ ఆఫ్ డివినిటి పట్టాను కలిగియున్నావు." "ఎలా మాట్లాడాలో నీకు తెలుసు, కాని నాకు తెలియదు."

అతడన్నాడు, "బ్రెన్‌హాం సోదరుడా, నేను దానిని చేయలేను."

327 నేనన్నాను, "ఎందుచేత? నేను నీకు ఎన్నో ఉపకారములను చేశాను." నేను దానిని నిజముగా తిన్నగాయుంచాను.

328 సోదరుడు కార్ల్‌సన్ అన్నాడు, "ఓ, బ్రెన్‌హాం సోదరుడా, అతడు దానిని చేయలేడు."

నేనన్నాను, "ఎందుచేత?"

అతడన్నాడు, "బాగుంది, అతడు_ _ _"

329 నేనన్నాను, “ఎందుకో, నీకు తెలుసా? ఎందుకో తెలుసా, అయితే నాకు చెప్పటం నీకు ఇష్టము లేదు. వాళ్ళు నా కొరకు ఒక వల పన్నారు.”

330 నేనన్నాను, “కార్లసన్ సోదరుడా, నీవు ఆ హోటల్ గదిని కలిగియున్నావు, నీవు కలిగిలేవా, అక్కడే మనము వేరొక విందును కలిగియున్నాము?”

“అవును.”

నేనన్నాను, “నీవు దానిని పొందబోవుటలేదు.”

331 అతడన్నాడు, “మంచిది, బ్రెన్‌హాం సోదరుడా, నేను దానిమీద డిపాజిట్ చెల్లించాను.”

332 నేనన్నాను, “నీవు ఏమి కలిగియున్నావో నేను లెక్క చెయ్యను. అది అక్కడ ఉండబోవుటలేదు. అది ఆకుపచ్చ రంగు గది. మనము ఒక గోధుమ రంగు గదిలో ఉండబోవుచున్నాము. నేను ఆ మూలన ఉండబోవుచున్నాను. డాక్టర్. మెడ్, దానికి కుడివైపున కూర్చొంటాడు. పలానా——పలానా నల్లజాతి వ్యక్తి, అతని భార్య ఇక్కడ కూర్చొంటారు. నాకు బాగా చివరిలో బుద్ధ యాజకుడు కూర్చొంటాడు,” మరియు వాళ్ళు ఎలాటి బట్టలు ధరిస్తారో.

333 నేనన్నాను, “టామీ, అది ఏమిటో నీకు తెలుసా. ఆ ఘనమైన చికాగో మినిస్టీరియల్ అసోసియేషన్, ‘యేసుక్రీస్తు నామములో, నేనిచ్చే బాప్తిస్మము మీద నన్ను సవాలు చేయబోవుచున్నారు.’ ఆ ఘనమైన చికాగో మినిస్టీరియల్ అసోసియేషన్ వారు, భాషలతో మాట్లాడుటయే, ‘పరిశుద్ధాత్మను పొందినందుకు రుజువై యున్నదని,’ నాతో సవాలు చేయబోవుచున్నారు. వారు ‘సర్పసంతానము’ మీద, మరియు ‘కృప’ పై నా ఉపదేశము మీద వారు నన్ను సవాలు చేయబోవుచున్నారు.”

334 టామీ పైకి చూశాడు, “కనికరము! మంచితనము!” “కనీసము నేను వెళతానని అనుకోను,” అని అన్నాడు.

నేనన్నాను, “అవును, నీవు ముందుకు రా.”

335 తరువాత రోజు, డిపాజిట్ తీసుకొన్న వ్యక్తి, ఆ డబ్బును తిరిగి ఇచ్చివేశాడు, మరియు, “మనము అక్కడ ఒక వాయిద్య బృందమును కలిగియున్నాము, అని అన్నాడు. మనము దానిని నిర్ధారించాము, దానిని మర్చిపోయాము, మరియు దానిని పోగొట్టుకొన్నాము. దానిని మనము ఒక వాయిద్య బృందమునకు మనము ఇవ్వవలసియున్నది, మరియు దానిని మనము కలిగియుండలేము.” మేము పట్టణములోనికి వెళ్ళాము.

336 ఆ ఉదయమున, అక్కడకు నడిచివెళ్ళాము, అక్కడ వారందరూ నిలబడియున్నారు. నేను ఆ బల్ల వెనుక కూర్చొని, వారి అల్పాహారము ముగించేవరకు కనిపెట్టుచున్నాను, ఆ రీతిగా వారివైపు చుట్టూ చూశాను. మేము అల్పాహారమును ఒక గదిలో తిన్నాము. బయటకు వచ్చి, అక్కడ కూర్చొన్నాము, మరియు అక్కడ ఘనమైన చికాగో మినిస్టీరియల్ అసోసియేషన్ అక్కడయున్నది. నేను వారి చుట్టూ చూశాను. ప్రతిఒక్కరూ, డాక్టర్ పి.హెచ్.డి అని, ఎల్.ఎల్., క్యూ.యు.ఎస్.టి., అని అలాటి వాటితో నన్ను వారు పరిచయము చేసుకొన్నారు.

వారు ముగించేవరకు, నేను సరిగ్గా అక్కడ కూర్చొని వారి మాటలు విన్నాను. సోదరుడు కార్ల్‌సన్ నిలబడి, "పెద్దమనుషులారా," అన్నాడు...

337 మీ అందరికీ హేంక్ కార్ల్‌సన్ తెలుసు. అక్కడ, అతనిని అడగండి. బాగుంది, ఇప్పుడే మీరు దానిని టేపు మీద కలిగియున్నారు. మీరు టేపును కొనగోరినట్లయితే, అది ఇక్కడయున్నది. పిల్లలు దానిని కలిగియున్నారు.

338 అతడన్నాడు, "పెద్ద మనుషులారా," "తరువాత, నేను మీకు సోదరుడు బ్రెన్‌హాంను పరిచయము చేస్తాను." "మీరందరూ, ఆయన యొక్క సిద్ధాంతముతో విభేదించవచ్చు, కాని నన్ను ఒక విషయమును చెప్పనివ్వండి, అని అన్నాడు. మూడు రోజుల క్రితము మేము ఒక స్థలములో కూర్చొన్నాము, మరియు ఈ ఉదయమున సంభవించే సమస్తమును ఆయన చెప్పకపోతే, నేను ఇక్కడ నిలబడి యుండేవాడను కాదు. మీరందరూ ఆయన సిద్ధాంతము మీద ప్రశ్నించుటకు నిశ్చయించుకొని యున్నారని అతడు నాతో చెప్పాడు. మరియు నేను ఆ ఇతర స్థలమును కాన్సిల్ చేసి, ఇక్కడ యుంటానని అతడు నాతో చెప్పాడు. కచ్చితముగా డాక్టర్. మెడ్ మరియు ఈ ప్రజలు ఎలా కూర్చొనియుంటారో అతడు నాకు చెప్పాడు, మరియు వాళ్ళిక్కడ అలాగే యున్నారు." అతడన్నాడు, "మీరు అతనితో సమ్మతించకపోవచ్చు, కాని, నేను ఒక్క సంగతి చెపుతాను, అదేమిటంటే అతడు దేనిని ఆలోచిస్తాడో దానిని బట్టి నిర్భయముగా యుంటాడు."

అతడన్నాడు, "ఇప్పుడు, బ్రెన్‌హాం సోదరుడా, నట్టిల్లు నీదే."

339 నేనన్నాను, "మనము ప్రారంభించకముందు..." నేను ఈ ఉదయమున నేను ఏమి చేశానో, దానిని చదువుతాను. "'ఆ పరలోక దర్శనమునకు నేను అవిధేయుడను కాదు.'" నేనన్నాను, "ఇప్పుడు దీనిని మనము పరిష్కరిద్దాము. ఇప్పుడు, మీరందరు దైవత్వపు పండితులైయున్నారు; మరియు నేను, నాకై నేనుగా ఇక్కడ నిలబడియున్నాను." నేనన్నాను, "అది ఆలాగైనట్లైతే, యేసు' నామములో బాప్తిస్మము మీద, మీరు నన్ను ప్రశ్నించగోరుచున్నాను. దానితో మొదట మనము ప్రారంభిద్దాము. మీ మనుషులలో ఒకరు, నేను బోధించే దేనిమీదనైనా, మీ బైబిలు తీసుకొని వచ్చి, ఇక్కడ నా ప్రక్కన నిలబడండి." "దేవుని వాక్యముతో నా ప్రక్కన నిలబడి, అది తప్పు అని నిరూపించండి," అన్నాను. నేను వాళ్ళ కొరకు కనిపెట్టాను. ఎవరూ ఏమీ మాట్లాడలేదు. నేనన్నాను, "మీలో కొందరు ఇక్కడకు వచ్చి, నా ప్రక్కన నిలబడండి." "మీతోయున్న సంగతి ఏంటి? అలాగైతే, నా ప్రక్కన నిలబడుటకు భయపడినట్లైతే నా వెనుక నిలబడండి."

340 అది వారు భయపడునది నాకు కాదు; అది సర్వశక్తిగల దేవుని దూతయై యున్నాడు. అదేమనగా, వారికి తెలుసు, ఆయన నన్ను రమ్మని ముందుగా చెప్పినట్లైతే...నేను తలంచిన దానికంటే సహితము వారు ఎంతో చురుకుగా యున్నారు. అక్కడ నిలబడుట కంటే ఎక్కువ వారికి తెలుసు. హ-హ. మీకు తెలుసు, మీరునూ ఆ సమయములలో యుండియున్నారు. కాని వారు దానిని చేయలేదు. విషయము ఏమిటి, అది ఎంతో గొప్పదైయున్నట్లైతే, అది సత్యమైయున్నదని కూడా వారికి తెలుసు?

341 నేను దానిని టేపు మీద యుంచాను, మరియు ఎక్కడైనా యుంచగలను; ఏ సోదరుడితోనైనా, క్రైస్తవ విధానములో, నేను దానిని గూర్చి మాట్లాడుటకు

సిద్ధముగా యున్నాను. నేను ఎవరితోనూ వాదించను; కాని మీరు వచ్చి, వాక్యము ద్వారా దానిని తప్పు అని రుజువు చేయండి. ఇప్పుడు నీ పాఠ్యగ్రంథము ద్వారా కాదు; డాక్టర్ పలానా——పలానా, లేక పలానా——పలానా పరిశుద్ధుడు చెప్పాడు అనుట కాదు. దేవుడు ఏమి చెప్పాడో నేను తెలుసుకొనగోరుదును. అదియే మూలము. అది ఏమిటో నేను తెలుసుకోవాలి. వారు దానిని చేయలేకపోయారు.

342 చూడండి, ఇప్పుడు, అది ఏడు స్వరముల కొరకు సమయమైయున్నది. అలాగైతే ఏడు స్వరములకు అది సమయమైయున్నది, అప్పుడు ప్రకటన 10 బయలుపర్చబడుతుంది, అప్పుడు ఆ గ్రంథము ముగించబడుతుంది. ఇప్పుడు గమనించండి, వినండి.

343 ఇప్పుడు, నేను ఎక్కువ సమయము మిమ్మును ఉంచను. ఇక్కడ మిమ్ములను నేను అలసిపోయినట్లు చేయుచున్నాను. ఇప్పుడు ఇరవై నిముషములు తక్కువ పదిగంటలైనది. [సంఘము, "లేదు. ముందుకు సాగండి!" అన్నారు.——సంపా.] ఇప్పుడు, జాగ్రత్తగా వినండి. మీరు నిలబడి, మీ స్థలములను మార్చుకొనుచున్నారని నాకు తెలుసు. సంఘము పూర్తిగా సిద్ధమైనట్లైతే, ఆ ప్రకారము, మనము ఇరుకుగా తిమ్మిరి పట్టినట్లు యుండవలసిన పనిలేదు. అప్పుడు ఒక దినమంతా మనము బోధించుటకు తీసుకొనవచ్చును.

344 ఇప్పుడు, గమనించండి. ఇప్పుడు చూడండి. ఏడు స్వరములు, ఏడు ఉరుములై ప్రేలినవి.

దేవా, మాకు సహాయము చేయుము. నేను తప్పుయై యున్నట్లైతే, ప్రభువా, నన్ను క్షమించుము.

345 నేను మిమ్మును ప్రశ్న అడుగుచున్నాను. ఈ శబ్దము మ్రోగినపుడు, అది ఉరుముతో ప్రేలినది. మీరు గమనించారా, అదే, ఏడు సంఘ కాలములను వెంబడించవలసిన ఏడు ముద్రలు; మొదటి ముద్ర విప్పబడినపుడు, అక్కడ ఒక ఉరుము ఉన్నది? గ్రంథములోని మొదటి ముద్ర తెరవబడినపుడు, అక్కడ ఒక ఉరుము ఉన్నది, గ్రంథము బయట యున్న మొదటి ముద్ర, అదే మార్గములో విప్పబడదా? [సమాజము "ఆమేన్," చెప్పింది.——సంపా.] దేవుడు తన ప్రణాళికను మార్చడు. ప్రకటన 6వ అధ్యాయము వైపు తిరుగుదాము.

> *ఆ గొఱ్ఱెపిల్ల ఆ యేడు ముద్రలలో మొదటిదానిని విప్పినప్పుడు నేను చూడగా ఆ నాలుగు జీవులలో ఒకటి రమ్ము అని ఉరుము వంటి స్వరముతో చెప్పుట వింటిని.*

346 ఇప్పుడు, అక్కడ మరొక ఉరుము ఎన్నడూ లేదు. "ఏడవ ముద్ర విప్పబడినపుడు, పరలోకమందు ఇంచుమించు అరగంటసేపు నిశ్శబ్దముగా వుండెను." కాని మొదటి ముద్ర విప్పబడినపుడు, అక్కడ ఒక ఉరుము ప్రేలియున్నది.

347 ఓ, సంఘమా, అది కావచ్చునా? మనము అంతే దూరములో యున్నామా? స్నేహితులారా, ఆలోచించండి. బహుశా. అది కాదని నా నిరీక్షణ. కాని అదియైయున్నట్లైతే? ఉరుము ఏమైయున్నది? దేవుని ముందు తెరువబడియున్న బైబిలు ముందు, నేను అబద్ధమాడుట లేదు. ప్రేలుడు, భూమిని కదిలించి వేసింది!

348 బైబిలులోని ఏడు ముద్రలలో ఒకటి తెరవబడినపుడు, అది ఒకటి సరిగా ముందుకు వచ్చింది, కాని ఒక ఉరుము సమస్తమును కదిలించింది, ఒక ఉరుము. అలాగైతే, ఆ వెనుక యున్న ముద్రలు తెరవబడినట్లైతే, అది కూడా ఒక ఉరుముగా యుండదా? నాకు తెలియదు. నేను చెప్పలేను.

349 అక్కడ ఒక ఉరుమున్నది, మొదటి ముద్ర, మరియు ఒక ముద్ర ఉరుమై యున్నది. ఆ సమయములో బూర తెరవబడింది. మరియు బూర పెంతెకొస్తు నొద్ద, నిజానికి ఊదబడింది. నేను దానిలోనికి వెళ్ళను.

350 ఇప్పుడు, దర్శనము లేఖనానుసారమైనదైతే; నేను మాట్లాడుచున్న దర్శనము, గత శనివారము నేను చూసినది. ఇప్పుడు, అది ఒక వారము క్రితము. ఇప్పుడు గుర్తుంచుకోండి, ఇక్కడ, ఒక దర్శనము లేఖనానుసారమైనదైతే, అది తప్పక లేఖనము ద్వారా అనువదించబడాలి, లేక అదే లేఖనము యొక్క కొనసాగింపై యుండాలి. [సోదరుడు బ్రెన్‌హాం ఆగియున్నాడు——సంపా.] నేను కొంచెము ఆగాను, ఆ ప్రకారము అది లోపల నానుతుంది.

351 నేను చూసియున్నది, అది ఏమైయున్నది, నాకు తెలియదు, కాని నేను మరణమగునట్లు భయపడుతున్నాను. మనము వ్యర్థము చేసియున్నామా? మనము అంతములో యున్నామా? గుర్తుంచుకోండి, ఇది సంభవించినప్పుడు, ఈ దూత చెప్పింది, “ఇక సమయము ఎంతమాత్రము ఉండదని,” అతడు ఒట్టు పెట్టుకొన్నాడు. దీనిని మనము నిజముగా గ్రహించామా అని నేను ఆశ్చర్యపడతాను.

352 నీవంటావు, “బాగుంది, అది ప్రేలుడు వలె కనబడుచున్నది...” సోదరుడా, మీరు అనుకొనని ఘడియలో ఆయన వచ్చును. నీవు నీ చివరిసారి దానిని వింటావు.

353 ఇప్పుడు, అది తేటగా యున్నదా? మొదటి ముద్ర విప్పబడినప్పుడు, ఆ గ్రంథము లోపల యున్న ముద్రలు, ఈ మర్మములు ముందుకు ధ్వనించినవి: నీతీకరణము, శుద్ధీకరణము, రోమన్ కాథలిక్ సంఘము, ప్రొటస్టెంటులు! వారి యొక్క చిన్న చిన్న యుద్ధములు దేవుని వాక్యములో ఈ వదులుగాయున్న చివరలను మిగిల్చినవి, ఇప్పుడు ఏడవ దూత వచ్చి, వాటన్నిటిని ప్రోగు చేసి వివరిస్తాడు. చూడండి? తరువాత అతడు ముగిస్తాడు, ఏడు ఉరుములు బయటకు ధ్వనించును.

354 యోహాను వ్రాయుటకు ప్రారంభించాడు, “దానిని వ్రాయవద్దు, ముద్రించుము,” అని చెప్పబడింది.

355 ఆ గ్రంథము లోపల యున్న ముద్రలలోని, “మొదటి ముద్ర విప్పబడింది,” అది ఉరుముతో తెరవబడింది. హా!

356 అది లేఖనమై యున్నట్లైతే, అది కేవలము...ఏ లేఖనమైనా...ఏదైనా అది బైబిలుగా యుండవలసియున్నది...

357 అక్కడ ఒక “శుద్ధి చేయు స్థలము” యున్నదని, అలాటి వాటిని నీవు నాకు చెప్పలేవు. దానిని బలపరిచే ఏ లేఖనము బైబిలులో లేదు. మక్కాబీయుల గ్రంథమని, అలాటివి నీవు నాకు చెప్పలేవు, అవి పరవాలేదు...“మరియు దానియేలు నాల్గవ గ్రంథములో, అక్కడ దూత అతని తలను లాగి, క్రింద కూర్చో

పెట్టిందని," అలాటిది బైబిలులో ఎన్నడూ సంభవించి యుండలేదు. అక్కడ, "నజరేయుడైన యేసు ఒక చిన్న పిట్టను మట్టితో చేసి, దానికి కాళ్ళు పెట్టి, 'అయ్యో! చిన్న పక్షి ఎగిరిపో,'" అనేది అది బుద్ధిహీనత. దానిని బలపర్చుటకు బైబిలులో అక్కడ ఏమియును లేదు. కాబట్టి అది వెర్రిగా చేయలేదు. అనువాదకులు ఏ సిద్ధాంతములు, వెర్రితనమును కనీసము దానికి కలుపకుండా యుండునట్లు దేవుడు చూసియున్నాడు. వారు మంచి ప్రజలే, మక్కాబి సోదరులు. వారు అంతమట్టుకే యైయున్నారు. వాళ్ళు మంచి వారు కాదని నేను అనను. కాని అది లేఖనానుసారమైనది కాదు.

358 అది యేసుక్రీస్తు యొక్క సంపూర్ణమైన ప్రత్యక్షతయై యున్నది. "దానికి ఏదియు చేర్చకూడదు లేక దాని నుండి ఏదియు తీసివేయకూడదు." ఆలాగున మనము దానిని అక్కడ యుంచినట్లైతే, అది మిగిలిన లేఖనము లన్నిటితో పనిచెయ్యదు. అక్కడ బైబిలులో అరవై ఆరు గ్రంథములున్నవి, దానిలో ఒక్కమాట ఇతర మాటలతో విభేదించదు.

359 అలాగైతే, ఈ బూరలు ధ్వనించుటకు లేక ఏడు ఉరుములు ముందుకు రాబోవుచున్నవాటికి, మర్మములకు, చివరి ముద్రలకు అది కొనసాగింపై యున్నది, అది మిగిలిన లేఖనముతో పోల్చబడి, సంపూర్తి చేయవలసియున్నది. వాటిలో మొదటిది, ఉరుము వంటి ప్రేలుడుతో తెరవబడియున్నట్లైతే, ఆ గ్రంథమే వెనుక యున్న, రెండవది కూడా ఆలాగునే యుంటుంది. ఏమి సంభవిస్తుందో గమనించండి. ఒక దర్శనము లేఖనానుసారముగా యున్నట్లైతే, అది తప్పక లేఖనము ద్వారా అనువదించబడవలసియున్నది, లేక అదే లేఖనము యొక్క ఒక కొనసాగింపై యుండాలి.

360 గమనించండి, ప్రకటన 3 మరియు 4 అధ్యాయములు, "ఏడు ఉరుములు." ఏడు ఉరుములు, తరువాత గమనించండి. 3 మరియు 4, తరువాత (ఏమిటి?) బలిష్ఠుడైన దూత నుండి ఒట్టు, అదే "కాలము సమాప్తమైనది." ఈ ఉరుములు, మీరు చూడండి, వాటి స్వరములను ముందుకు తెచ్చినవి, అప్పుడు దూత...

361 దానిని కొంచెము ఆలోచించండి! "ఒక దూత, మేఘమును ధరించుకొని ఉండెను, మరియు ఇంద్రధనుస్సు ఆయన తల మీద యుండెను." ఎందుచేత, నీకు తెలుసా, అది ఎవరో. "ఒక పాదము సముద్రము మీదను, మరొక పాదము భూమి మీదను మోపి, ఆ దూత తన కుడి చెయ్యి ఆకాశము తట్టు ఎత్తి, ఒట్టు పెట్టుకొనినప్పుడు, 'ఏడు ఉరుములు వాటి వాటి స్వరములను పలికెను,' అదే 'ఇక సమయము ఎంతమాత్రమును ఉండదు.'"

362 దేవుని మర్మముల యొక్క పరిచర్య ముగించబడినట్లైతే, ఆ ఏడు మర్మములు ముందుకు వస్తున్నట్లైతే ఏమిటి? ఒక దీనమైన, చిన్న మనవంటి సంఘమునకు, సర్వ శక్తిగల దేవుడు వచ్చి, తన ప్రజల యొక్క దయనీయమైన స్థితిని గౌరవించాడు! నీవంటావు, "ఏమిటి? నేను ఆలాగున తలంచను." అది ఆలాగున యుండకపోవచ్చు. కాని అది ఆలాగున యున్నట్లైతే? అప్పుడు, సమయము ముగిసిపోయినది. దానిని నీవు యోచిస్తావా? తీవ్రముగా యుండండి. అది నీవు తలంచుట కంటే ఆలస్యమవుతుంది.

363 అదిగో ఆ వెనుక, ఈ నక్షత్రములు వాటి రాశిలోనికి కూడియున్నవి! ఆ దూత వచ్చి అన్నాడు, "యోహాను వచ్చి పాత నిబంధనను చుట్టివేసి, క్రీస్తును ముందుకు పరిచయము చేసినట్లుగా, ఒక వర్తమానము విడిగాయున్న చివరలను చుట్టివేసి, ఆయన రాకడకు ముందు, చివరి దినముల యొక్క వర్తమానము మెస్సీయాను పరిచయము చేస్తుంది."

364 గమనించండి, ఆ బలిష్ఠుడైన దూత, "సమయము ఇక ఎంతమాత్రము ఉండదు," అని ఒట్టుపెట్టుకొని ప్రమాణము చేశాడు.

365 ఇప్పుడు, నేను మిమ్మును ఎక్కువ సమయము ఉంచను. ఒక్క నిముషము, దీనిని కొంచెము ఆలోచించండి.

366 ఇప్పుడు వినండి. ఈ దూత పరలోకము నుండి దిగి వచ్చియున్నాడు. చూడండి? ఈ ఇతర ఏడు సంఘకాలము దూతలు, భూ సంబంధమైన దూతలు. కాని ఈ దూత---వర్తమానమంతయు ముగించబడింది; ఏడవ దూత మొత్తమును చుట్టివేసింది. మరియు ఈ దూత భూమి మీదకు వచ్చుటలేదు; ఇతర సంఘ కాలముల వర్తమానికుల వలె అతడు మనిషి కాదు; ఇది సమాప్తమైనది. కాని, ఈ దూత తరువాత ప్రకటనను తెస్తున్నాడు. ఒక దూత అనగా, "వర్తమానికుడు." ఆయన అగ్ని వలె వెలుగును ధరించి పరలోకము నుండి, మేఘములో దిగివస్తున్నాడు, ఒక ఇంద్రధనుస్సు ఆయన తలమీద యుండెను. ఇంద్రధనుస్సు ఒక నిబంధనయై యున్నది. అది క్రీస్తు, "ఒక పాదమును భూమిమీద, మరొక పాదమును సముద్రము మీద మోపి, 'ఇక సమయముండదని,' ఒట్టుపెట్టుకొన్నాడు."

అయ్యలారా, మనము ఎక్కడ యున్నాము? దీనిని గూర్చి ఇదంతా ఏమిటి? నేను మిమ్మును అడుగుచున్నాను.

367 ఇతర దూతలు, వర్తమానికులైన భూ సంబంధమైన మనుషులు. కాని ఈ దూత---ఈ మాటలు చెప్పినది, "లవొదికయలోయున్న సంఘపు దూతకు," "ఎఫెసులో యున్న సంఘపు దూతకు," వీళ్ళు భూసంబంధమైన వర్తమానికులు; సంఘమునకు చూడండి, మనుషులు, వర్తమానికులు, ప్రవక్తలైయున్నారు.

368 కాని, ఈ దూత భూమి మీద నుండి రాలేదు. ఆయన పరలోకము నుండి వచ్చాడు, కారణమేమనగా మర్మమంతయూ సమాప్తమైనది. మర్మము సమాప్తమైనపుడు, ఆ దూత, "ఇక సమయముండదని," అన్నాడు, మరియు ఏడు ఉరుములు, వాటి స్వరములను బయటకు పలికినవి.

369 ఎత్తబడు విశ్వాసములో ప్రవేశించుటకు, అది ఏదో మనము ఎరుగవలసినదైయున్నట్లైతే? అదేనా? మనము పరుగెత్తుదామా, గోడలపై గంతులు వేద్దామా? ఏదో సంభవించుటకు సమయమైయున్నట్లైతే, ఈ పాత, చెరుపబడిన, క్రూరమైన దేహములు మార్పు చెందబోవుచున్నవా? నేను దానిని చూచుటకు జీవించగలనా, ఓ, దేవా? అది నేను చూచుటకు ఎంతో దగ్గరగా యున్నది? ఇదేనా ఆ తరము? అయ్యలారా, నా సోదరులారా, అది ఎంత సమయము అయింది? మనమున ఎక్కడ యున్నాము?

370 మనము ఏ దినమున జీవించుచున్నామో, చూడటానికి, గడియారమైన కాలెండర్‌ను చూద్దాము. ఇశ్రాయేలు పాలస్తీనాలోని, ఆమె యొక్క జన్మ భూమిలో

యున్నది. ధ్వజము, దావీదు యొక్క ఆరు మొనల నక్షత్రపు జెండా (రెండు వేల సంవత్సరముల క్రితము, అవును, దరిదాపుగా రెండువేల ఐదు వందల సంవత్సరముల క్రితము) అతి ప్రాచీనమైన జెండా ఎగురుచున్నది. ఇశ్రాయేలు తిరిగి తన జన్మ భూమిలో యున్నది. “అంజూరపు చెట్టు చిగురించినపుడు, ఇవన్నియు నెరవేరువరకు, ఈ తరము గతించదు.”

దేశములు బ్రద్దలగుచున్నవి, ఇశ్రాయేలు మేల్కొనుచున్నది,
ప్రవక్తలు ముందుగా చెప్పిన సూచనలు;
హింసతో భీతులు చుట్టుముట్టబడ్డాయి, అన్యుల దినములు లెక్కించబడినవి;
“ఓ విడువబడినదానా, నీ యజమానుని యొద్దకు తిరిగిరమ్ము.”

విమోచనా ఘడియ సమీపమైనది,
మనుషుల హృదయములు భీతితో ఆగిపోవుచున్నవి;
ఆత్మతో నింపబడుము, మీ దీపములు తేటగా చక్కపెట్టుము,
పైకి చూడుము, మీ విమోచన సమీపమైయున్నది!

అబద్ధ ప్రవక్తలు అబద్ధమాడుచూ,
యేసుక్రీస్తు మన దేవుడై యున్నాడన్న దేవుని సత్యమును వారు నిరాకరించుచున్నారు.

అది సత్యమైయున్నది, నీకు తెలుసా! అవును.

అయితే అపొస్తలులు నడిచిన బాటలో నడువుము.
ఏలయనగా విమోచనా దినము సమీపమై యున్నది,
మనుషుల హృదయములు భీతితో ఆగిపోవుచున్నవి;
ఆత్మతో నింపబడుము, మీ దీపములు తేటగా చక్కపెట్టుము,
పైకి చూడుము, మీ విమోచన సమీపమైయున్నది!

371 అది నీవు అనుకొన్నదానికంటె అతి సమీపమై యున్నది. అది నన్ను భయపెట్టింది. ఓ, నేను తగినంతగా చేయలేదు. మనము ఎక్కడయున్నాము?

372 “సమయము ఇక ఎంతమాత్రము ఉండదు.” సమయము సమాప్తమైనదని ఆయన ప్రకటిస్తాడు. ఏమి సంభవిస్తుంది? ఏమి సంభవిస్తుంది? సోదరులారా, అది ఆలాగునే యున్నదా? తీవ్రముగా ఆలోచించండి. అది ఆలాగున యున్నట్లైతే, అప్పుడు ఏడు ఉరుముల చేత పిరమిడ్ కప్పు వేయబడుతుంది.

373 మీకు పిరమిడ్ వర్తమానము గుర్తున్నదా? అది తలరాయియై యున్నది. అది ఏమి చేసింది? మనము విశ్వాసమునకు కలిపినపుడు, పరిశుద్ధాత్ముడు ఆ వ్యక్తికి కప్పు వేసి ముద్రిస్తాడు; నీతి, దైవభక్తి, విశ్వాసము, మొదలగునవి, ఏడు విషయములు మనము పొందువరకు, దానికి కలుపుచునే యుండాలి. మరియు ఏడవది ప్రేమయై యున్నది, అది దేవుడై యున్నాడు. ఆ ప్రకారమే ఆయన ఒక వ్యక్తిని తయారు చేస్తాడు, మరియు అతనికి కప్పు పెట్టి, పరిశుద్ధాత్మతో అతనిని ముద్రిస్తాడు.

374 అప్పుడు, అది ఆలాగున్నట్లైతే, ఆయన ఏడు సంఘకాలములను కలిగియున్నాడు, వెనుకకు తెచ్చుటకు, దానికొరకు పోరాడిన, ఏడు మర్మములు ధ్వనించుటను ఆయన కలిగియున్నాడు. మరియు ఇప్పుడు తలరాయి వచ్చి, సంఘమునకు కప్పు వేస్తుంది. సోదరులారా, ఉరుముల భావము అదేనా? అయ్యాలారా, మనము ఎక్కడ యున్నాము?

375 జూని, నేను నీ కలను తీసుకొంటాను. చూడు, జూనియర్, ఎన్నడైనా పిరమిడ్ వర్తమానము బోధించుటకు ఎన్నో నెలల ముందు, ఈ కలను అతడు చూశాడు.

నీవంటావు, "ఒక కల విషయము ఏమిటి?"

376 నెబుకద్నెజరు కన్న కలను, దానియేలు అనువదించాడు, అన్యుల కాలము యొక్క ప్రారంభము మరియు దాని అంతమును గూర్చి చెప్పాడు. అది కచ్చితముగా ఆ విధముగానే జరిగింది. ఒక్క రవ్వ తప్పిపోలేదు.

377 మీరు గమనించారా? ఆ చేవ్రాత రాళ్ళపై యున్నది...నేను దానిని వారి కొరకు అనువదిస్తున్నాను. వారు ఉప్పొంగిపోయారు. అది, "దేవుని యొక్క మర్మమై," యున్నది, ఎన్నో యేండ్లుగా అది అర్థము కాకుండెను. అది అదియేనా?

378 అప్పుడు గమనించండి. ఒక మర్మమైన మార్గములో, గాలిలో నుండి ఒక పదునైన పరికరమును మేము పట్టుకొన్నాము, అది దాని పైభాగమును తెరచింది. మరియు అక్కడ తెల్లని బండరాయి యున్నది, కాని అది అనువాదము చేయబడలేదు. దానిమీద ఏ అక్షరములు లేవు. నేను దానిని అనువదించలేదు, జూనియర్. నేను దానివైపు చూసి, "దీనిని చూడండి," అని సోదరులతో అన్నాను, మరియు అది ఈ రాత్రి నెరవేరింది.

379 వాళ్ళు దానిని చదువుచుండగా, నేను పశ్చిమానికి జారుకొన్నాను. దేనికొరకు? బహుశా దాని శిఖరము మీద వ్రాయబడిన అనువాదమును గ్రహించటానికి. అది అదియేనా?

380 ఆ ప్రేలుడు, మొన్నటి ఉదయమున, ఈ కట్టడము అంత ఎత్తుగా, ఆ దూతల సమూహములోనికి, తిన్నగా నన్ను గాలిలోనికి ఎత్తివేసింది, ఏడు దూతలు పిరమిడ్ ఆకారములో యున్నవి. ముందుకు రాబోవుచున్న ఉరుములు అవియేనా? అదే కావచ్చా?

381 అతని యొక్క కల ప్రకారము, ఇదంతయూ అనువదించబడింది. దేవుని యొక్క వాక్యము ప్రకారము, ఏడవ దూత, ఏడవ వర్తమానమును సమాప్తము చేస్తాడు, తరువాత ఏడు ఉరుములు. తలరాయి దానిపైకి దొర్లించబడటము అతడు చూశాడు.

382 అదే, ఏడు ముద్రలు బయలుపర్చబడవలెనని అనేకమందికి తెలియదు. ప్రకటన మీద నేను అనేకమంది గ్రంథములు చదివాను, దానిమీద వారు ఎన్నడూ మాట్లాడుటను నేను వినలేదు. వారు దానిని దాటివెళ్ళారు. కాని అది ఇక్కడ యున్నదని నేను మీకు చెప్పాను.

383 అది ఏమైయున్నదో నాకు తెలియదు. అది అదియేనా? దేవా, మాపట్ల కనికరము చూపుము! అది ఆలాగుయైయున్నట్లైతే, మనము తీవ్రమైన ఘడియలో

యున్నాము. ఇప్పుడు, ఒక్క నిముషము, చూడండి. అది ఆలాగున యైయున్నట్లైతే, ఈ రాళ్ళ మీద వ్రాయబడియున్న మర్మము సమాప్తము చేయబడింది.

384 దానికి ఒక కలను ఇవ్వగలిగే, దైవభక్తిగల ప్రజల మధ్య సంఘములో నేను కూర్చొన్నందుకు సంతోషిస్తాను. జూనియర్ జాక్సన్ సంఘమునకు, సోదరుడు నెవిల్ సంఘమునకు, ఈ సంఘములో కూర్చొండియున్న ప్రజలకు, నేను దీనిని పరిచయము చేస్తున్నందుకు సంతోషిస్తాను, మరియు బైబిలు చెప్పింది, "అంత్య దినములలో వారు కలలు కంటారు." మరియు అది ఇక్కడ యున్నది. దాని వైపు చూడండి, అది వాక్యముతో పోల్చబడుచున్నది.

385 దానిని గూర్చి నాకు ఏమీ తెలియదు, ఒక ప్రేలుడు సంభవించింది, మరియు ఏడుగురు దూతలు నిత్యత్వము నుండి ఇక్కడకు వచ్చారు. నేనన్నాను, "ప్రభువా, నీవు నన్ను ఏమి చేయమంటావు?" అది చెప్పబడలేదు. నేను వెళ్ళి, మొదటగా కనుగొనాలి. నాకు తెలియదు. అది కనీసము అదియై యుండలేదు. నాకు తెలియదు. నేను కేవలము చెపుతున్నాను, "అది అదేయై యున్నట్లైతే?" అది లేఖనానుసారమైనట్లైతే, అది దానికి దగ్గరగా ధ్వనిస్తుంది. నీవు ఆలాగు అనుకొనవా? [సమాజము "ఆమేన్," చెప్పింది.—సంపా.]

386 చూడండి, తరువాత, తలరాయి అనువదించబడలేదు. చూడండి? "పశ్చిమానికి వెళ్ళి, తిరిగి వచ్చాను." లేక, ఈ ఏడుగురు దూతలు, ఒక రాశిగా నా యొద్దకు వచ్చినవి, ఇది అదియేనా?

387 మరియు పునరుత్థాన దినమున నేను మిమ్మును కలుసుకొన్నప్పుడు, నేను అబద్ధమాడలేదని, మీరు చూస్తారు; దేవుడే, నా న్యాయాధిపతి.

388 లేక, మొన్నటి దినమున నేను మాట్లాడినది, రెండవ ముమ్మరము ఇదియేనా? అది ఏదో సంఘములో నుండి వచ్చునది యైయున్నదా? నాకు తెలియదు. నేను దాని మీద కొంచెము ఉండవచ్చు, కాని నేను ముందుకు వెళతాను.

389 అది అదియే కావచ్చా, బలమైన ఉరుము, లేక ఏడవ దూత ఏడులో, ఒక కూటమిగా, ఏడవ కాలపరిమితి కూటమిగా, వాటి యొక్క పిరమిడ్, ఒక రూపములో (మూడు ఇటు, మరియు పైన ఒకటి యున్నది), వారు నిత్యత్వము నుండి, రాలి పడ్డారు? అది అదియేయై యుంటుందా?

390 ఇదేనా ఏడు ఉరుముల యొక్క మర్మము, అది తలరాయిని వెనుకకు తెస్తుందా? మీకు తెలుసా, పిరమిడ్ ఎన్నడూ కప్పు వేయబడలేదు. తలరాయి ఇంకనూ రావలసియున్నది. అది నిరాకరించబడింది. సహోదరీ, సహోదరులారా, అది అదియేనా?

391 లేక, మూడు, నాలుగు సంవత్సరముల క్రితము, ఆయన చెప్పిన మూడవ ఈడ్పు ఇదేనా?

392 మొదటి ఈడ్పు, మీకు గుర్తున్నదా, ఏమి సంభవించిందో? నేను దానిని వివరించుటకు ప్రయత్నము చేశాను. ఆయనన్నాడు, "దానిని చేయవద్దు."

393 రెండవ ఈడ్పు, ఆయనన్నాడు, "దానిని ప్రయత్నము చేయవద్దు." ఎలాగో, నేను వెనక్కి లాగుకొన్నాను. మీకు గుర్తున్నదా? [సమాజము "అవును," అని చెప్పింది.—సంపా.] అందరికీ గుర్తున్నది. అది టేపు మీద సమాప్తమై యున్నది.

394 తరువాత ఆయన అన్నాడు, "అక్కడ ఒక మూడవ ఈడ్పు వచ్చుచున్నది, కాని దానిని వివరించుటకు ప్రయత్నము చేయవద్దు." చూడండి, ఈ రాత్రి, నేను దానిని ఎలా సమీపించానో? నాకు తెలియదు. కాని, నేను నా సంఘమునకు ఏదో చెప్పుటకు బాధ్యుడనై కట్టుబడియున్నాను. మీరు మీ సొంత ముగింపును లాగుకోండి.

395 ఇప్పుడు, ఇది తెరవబడు మర్మముగా వుండి, క్రీస్తును, మరియు సంఘమునకు ఒక శక్తిని తెస్తుందా? చూడండి? మనము ఇదివరకే...

396 మారుమనస్సును మనము నమ్ముతాము, యేసుక్రీస్తు నామములో బాప్తిస్మము పొందుటను. పరిశుద్ధాత్మను పొందుటను మనము నమ్ముతాము. ఆదిమ సంఘము కలిగియున్న అద్భుతములను, సూచక క్రియలను, మహాత్కార్యములను మనము కలిగియున్నాము. నిజానికి, అపొస్తలుల కార్యములలో వ్రాయబడిన వాటికంటే ఎక్కువ, ఈ చిన్న మంద మధ్యలో, ఈ అతి చిన్న దీనమైన పరిచర్యలో మన గుంపు మధ్యలో జరిగించబడ్డాయి. ప్రపంచమంతా సంగతి ఏమిటి? చూడండి? అదేవిధమైన కార్యములు, అపొస్తలుల కార్యముల గ్రంథములో వ్రాయబడిన వాటికంటే ఎక్కువ, ఇక్కడ వ్రాయబడియున్నవి! మృతులు సజీవులుగా లేపబడుట! గుర్తుంచుకోండి, యేసుక్రీస్తు ద్వారా, ముగ్గురు చనిపోయినవారు లేపబడ్డారు. వైద్యులు ధృవీకరించినట్లు, మనము ఐదుగురు మృతులు లేపబడుటను కలిగియున్నాము. చూడండి?

397 "నేను చేయు క్రియలు కంటే ఎక్కువ, మీరును చేస్తారు," అని కింగ్ జేమ్స్ అనువాదము చెపుతుంది, "గొప్పవి," అని, కాని మనము వాటికంటే గొప్పవి చేయలేము. కాని వాటి కంటే ఎక్కువ చేస్తాము! అప్పుడు, ఆయన ఒకే వ్యక్తిలో యున్నాడు; ఇప్పుడు ఆయన మొత్తము సంఘములో యున్నాడు. చూడండి? "వీటికంటే మీరు ఎక్కువ చేస్తారు, కారణమేమనగా నేను నా తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను."

398 ఒకవేళ ఇది మూడవ ఈడ్పు అయినట్లయితే, అప్పుడు అక్కడ గొప్ప పరిచర్య ఉండవచ్చు. నాకు తెలియదు. నేను చెప్పలేను. నాకు తెలియదు.

399 గమనించండి. మూడవ ఈడ్పు, ఒక్క నిముషము, దాని మీద మనము ఆగుదాము. దర్శనములో, మొదటి ఎగురుటలో అవి చిన్న వర్తమానికులైన పక్షులై యున్నవి; అక్కడే మనము మొదటిగా ప్రారంభించాము. ఒక వ్యక్తి యొక్క హస్తమును, తీసుకొనుట నుండి అది ఎదిగియున్నది.

400 ఆయన నాకు ఏమి చెప్పాడో, మీకు గుర్తున్నదా? "నీవు యథార్థముగా వున్నట్లైతే, నీవు వారి యొక్క హృదయ రహస్యములనే ఎరుగుట నెరవేరుతుంది." దానిని ఇక్కడ దేశమంతటి గుండా ప్రకటన చేయుట ఎంతమందికి గుర్తున్నది? [సమాజము "ఆమేన్," చెప్పారు.—సంపా.] అది సంభవించియున్నదా? ["ఆమేన్."] కచ్చితముగా. తరువాత అన్నాడు, "భయపడవద్దు. నేను నీతో ఉంటాను." చూడండి? అది ముందుకు వెళుతుంది.

401 ఇప్పుడు, మొదటి ఈడ్పు, చిన్న చిన్న పక్షులు; వాటి పలాయనములు. అవి కాలమును కలుసుకొనుటకు ప్రభువు యొక్క రాకడను కలుసుకొనుటకు వెళ్ళియున్నవి; మొదటి వర్తమానము.

402 రెండవసారి, హృదయ రహస్యములు. ఒక వ్యక్తి యొక్క హస్తమును తీసుకొని, అక్కడ నిలబడి, వాళ్ళు ఏమి కలిగియున్నారో చెప్పటం; తరువాతసారి, వారి యొక్క పాపములను బయలుపర్చి, వారు ఏమి చేయాలో చెప్పింది. అది నిజమేనా? [సమాజము "ఆమేన్," చెప్పింది.—సంపా.] తరువాత, అది పరిపూర్ణముగా, సరిగ్గా దేవుడు చెప్పినట్లుగా నెరవేరింది. మీరు దానికి సాక్షులైయున్నారు, ఆ ప్రకారమే ప్రపంచము, ఆ ప్రకారమే సంఘము దానికి సాక్షులైయున్నారు.

403 నేను, "నేను ప్రభువు దూతను చూసినపుడు, అది ఒక పచ్చగా మండుచున్న అగ్నివలె యున్నది," అని చెప్పినపుడు, ప్రజలు నవ్వి, "బిల్లీ, నీవు ప్రక్కగా వెళ్ళు," అన్నారు. కెమేరా యొక్క యాంత్రిక నేత్రము దానిని ఫోటో తీసియున్నది. నేను అబద్ధమాడుటలేదు. నేను సత్యమును చెప్పుచున్నాను: దేవుడు దానిని రుజువు చేస్తాడు.

404 నేనన్నాను, "చీకటి ఆవరించియున్నది; అది మరణము, నల్లగాయున్నది. మరియు ఇది తెల్లగా యున్నది. ఒకటి జీవము, మరొకటి మరణమైయున్నది." అది అక్కడ వెనుక చిత్రములో యున్నది.

405 జార్జ్. జె. లేసి చెప్పియున్నట్లుగా, "కెమెరా యొక్క యాంత్రిక నేత్రము మనస్తత్వ శాస్త్రమును ఫోటో తీయలేదు." మీరు నన్ను వెంబడిస్తున్నారా? [సమాజము "ఆమేన్," చెప్పింది.—సంపా.]

406 గమనించండి, మొదటి చిన్న పలాయనము; చేయి. రెండవది ఇంకా పెద్దగా తెల్లగాయున్నది, పావురములు; పరిశుద్ధాత్ముడు హృదయ రహస్యములను బయలుపర్చుచున్నాడు. మరియు మూడవ పలాయనము దూతలైయున్నారు (పక్షులు కాదు), దూతలు; అది అంత్యకాలమైయున్నది, దానిది అంతవరకే. సోదరులారా, ఇదేనా ఆ సమయము? ఇదేనా ఆ సమయము?

407 ఇప్పుడు, జాగ్రత్తగా వినండి, దీనిని తప్పుగా అనువదించవద్దు. నేను మిమ్ములను ఒకటి అడుగగోరుచున్నాను.

408 ఒక్క నిముషము మనము వెనక్కు వెళదాము. అది సత్యమని సంఘమునకు తెలుసు. అది సత్యమని శాస్త్రీయ ప్రపంచమునకు తెలుసు. ఈ రాత్రి ఆ ప్రజలు ఇక్కడ కూర్చొనియున్నారు, అనేకులు ఇంకనూ జీవిస్తున్నారు. ఆ స్వరము మాట్లాడినపుడు, వారు ఆ నది యొద్ద నిలబడియున్నారు, ఆ స్వరము ఈలాగు చెప్పింది, "యోహాను మొదటి రాకడ వర్తమానముతో పంపబడియున్నట్లుగా, ఆ ప్రకారమే ఈ రెండవ వర్తమానము, రెండవ రాకడైయున్నది." గుర్తున్నదా? [సమాజము "ఆమేన్," చెప్పింది.—సంపా.]

409 అది ముగించబడినట్లైతే, యోహాను ఏమి చేశాడు? యోహానే ఇలా చెప్పాడు, "ఇదిగో లోక పాపములను తీసివేయు దేవుని గొఱ్ఱెపిల్ల, అది ఆయనే." నా సోదరులారా, ఆ ఘడియే వచ్చియున్నదా? అది వచ్చినదని నేను చెప్పను. నాకు తెలియదు. కాని, నేను మిమ్మును అడుగుచున్నాను. మీరు ఆలోచించాలని కోరతాను. లేక, ఇదేనా ఆ సమయము, మరలా అది, "ఇదిగో దేవుని గొఱ్ఱెపిల్ల?"

410 లేక, మలాకీ 4 యొక్క కాలము, "పిల్లల హృదయము తిరిగి తండ్రుల యొక్క విశ్వాసమునకు తిరుగుటయా?" వాలిపోయి, దేవుని యొక్క మర్మములను అర్థము చేసుకొనలేకపోవుచున్న సంఘమునకు, చివరకు అలాటి ఘనమైన

కార్యములు చేయునట్లు, అది సంఘమునకు, ఒక ప్రేలుడుగా యుంటుందా? ఆ బలమైన ప్రేలుడు ఊడ్చివేయుటను వారు చూసినపుడు, బైబిలు దానిని చేస్తుందని, అది చెప్పినట్లుగా, అది వారి హృదయములను తిరిగి తండ్రులవైపు త్రిప్పుతుందా? లేక, ఈ వర్తమానము, ఇది వరకే జరిగిపోయి, తప్పక అది సంభవించియున్నదా? నాకు తెలియదు.

411 అయ్యలారా, ఇదేనా అంతము యొక్క సూచనయా లేక ఇది సమాప్తమైన సూచనయా? ఇది నాకు చాలా లేఖనానుసారముగా కనబడుచున్నది. నాకు తెలియదు. అక్కడ ఆ దూతలున్నవి. అక్కడ, ఒక ఉరుమువంటి ప్రేలుడున్నది, అది మొత్తం భూమిని కంపించి వేసింది. నేను సత్యమును చెప్పుచున్నానని దేవునికి తెలుసు.

412 సరిగ్గా గుర్తుంచుకోండి, ఏదో సంభవించుటకు నియమించబడియున్నది. అది ఏమిటో నాకు తెలియదు. కాని ఇది అదియేనా? నేను దీనిని చెప్పే కారణమేమనగా, మిమ్మును మీరు సిద్ధము చేసుకోండి! మనము ప్రార్థన చేద్దాము, (ఎలా ప్రార్థిద్దాము?) ఆయన విశ్వాసుల సైన్యములో, మన స్థానము తీసుకొని, మనలను మనము సిద్ధపర్చుకొందాము, ఏలయనగా ఇది మీరు అనుకొన్న దానికన్నా తరువాత కావచ్చు.

413 నేను మీకు తెలుసు, నేను ఎరిగినంత వరకు, ఇంతవరకు, నేను ఎన్నడూ మీకు ఒక అబద్ధమును చెప్పలేదు. సమూయేలు వారితో చెప్పియున్నట్లుగా, “నేను ఎన్నడైనా ప్రభువు నామములో చెప్పినది నెరవేరుట తప్ప, ఏదైనా నెరవేరకుండాయున్నదా?” ఇప్పుడు నేను మీకు చెపుతున్నాను. ఇది ఏమిటో నాకు తెలియదు. ఇది ఏమిటో నేను మీకు చెప్పలేను. నాకు తెలియదు. కాని నేను మీకు సత్యమును చెప్పుచున్నాను. నేను భయపడ్డాను. మీ సోదరుడిగా, గత శనివారము నుండి, నేను భయపడుచున్నాను.

414 ఇది అంత్యకాలము కావచ్చు. ఇది ఇంద్రధనస్సులు ఆకాశము గుండా తుడిచివేయుచూ, ఆకాశముల నుండి ఒక ప్రకటన ఈలాగు చెప్పవచ్చు, “సమయము ఇక ఎంత మాత్రమును లేదు.” అది ఆలాగైయున్నట్లైతే. స్నేహితులారా, మన దేవునిని కలుసుకొనుటకు, మనలను మనము సిద్ధపర్చుకొందాము. అక్కడ విస్తారమైన ఆహారము ఉంచబడియున్నది. దానిని మనము ఉపయోగించుకొందాము. ఇప్పుడే మనము దానిని ఉపయోగించుకొందాము. ఈ వేదిక నుండి, నాతో, నేను దేవునికి మొర్ర పెట్టుతాను. “ప్రభువైన యేసు, నా పట్ల కనికరము చూపుము!” నేను ఎరిగియున్నంత వరకు, శ్రేష్టమైన రీతిలో నేను జీవించుటకు ప్రయత్నించాను. దేవుని వాక్యము నుండి, నేను చేయగలిగిన శ్రేష్టమైన రీతిలో, వర్తమానములను తెచ్చుటకు ప్రయత్నించాను. నా హృదయము దేవునికి తెలుసు.

415 కాని, ఆ దూతల నక్షత్ర రాశి, భూమిని తుడిచి వేసినపుడు, నేను పక్ష రోగిగా మారాను. చాలా సేపటి వరకు నాకు స్పృహలేదు. ఎంతో దీర్ఘ సమయము తరువాత, నా గది గుండా నడిచాను, నా వెన్ను, మెడ నుండి, పై నుండి క్రిందవరకు, పరిపూర్ణముగా, పక్షవాతముతో, ఏ స్పర్శలు నాకు లేవు. నా చేతులతో నేను స్పృశించ లేకపోయాను. దినమంతా ఆలోచించే శక్తిని పోగొట్టుకొన్నాను. నేను గదిలోనికి వెళ్ళి కూర్చొన్నాను.

416 ఆదివారము, నేను ఇక్కడకు మాట్లాడటానికి వచ్చాను, మరియు మాట్లాడుట ద్వారా, దాని నుండి నన్ను నేను కదిలించుకొనుటకు ప్రయత్నించాను. సోమవారమున, మరలా అది అక్కడయున్నది. ఇప్పుడును అది ఇక్కడయున్నది.

417 నాకు తెలియదు. అయ్యలారా, నాకు తెలియదు. నా సోదరులుగా, నేను కేవలము మీతో యథార్థముగాయున్నాను. నాకు తెలియదు. అది సమయమేనా? మర్మములన్నియు సమాప్తమైయున్నవా? ధ్వనించుట అంతా సమాప్తమైయున్నదా? ఆయన వచ్చినపుడు ఇక్కడ కూర్చొనియున్న ఈ చిన్న గుంపు, ఎత్తబడుటలో వెళ్లుటకు, ఒక ఎత్తబడు విశ్వాసమును పొందుటకు, నిజముగా ఈ ఏడు ఉరుములు, ధ్వనించుటకు, ఇది సమయమైయున్నదా? "ఏలయనగా మనము మార్పు చెందుతాము," ఆ దూతలు వచ్చినంత వేగముగా, "ఒక్క క్షణములో, ఒక రెప్పపాటులో; నిద్రించిన వారితో కూడా, ఏకముగా ప్రభువును, మధ్యాకాశములో కలుసుకొనుటకు కొనిపోబడుదుము."

నా ప్రార్థనయేమనగా:

418 దేవా, ఆలాగున్నట్లైతే, నాకు తెలియదు, ప్రభువా. నేను సంఘమునకు సరిగ్గా చెప్పుచున్నాను. అది ఆలాగునయైయున్నట్లైతే, మా హృదయములను సిద్ధము చేయుము. ప్రభువా, ఆ గొప్ప ఘడియ కొరకు మమ్మును సిద్ధపర్చుము. అదే, కాలము యొక్క చరిత్ర అంతటిలో, ప్రవక్తలందరు, దీర్ఘదర్శులందరూ ఆ సమయము కొరకు ఎదురు చూశారు. ప్రభువా, ఏమి చెప్పాలో నాకు తెలియదు. నేను చెప్పటానికి భయపడుతున్నాను, "ప్రభువా, రావద్దు." నన్ను గూర్చి నేను సిగ్గుపడుచున్నాను, నేను ప్రపంచ పరిస్థితులను చూస్తున్నప్పుడు, దానిని గూర్చి నేను చేసిన దానికంటే ఎక్కువ చేయలేకపోయాను. నన్ను గూర్చి నేను సిగ్గుపడుచున్నాను. ప్రభువా, ఒక రేపు అనేది యున్నట్లైతే, నా హృదయమును అభిషేకించుము. నేను చేయగలిగిన సమస్తమును చేయునట్లు, ఇతరులను నీ యొద్దకు తెచ్చునట్లు, నన్ను మరి ఎక్కువుగా అభిషేకించుము. నేను నీవాడను.

419 ఆ దినమున ఆలయములో, వారు, వారి ముఖములను మరియు పాదములను రెక్కలతో కప్పుకొని, "పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు!" అని వాటి రెక్కలతో ముందుకు వెనుకకు ఎగురుచున్నట్లుగా, యెషయా దూతలను చూసిన అనుభూతిని నాకును కలుగుచున్నది! ఓ, ఎలా ఆ యౌవ్వన ప్రవక్త కదిలిపోయియున్నాడో. అతడు ఎలా కొంచెము ఎదిగిపోయాడో. అతడు దానిని చూసినప్పుడు, అతడు దర్శనములను చూసినప్పటికిని, "అయ్యో నాకు శ్రమ!" అని అతడు బిగ్గరగా అరిచాడు.

420 తండ్రీ, బహుశ, మొన్నటి రాత్రి, లేక మొన్నటి ఉదయమున, నేను ఆ దూతలను చూసినపుడు, నేనును కొంతవరకు ఆలాగునే అనుభూతిని చెందాను. అయ్యో, నాకు శ్రమ, నేను అపవిత్రమైన పెదవులు గలవాడను, మరియు అపవిత్రమైన జనుల మధ్య నివాసము చేయుచున్నాను. తండ్రీ, నన్ను శుద్ధిచేయుము.

421 ఇదిగో నేను ఇక్కడయున్నాను. అది ఏమైయున్నప్పటికి, ప్రభువా నన్ను పంపుము. నేను ఈ వేదిక మీద ముప్పయి సంవత్సరముల నుండి నిలబడియున్నాను. ప్రభువా, అక్కడ ఏదైనా నేను చేయాలని నీవు కోరినట్లైతే, నేను

ఇక్కడయున్నాను. ప్రభువా, నేను సిద్ధముగాయున్నాను. అయితే, నేను నీ దృష్టిలో దయపొందుదును గాక. దీనముగా నేను ప్రార్థన చేయుచున్నాను.

422 వారికి ఆహారము పెట్టుటకు పరిశుద్ధాత్ముడు నన్ను పర్యవేక్షకుడిగా ఉంచిన, ఈ చిన్న మంద కొరకు ప్రార్థన చేయుచున్నాను. ప్రభువా, జీవాహారముతో వారిని మేపుటకు, నా సామర్థ్యమంతటిలో నేను ఎరిగినంతమట్టుకు చేశాను. ఎన్నో సంవత్సరముల క్రితము, ఆ దర్శనములో ఒక జీవాహారపు పర్వతముపై, అక్కడ పశ్చిమాన దానిపై యుంచబడింది; ఆ చిన్న పుస్తకము, "ఆ పరలోకపు దర్శనమునకు నేను అవిధేయుడను కాదు." ఇక్కడ అదంతయూ నెరవేరింది, మా ముఖము ముందే తిన్నగా బయలుపర్చబడింది.

423 నీవు దేవుడవైయున్నావు, మరియు అక్కడ నీవు తప్ప మరొక దేవుడు లేడు. ప్రభువా, మమ్మును స్వీకరించుము. మా పాపములను క్షమించుము. నా అవిశ్వాసమంతటిని బట్టి, నా అతిక్రమమంతటిని బట్టి, నేను పశ్చాత్తాపపడుచున్నాను. దేవుని బలిపీఠముపై నేను బ్రతిమిలాడుచున్నాను.

424 నా ముందున్న చిన్న సంఘముతో, ఈ రాత్రి నేను వస్తూయుండగా, విశ్వాసము ద్వారా, దేవుని యొక్క సింహాసనము చుట్టూ, "పరలోకపు స్థలములలో మేము కూర్చొనియుండగా," ఈ కట్టడముల నుండి, ఎత్తబడుటలోనికి మేము కదులుదుము గాక. నీ మర్మములను విప్పుచూ, నీవు చేయు కార్యములను ఎన్నోసార్లు, మేము చూసియుండగా, మా హృదయములు వేడిచేయబడియున్నవి. కాని, ప్రభువా, ఈ రాత్రి, నేను అంతా సొమ్మసిల్లియున్నాను. నాకు శ్రమ!

425 యాకోబు, ఆ దూతలు నిచ్చెన మీద నుండి క్రిందికి దిగుచూ, మరలా పైకి ఎక్కుచున్నప్పుడు, అతడన్నాడు, "ఇది భయంకరమైన స్థలము, ఇది దేవుని ఇల్లు తప్ప మరేది కాదు." అక్కడ బేతేలు స్థాపించబడియున్నది.

426 దేవా, ప్రజలకు అది అర్థము కాదు. అది ఎంతో సంతోషముగా యుంటుందని వారు అనుకొంటారు. కాని, ప్రభువా, ఒక మనిషికి బలవంతుడైన పరలోకపు జీవి యొక్క గొప్ప సముఖములోనికి వచ్చుట, అది ఒక మరణకరమైన, సొమ్మసిల్లే సంగతియైయున్నది.

427 దానిని నడిపించుటకు మరియు కాయుటకు, నీవు నన్ను పంపిన, ఇక్కడయున్న ఈ చిన్న సంఘమును క్షమించమని ప్రార్థిస్తున్నాను. ప్రభువా, వారిని దీవించుము. కాబట్టి, నాకు తెలిసినంత శ్రేష్ఠమైన రీతిలో ఆ దర్శనములు మరియు కలలు చెప్పిన ప్రకారము, నేను చేసియున్నాను. ప్రభువా, వారి కొరకు ఎలా, ఆహారమును దాయాలో, ఆ ప్రకారము దానిని ఉంచియున్నాను. అది ఏమైనప్పటికి, ప్రభువా, మేము నీ వారము. మమ్ములను మేము నీ చేతులలోనికి అప్పగించుకొనుచున్నాము, ప్రభువా. మా పట్ల కనికరము చూపుము. మమ్మును క్షమించుము, మరియు మేము ఈ భూమి మీదయున్నంత కాలము, మమ్మును నీ సాక్షులుగా యుండనిమ్ము. తరువాత, ఈ జీవితము ముగించబడినపుడు, నీ రాజ్యమునకు మమ్మును స్వీకరించుము. ఏలయనగా యేసు' నామములో, మేము అడుగుచున్నాము. ఆమేన్.

428 మీలో ప్రతి ఒక్కరూ, మీ హృదయమునంతా శుభ్రము చేసుకోండి. సమస్తమును, ప్రతి భారమును, మీ మార్గములో నుండి బయటకు పెట్టండి. ఏదీ నిన్ను కలత పెట్టనియ్యవద్దు. భయపడవద్దు. భయపడవలసినది ఏమియు అక్కడలేదు. యేసు వస్తున్నట్లైతే. అది చాలా చక్కని ఘడియ, ఎందుకంటే ప్రపంచమంతా దాని కొరకు మొర్రపెట్టుచు మూల్గుచున్నది. ఇప్పుడు ఏదైనా ముందుకు బ్రద్దలగుచున్నట్లైతే, క్రొత్తగా వచ్చేది, ఒక క్రొత్త వరమైనా లేక మరేదైనా, అది అద్భుతమైనది. ఇది ఏడు ఉరుములు, సంఘమునకు బయలుపర్చబడవలసిన సమయమైతే, ఎలా వెళ్ళాలో, అవి బయలుపర్చబడతాయి, నాకు తెలియదు. నేను ఏమి చూశానో, సరిగ్గా దానినే చెప్పాను. ఓ, అయ్యో, ఎలాటి సమయము! ఇది తీవ్రమైన, రూఢిగా ఆలోచన చేయవలసిన సమయమైయున్నది.

429 ఇది నేను వెళ్లే సమయమైయున్నట్లైతే, ప్రభువా, నేను నీవాడనైయున్నాను. నీవు ముగించినపుడు, ప్రభువైన యేసు, రమ్ము.

430 అది ఏమైయున్నప్పటికి, లేక అది ఏ సమయమైయున్నప్పటికి నేను ఆయనవాడను. నాకు వెళ్లిపోవాలనియుంది; అని నేను చెప్పను. లేదు. నేను పెంచవలసిన కుటుంబమున్నది. నేను తప్పక సువార్తను బోధించాలి. కాని, అది ఆయన చిత్త ప్రకారము, నా ఇష్టము కాదు. అది ఆయన ఇష్టము. నాకు తెలియదు.

431 అది ఏమైయున్నదో నేను మీకు కొంచెము చెప్పుచున్నాను. అది ఏమైనను, దేవుడు దానిని నెరవేర్చుతాడు. కాని నేను ఏమి చూశానో, ఏమి సంభవించియున్నదో, మీకు చెపుతాను. దాని భావము ఏమిటి, నాకు తెలియదు. కాని, అయ్యలారా, ఇదే అంతము కావచ్చునా? హ!

432 ఆ కలలను కన్న ఆరుగురు, ఇప్పుడు ఇక్కడ హాజరైయున్నారు. అది వింతగా లేదా, అక్కడ ఏడుగురు లేరు? అది చాలా వింతగా లేదా? ఆ ఆరుగురు తిన్నగా పైకి నడిపించబడ్డారు వెంటనే తరువాత అది దర్శనమైయున్నది. ఆ ప్రజలు ఇక్కడయున్నారు. సోదరుడు జాక్సన్, ఒకడు; సోదరుడు పార్నెల్ మరొకడు; సహోదరి కాలిన్స్ మరొకరు; సహోదరి స్టెప్పీ మరొకరు; సోదరుడు రాబర్‌సన్ మరొకరు; మరియు సోదరుడు బీలర్ మరొకరు. దానికి సంబంధించిన వారు మరొకరు లేరని, పరలోకపు తండ్రికి తెలుసు. దాని అంతములో, ఏడవది...అది సహోదరి స్టెప్పీ, వెంటనే దర్శనము బ్రద్దలైనది. మీరు చూడండి? నేను ఎందుకు విడిచి వెళ్ళుచున్నానో మీరు చూస్తారా? నేను ఎందుకు తప్పక వెళ్ళాలో మీరు చూస్తారా? నేను తప్పక దానిని చేయాలి.

433 స్నేహితులారా, నా వైపు చూడవద్దు. నేను మీ సోదరుడను. ఏ మాత్రము నన్ను లక్ష్య పెట్టవద్దు, ఏలయనగా నేను ఒక మర్త్యుడను. అందరివలె నేను చనిపోవాలి. నా మాట వినవద్దు; కాని నేను ఏమి చెప్పానో అది వినండి. నేను ఏమి చెప్పానో, అది వర్తమానమైయున్నది. వర్తమానికుని పట్టించుకొనవద్దు; వర్తమానమును గమనించండి. మీ నేత్రములను వర్తమానికుని మీద కాదు, కాని వర్తమానముపై యుంచండి. అది ఏమి చెప్పిందో, దానినే మీరు చూడవలసియున్నది.

434 దేవుడు మనకు సహాయము చేయును గాక, అదియే నా ప్రార్థన. నేను అసహ్యపడతాను...రావటము నాకు ఇష్టము లేదు, దీనిని మీకు చెపుతాను, కాని మీ నుండి నేను ఏమియు దాచిపెట్టలేదు.

435 నేను ఎరిగినంత వరకు, నన్ను మీకు చెప్పనియ్యండి. ఇప్పుడు, నేను ఎరిగియున్నంత వరకు, రెండు మూడు రోజులలో బుధవారము ఉదయమున, టూసాన్ వెళ్ళబోవుచున్నాను. బోధించుటకు నేను టూసాన్ వెళ్ళను. నేను బోధించుటకు అక్కడకు వెళ్ళుట లేదు. నా పిల్లలను స్కూలులో యుంచి, నా కుటుంబమును అక్కడ స్థిరపరచి, తరువాత నేను సంచరిస్తూ వెళ్తాను.

436 ఒక చిన్న వరుస కూటములు పెట్టటానికి, నేను ఫీనిక్స్ వెళ్ళుచున్నాను, చుట్టూ చిన్న వర్తమానములు. తరువాత, బహుశ, నాకు తెలియదు...

437 ఒక రాత్రి పెద్ద కూటములో నన్ను బోధించమని వారు కోరుచున్నారు. దానిని గూర్చి వారు ఎన్నడూ, ఏమియు చెప్పలేదు, అది అక్కడ యుంటుందని అన్నారు. అది నాకు, మంచిగా ధ్వనించలేదు.

438 షకారియన్ సోదరునికి కూడా, **యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడని**, నేను ఒక మాటను కలిగియున్నాను. హ-హ. అతడు దానిని గూర్చి ఏమి చేస్తాడో, నాకు తెలియదు, కాని అతనికి చెప్పుటకు నేను ఒక మాటను కలిగియున్నాను. అతడు ఏమి చేస్తాడో నాకు తెలియదు. అది అతని వంతు. చివరి స్వరమును మీరు గుర్తించారా? అది ఒక సంస్థగా తప్పకయుండదు, కాని వారు వారి సిద్ధాంతమును ప్రకటించియున్నారు. ఒక సంస్థా, అలాగైతే, నేను దూరముగా ఆగిపోతాను. నేను అలాటి వాటికి బయటయున్నాను.

439 ఇప్పుడు, ఊహిస్తూ, సోదరుడు ఆర్గాన్‌బ్రైట్ మరియు సోదరుడు రోల్, అతడు ఏడుగురు అధ్యక్షుల క్రింద ఒక దౌత్యవేత్తగా పని చేశాడు, అతడు తప్పక ఆఫ్రికాలో వుండాలి. సోదరుడు రోల్, నేను మరియు సోదరుడు ఆర్గాన్‌బ్రైట్, కొన్ని కూటముల కొరకు తిన్నగా, సౌత్ ఆఫ్రికా, టాంజానికా, సోదరుడు బోజ్‌తో కలసి వెళ్ళుచున్నాము. మరియు ప్రభువు ఏదైనా భిన్నమైన దానిని చేయకపోయినట్లైతే, ఇంకా క్రిందకు, బహుశా ఆస్ట్రేలియా గుండా, ఆ దారి గుండా తిరిగి వస్తాము. కాని నేను వెళ్ళకముందు, నేను తిరిగి ఇక్కడకు వస్తాను.

440 తరువాత, నేను అక్కడ నుండి తిరిగి వచ్చినపుడు, మరొక మార్గములో, ప్రభువు నాతో మాట్లాడకపోయినట్లైతే, నేను నా కుటుంబమును తీసుకొని అలాస్కాలోని, ఏంక్రిర్జ్‌కు వెళతాను. ఇది పశ్చిమ దక్షిణమైయున్నది; అది ఉత్తర దక్షిణముగా వుంటుంది. ఇప్పుడు వేసవి వరకు వారిని అక్కడే యుండనిస్తాను, అప్పుడు టూసాన్‌లో అది ఎంత ఎండగా యుంటుందంటే, చివరకు అది మీ చర్మమును కాల్చివేస్తుంది. వాళ్లు దానిని తట్టుకొనగలరని నేను తలంచను. వాళ్లు ఎంతగానో ఇంటి బెంగతో, ధైర్యమును పోగొట్టుకొన్నవారవుతారు! మనము ఆ స్థలమును అమ్ముట లేదు. అది ఇంటిలోని ఉపకరణములతో, అది అక్కడే యుంటుంది. ఏమి చేయాలో నాకు తెలియదు.

441 తరువాత, వేసవి పూర్తయ్యే సరికి, ప్రభువు చిత్తమైన యెడల, నేను అలాస్కా వెళ్ళి, తిరిగి డెన్వర్‌కు, మధ్య పశ్చిమానికి వస్తాను; దక్షిణ పశ్చిమము, ఉత్తర

పశ్చిమము, మధ్య పశ్చిమమునకు వస్తూ, మొర్రపెడతాను, “ఓ, ప్రభువా, నేను ఏమి చేయాలని నీవు కోరుచున్నావు?”

442 ఈ మధ్య సమయములో, ప్రతి వర్తమానము, నాకు తెలిసినంతవరకు, ఇక్కడే, ఈ ఆలయములోనే బోధింపబడవలసియున్నది. ఇక్కడే టేపులు యున్నవి. ఇక్కడే ప్రధాన కార్యాలయమున్నది.

443 పశ్చిమాన, నా కుటుంబముతో యుండుటకు, నేను ఇష్టపడుట లేదు. నన్ను దేవుడు ఏమి చేయమని కోరుచున్నాడో, దానిని తెలుసుకొను వరకు నేను వెతుకుతాను.

444 ఈ సంవత్సరము దానిని పరిష్కరించని యెడల, తరువాత, వచ్చే సంవత్సరము, నీళ్ళు మరియు ఆహారము లేకుండా, నేను అరణ్యములోనికి నడిచి వెళ్ళి, మరియు ఆయన నన్ను పిలుచు వరకు, నేను కనిపెడతాను. నేను ఈ విధముగా ముందుకు వెళ్ళలేను. నీవు తప్పక వీడని పట్టుదలలోనికి వెళ్ళాలి. దేవుని యొక్క చిత్తము ఏమైయున్నదో, తెలుసుకొనుటకు, నీవు ఆ స్థానమునకు తప్పక వెళ్ళవలసియున్నది. నీవు ఆయన చిత్తమును తెలుసుకొనకుండా, ఎలాగు ఆయన చిత్తమును చేయగలవు?

445 దర్శనము యొక్క వెనుకటి వృత్తాంతమును బట్టి, నేను పాఠ్య క్రమమును వెదుకుచున్నాను, “నీవు ఏమి చేశావు.” చూడు? ఆ పిలుపు వచ్చు వరకు, ఒక మిషనరీగా, ఒక సువార్తికుడిగా తిరుగుచూవుంటాను. మనము మూలరాతిని వేసినప్పుడు, మొదటిది గుర్తుంచుకోండి? “సువార్తికుని పనిని చేయుము,” అని ఆయనన్నాడు, ఆయన చెప్పలేదా, “నీవు ఒక సువార్తికుడవై యున్నావు.” కాని, బహుశా, దేని కొరకో పనిలో మరొక మార్పు, ఆ సమయము వచ్చు వరకు, “సువార్తికుని పని చేయుము.” అది ఏదో భిన్నమైనది. నాకు తెలియదు.

446 మీరు ఆయనను ప్రేమిస్తారా? [సమాజము “ఆమేన్,” చెప్పింది.—సంపా.] దానిపట్ల నిశ్చయత కలిగియుండండి. ప్రభువును ప్రేమించువారు, దాని పట్ల నిజమైన నిశ్చయతను కలిగియుండండి.

> యెహోవా కొరకు ఎదురుచూచు వారు, నూతన బలమును
> పొందుదురు,
> వారు పక్షిరాజుల వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు,
> అలయక పరుగెత్తుదురు, సొమ్మసిల్లక నడిచిపోవుదురు;
> ఓ, నాకు నేర్పుము, ప్రభువా, కనిపెట్టుటను నాకు నేర్పుము.

నేను ఆయనను ప్రేమిస్తాను, మీరును అని నాకు తెలుసు. ఇప్పుడు, రేపు రాత్రికి- - -

447 నేను దానిని చాలా తేటగా చేసియున్నానని అనుకొంటాను. నేను చేయలేదా? [సమాజము, “ఆమేన్,” చెప్పింది.—సంపా.] దానిని ఎంత తేటగా చేయాలో, అంత తేటగా చేశాను, నాకు తెలిసింది అంతవరకే. ఏమి చెప్పాలో అంతవరకే నాకు తెలుసు. అది నాకు బయలుపర్చబడియున్నట్లైతే, ఏదైనా, నేను త్వరగా మీకు చెపుతాను. దానిని తెలుసుకొనుటకు మీరు ఆశతో యున్నారని, నాకు తెలుసు. నేను తెలుసుకొనుటకు ఆశ కలిగియున్నాను. దాని యొక్క భావము ఏమిటో నాకు తెలియదు. నేను ఎక్కడికి వెళ్లుచున్నానో నాకు తెలియదు. ఏమి

సంభవించబోవుచున్నదో, నాకు తెలియదు. నాకు తెలిసినది, ఒకే విషయము, దేవుని యొక్క కృపను బట్టి, నేను వెళ్ళుచున్నాను. తరువాత, నేను అక్కడకు వెళ్ళినపుడు, బహుశ, ఆయన నాకు చెపుతాడు. అయితే, ఇప్పుడు నావంతు ఏమనగా, వెళ్ళుటయే. నేను రెండు వారములు అక్కడ ఉండకపోవచ్చు, నేను ఎక్కడికైనా వెళ్ళు వరకు, నేను తిరిగి ఇక్కడకు వస్తాను. అది సత్యము. నాకు తెలియదు. కానీ నేను...

448 ఆ దర్శనములో, నా భార్య, నా పిల్లలు, అందులోయున్నారు. అది అదియేయైయున్నది, నేను మూయబడిన భార వాహనములోయున్నాను. మరియు నేను దానిలోనికి నడిచిన క్షణమే, నేను నా యొక్క భార వాహనములోయున్నాను. ఆ విధముగానే, కొన్ని రోజులు మేము బయటకు వెళతాము, ఎటు వెళ్ళుచున్నామో మాకు తెలియదు. మేము అక్కడకు వెళ్ళినపుడు, మేము అక్కడ ఏమి చేయబోవుచున్నామో, మాకు తెలియదు, సరిగ్గా వెళ్ళుచుండుటయే.

449 దేవుడు, మనకు వింతైనవాడు, కారణమేమనగా, ఆయన మార్గములు అగమ్య గోచరములు. ఆయనకు విధేయత కావాలి.

"నీవు ఎక్కడికి వెళ్ళుచున్నావు?"

"అది నీ పని కాదు. సరిగ్గా వెళుతూనే యుండుము."

"నేను అక్కడ ఏమి చేయాలి, ప్రభువా?"

450 "అది నీ పని కాదు. నీవు, నన్ను వెంబడించుము." హ-హ. హ-హ. "సరిగ్గా వెళ్ళుచూనే యుండుము."

"నేను ఎక్కడ ఆగాలి?"

"అది నీకెందుకు? సరిగ్గా నడుస్తూ యుండుము."

కాబట్టి, యేసుక్రీస్తు నామములో, ఇదిగో నేను వెళ్ళుచున్నాను. హ-హ. ఆమేన్.

> నేను ఆయనను ప్రేమిస్తాను, నేను ఆయనను ప్రేమిస్తాను
> కారణము ఆయన మొదట నన్ను ప్రేమించాడు
> మరియు నా రక్షణను కొన్నాడు
> కల్వరి మ్రాను మీద.
>
> నేను...(ఆయన నా జీవము.) నేను...(జీవించినదంతయు
> దాని కొరకే...!)
> కారణము ఆయన మొదట నన్ను ప్రేమించాడు
> మరియు నా రక్షణను కొన్నాడు
> కల్వరి మ్రాను మీద.

451 అయ్యలారా, ఇది ఆ సమయమేనా? [సోదరుడు బ్రెన్‌హాం మరియు సంఘము, కలిసి, *నేను ఆయనను ప్రేమిస్తాను*, అనే పాటను పూర్తిగా హమ్ చేస్తున్నారు—సంపా.] మనము దానిని తిరిగి పాడుచుండగా, నీ ప్రక్కనేయున్న ఎవరితోనైనా కరచాలనము చేయుము. ఇలా చెప్పు, "సోదరుడా, సోదరీ, నా కొరకు ప్రార్థించుము, నేను నీ కొరకు ప్రార్థన చేస్తాను."

నేను...

452 [బ్రెన్‌హాం సోదరుడు చుట్టూ తిరిగాడు—సంపా.] నెవిల్ సోదరుడా, నా కొరకు ప్రార్థన చేయుము. [సోదరుడు నెవిల్ చెప్పుచున్నాడు, "నేను దానిని చేస్తాను, సోదరుడా. సోదరుడా, నా కొరకు నీవు ప్రార్థించుము. నీకు వందనములు."] నిజముగా, యథార్థముగా! [ఒకరు చెప్పుచున్నారు, "బ్రెన్‌హాం సోదరుడా, దేవుడు నిన్ను దీవించునుగాక."] సోదరుడా, నా కొరకు ప్రార్థన చేయుము. సహోదరీ, నా కొరకు ప్రార్థించుము. నా కొరకు ప్రార్థించండి.

...నేను
మరియు...

453 ప్రార్థించండి, నా కొరకు ప్రార్థించండి,...?...నా కొరకు ప్రార్థించండి,...?... నా కొరకు ప్రార్థించండి,...?...నా కొరకు ప్రార్థించండి.

...కల్వరి మ్రాను మీద.
నా కొరకు...

ఇప్పుడు, మన చేతులను ఆయనకు ఎత్తుదాము.

...నేను ప్రేమిస్తాను...(నిజమైన ప్రేమ!)
కారణము మొదట ఆయన నన్ను ప్రేమించాడు
మరియు నా రక్షణను కొన్నాడు
కల్వరి మ్రాను మీద.

అవును, నేను...(నా హృదయమంతటితో!)

454 మీరు, సోదరుడు నెవిల్‌ను వెంబడించండి. నేను తిరిగి వెళ్ళుచున్నాను. కూటము యొక్క సమయమును ప్రకటించండి. [నెవిల్ సోదరుడు సంఘముతో కలిసి పాటను పాడుట కొనసాగించుచున్నాడు, నేను ఆయనను ప్రేమిస్తాను, మరియు ఆరాధన ముగించబడింది.—సంపా.]

**అయ్యా, ఇదేనా అంతమునకు సూచన?** TEL62-1230E

(Is This The Sign Of The End, Sir?)

ఈ వర్తమానమును 1962వ సంవత్సరము డిశంబర్ 30 వ తారీఖున, అమెరికా దేశములోని, ఇండియానా రాష్ట్రములోని, జఫర్‌సన్‌విల్ లోనున్న బ్రెన్‌హాం టాబర్నికల్‌లో సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు ప్రసంగించియుండిరి. మేగ్నిటిక్ టేప్ రికార్డింగ్ నుండి నోట చెప్పిన వర్తమానమును ముద్రించబడిన పుటల పైకి సక్రమముగా బదిలీ చేయుటకై ప్రతియొక్క ప్రయత్నము చేయబడినది. ఈ వర్తమానమును ఉన్నది ఉన్నట్లుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

TELUGU

©2020 VGR, ALL RIGHTS RESERVED

VOICE OF GOD RECORDINGS, INDIA OFFICE
19 (NEW NO: 28) SHENOY ROAD, NUNGAMBAKKAM
CHENNAI 600 034, INDIA
044 28274560 • 044 28251791
india@vgroffice.org

VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org

## కాపిరైట్ గమనిక

సర్వహక్కులు మావి. యేసుక్రీస్తు యొక్క సువార్తను వ్యాప్తిచేయు ఒక సాధనముగా, వ్యక్తిగత ఉపయుక్తము కొరకు ఉచితముగా పంచిపెట్టుట కొరకు హో ప్రింటర్ మీద ఈ పుస్తకమును ముద్రించవచ్చును. ఈ పుస్తకము అమ్మకూడదు. అమితముగా ప్రత్యుత్పత్తి చేయకూడదు. వెబ్ సైట్ లో పెట్టకూడదు. మరలాపొందుకొనుటకు రిట్రైవల్ సిస్టంలో ఉంచకూడదు. ఇతర భాషలలోకి తర్జుమాచేయకూడదు, లేక వాయిస్ ఆఫ్ గాడ్ రికార్డింగ్స్ వారి వ్రాతపూర్వకమైన అనుమతి తెలియబడకుండ నిధులు సేకరించుటకు ఉపయోగించ కూడదు.

మరింత సమాచారము కొరకు లేక యితరత్రా పరికరముల కొరకు దయచేసి సంప్రదించగలరు:



VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org